


# సూర్య

www.suryaa.com

ఉత్తరాంధ్ర

విశాఖపట్నం, శ్రీకాకుళం, విజయనగరం

గురువారం 24-7-2025 పేజీలు: 24




## విశాఖకు ప్రతిష్టాత్మక సంస్థలు

- రూ.20 వేల కోట్ల పెట్టుబడులకు ఆమోదం
- 50 వేల మందికి ఉపాధి, ఉద్యోగాలు
- భవిష్యత్ పెట్టుబడులకు తగ్గట్లుగా మాస్టర్ ప్లాన్ ఉండాలన్న సీఎం
- రూ.16,466 కోట్లతో సిఫీ డేటా సెంటర్ ఏర్పాటు



(మేజర్ న్యూస్, సిటీ బ్యూరో)

ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలు సత్ఫలితాలను ఇస్తున్నాయి. 20 లక్షల ఉద్యోగాల కల్పనపై మంత్రివర్గ ఉప సంఘం చైర్మన్‌గా ఉన్న నారా లోకేష్... మంత్రివర్గ సహచరులతో కలిసి పెట్టుబడుల కోసం చేస్తున్న ప్రయత్నాలు కార్యరూపం దాల్చుతున్నాయి. ఈ క్రమంలో ప్రతిష్టాత్మత సంస్థలను రాష్ట్రానికి రప్పించడంలో మరో అడుగు ముందుకు పడింది. రాష్ట్రానికి కొత్తగా మరో 4 కంపెనీలు పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చాయి. ప్రతిష్టాత్మక సంస్థలైన సిఫి, సత్వా, (తరువాయి 2వ పేజీలో)

### ఉత్సహంగా.. ఉల్లాసంగా..

## హరి హర వీరమల్లు ప్రీ రిలీజ్ ఈవెంట్




6వ పేజీలో



- విశాఖతో అనుభందాన్ని నెమరువేసుకున్న పవన్
- సభలో గురువు సత్యానందకు సన్మానం
- చంద్రబాబు, లోకేష్‌కు కృతజ్ఞతలు చెప్పిన పవన్
- వైఎస్ఆర్ సీపీ నేతలకు పరోక్షంగా పవన్ చురకలు



## లక్షల్లో మింగేశారు!!

- అవినీతి మత్తులో జోన్-2 టౌన్ ప్లానింగ్...!!
- అక్రమ అడ్డగోలు నిర్మాణాలకు భారీ వసూళ్లు
- జీవీఎంసీ నియమ నిబంధనలకు పాతర
- విచ్చలవిడిగా అక్రమ భవన నిర్మాణాలకు ఏసీపీ ప్రోత్సాహం!
- సచివాలయం సిబ్బందే రింగ్ మాస్టర్లు!
- పుట్టగొడుగుల్లా పుట్టుకువస్తున్న అనధికార నిర్మాణాలు
- ఇందిరనగర్,ఆదర్శనగర్, అక్రమ నిర్మాణం లో చర్యలు నిల్
- జీవీఎంసీ కమిషనర్ చోద్యం
- విజిలెన్స్,ఏసీబీ నిఘా దృష్టి శూన్యం!

7వ పేజీలో



## సంపూర్ణ అక్షరాస్యత సాధనకు 'అక్షరాంధ్ర'

జిల్లాలో మార్చి నాటికి 78 వేల 676 మందిని అక్షరాస్యులుగా చేయడమే లక్ష్యం

ప్రతి పదిమందికి ఒక వాలంటరీ టీచర్

జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్



2వ పేజీలో




2వ పేజీలో

గూడు లేని చిలకమ్మకు

## రూ 32 లక్షలు అప్పు ఇచ్చిన బ్యాంకు

పారిశుద్ధ్య కార్మికురాలు జీవితంతో ఆటలాడుకుంటున్న జీవీఎంసీ

# సంపూర్ణ అక్షరాస్యత సాధనకు 'అక్షరాంధ్ర'

**విశాఖపట్నం, జూలై 23, మేజర్ న్యూస్:** సంపూర్ణ అక్షరాస్యత సాధించడానికి "అక్షరాంధ్ర " అనే ప్రత్యేక కార్యక్రమాన్ని ప్రభుత్వం నిర్వహిస్తున్నదని జిల్లా కలక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ వెల్లడించారు. అక్షరాంధ్ర జిల్లా కమిటి సమావేశం కలక్టర్ అధ్యక్షతన కలక్టర్ చాంబర్ లో బుధవారం జరిగింది. ఈ సమావేశంలో కలక్టర్ మాట్లాడుతూ అక్షరాంధ్ర కార్యక్రమంలో జిల్లాలో 78 వేల 676 మంది 15 నుండి 59 సంవత్సారాల వయసు గల వయోజనులను గుర్తించడం జరిగిందని, మార్చి 2026లోగా వీరందరినీ అక్షరాస్యులుగా చేయాలని లక్ష్యంగా నిర్దేశించినట్లుగా కలక్టర్ తెలిపారు. అలాగే 2029 నాటికి జిల్లాను నూరు శాతం అక్షరాస్యతా జిల్లాగా చేయడం జరుగుతుందన్నారు. చిన్న వయసులో పాటశాలకు నోచుకోని మహిళలు, కార్మికులు కోసం ప్రభుత్వం ప్రత్యేకంగా ఈ కార్యక్రమం చేపట్టిందన్నారు. ప్రతి పది మందికి ఒక వాలంటరి టీచరును నియమించాలని, తరగతుల నిర్వహణకు గ్రామ, వార్డులలో అంగన్వాడి కేంద్రాలు, కమ్యూనిటి కేంద్రాలను ఎంపిక చేసుకోవాలని, తరగతులు ప్రతిరోజు సాయంత్రం వేళల్లో 5 గంటలు నుండి 7 గంటలు లోపు నిర్వహించాలన్నారు. రాబోయే మార్చి లోగా 100 గంటలు పనిచేసి లక్ష్యం సాధించాలన్నారు. 15 గంటలు ఆడియో విజువల్ ద్వారా, 40 గంటలు క్లాస్ రూము తరగతులు, 45 గంటలు అభ్యాసన కార్యక్రమాలు చేయాలన్నారు. గ్రామ స్థాయిలో విఓఎలు, క్లస్టర్ కో-ఆర్డినేటర్స్, సంక్షేమ విద్యా కార్యదర్శులు, వార్డు స్థాయిలో కమ్యునిటీ ఆర్గనైజర్లు, మండల స్థాయిలో ఎంపిడిఓ, తహసిల్దార్లు, ఎపిఎంలు, సిడిపిఓలు, ఎంఇఓలు పర్యవేక్షణ చేయాలన్నారు. పట్టణ ప్రాంతంలో జోనల్ కమీషనర్లు, సిటి మిషన్ మేనజర్లు, యుసిడి ఎపిడిలు, ఎంఇఓలు, సిడిపిఓలు పర్యవేక్షణ చేయాలన్నారు. ఎంపిడిఓలు ద్వారా మండల స్థాయి కమిటిలు ఏర్పాటు చేయించి శిక్షణ కార్యక్రమాలు నిర్వహించే విధంగా ఆదేశాలు ఇవ్వాలని జిల్లా పరిషత్ సిఇఓ తెలిపారు. వార్డు, గ్రామస్థాయిలో వాలంటరి టీచర్లను గుర్తించే విధంగా చర్యలు తీసుకోవాలని యుసిడి ప్రాజెక్ట్ డైరెక్టర్ పిడి డిఆర్డిఎలకు సూచించారు. ఈ సమావేశంలో అక్షరాంధ్ర జిల్లా కమిటి సభ్యులైన వయోజన విద్యా ఉప సంచాలకులు సుబ్రహ్మణ్యం వర్మ, యుసిడి పిఓ సత్యవేణి ఐసిడిఎస్ పిడి రామలక్ష్మి, సమాచార శాఖ ఉప సంచాలకులు కె. సదారావు, విద్యా శాఖ ఎడి శ్రీనివాసు తదితర అధికారులు పాల్గొన్నారు.

## పీజెఆర్ఎస్‌లో ప్రజా సమస్యలను వెంటనే పరిష్కరించండి: కేతన్ గార్గ్



**విశాఖపట్నం, జూలై 23, మేజర్ న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా సమస్యల పరిష్కార వేదికలో (పిజెఆర్ఎస్) వస్తున్న ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ జీవీఎంసీ అధికారులను ఆదేశించారు. బుధవారం ఆయన జీవీఎంసీ అదనపు కమిషనర్ డి.వి.రమణమూర్తి, డిసిఆర్ ఎస్. శ్రీనివాసరావు లతో కలిసి జీవీఎంసీ ప్రధాన కార్యాలయం సమావేశ మందిరం నుండి అన్ని విభాగాల ఉన్నతాధికారులు, జోనల్ కమిషనర్లు, ఇతర అధికారులు వార్డ్ అడ్మిన్ కార్యదర్శులు లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జీవీఎంసీ కమిషనర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి జే ఆర్ ఎస్) లో పెండింగ్ ల ఉన్న ఫిర్యాదులను మూడు రోజుల్లో పూర్తిచేయాలని ఆదేశించారు. వార్డ్ సచివాలయాల వారీగా అడ్మిన్ కార్యదర్శులు పరిష్కరించవలసిన ఫిర్యాదులు గత 30 రోజుల నుండి వారి లాగిన్ లో ఉన్నాయని వాటిని వెంటనే పరిష్కరిం చాలని, ఏ విభాగానికి సంబంధించిన ఫిర్యాదును ఆ విభాగాధిపతులు వెంటనే పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని జీవీఎంసీ ప్రధాన ఇంజనీరు పల్లంరాజు, ప్రధాన వైద్యాధికారి ఈ.ఎన్.వి.నరేష్ కుమార్, ముఖ్య పట్టణ ప్రణాళిక అధికారి ఎ .ప్రభాకర్ రావు, పిడి- యూసీడీ పి ఎం.సత్యవేణి, డి సి ఆర్ శ్రీనివాస రావు లను ఆదేశించారు. ముఖ్యంగా ఫిర్యాదుదారుని సంప్రదించి, ఆ సమస్యను స్వయంగా ఫీల్డ్ విజిట్ చేసిన అనంతరం విజిట్ చేసిన ఫోటోను అప్లోడ్ చేస్తూ సర్వీస్ ను పూర్తి చేసినట్లు ఎండర్స్మెంటు ఫిర్యాదు దానికి ఇవ్వాలని ఆదేశించారు. సచివాలయాలలో అడ్మిన్ కార్యదర్శులు, ఇతర కార్యదర్శులు ఫీల్డ్ కు వెళ్లడం లేదని, సచివాలయంలో కూడా ఉండటం లేదని, ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు ఫీల్డ్ విజిట్ కి వెళ్ళినప్పుడు మూమెంట్ రిజిస్టర్ లో తప్పనిసరిగా నమోదు చేసి వెళ్లాలని ఆదేశించారు. వార్డు కార్యదర్శులు అందరూ సచివాలయాల్లో తప్పనిసరిగా మధ్యాహ్నం 3 నుంచి 5 గంటల వరకు విధుల నిర్వహణలో నిమగ్నమై ప్రజలకు సేవలు అందించాలని కమిషనర్ ఆదేశించారు. అడ్మిన్ కార్యదర్శులు పర్మిషన్ లేదా సెలవు పై వెళ్ళవలసి వస్తే జోనల్ కమిషనర్ కు తెలియపరచాలన్నారు. సచివాలయాల వారీగా రోజుకు ఒకటి లేదా రెండు ప్రజా వినతులు వస్తాయని, వాటిని క్రమశిక్షణతో కార్యదర్శులు పనిచేస్తే అసలు వినతులే పెండింగ్ లో ఉండవని తెలిపారు. చాలావరకు ప్లానింగ్ కార్యదర్శులు సంబంధిత విధిలో నిర్వహించకుండా ఇతర చోట్ల పని చేస్తున్నారని అందువలన ప్లానింగ్ సమస్యల పనులకు ఇబ్బందులు వాటిల్లుతున్నాయని జోనల్ కమిషనర్లు కమిషనర్ దృష్టికి తీసుకురాగా అటువంటి వారి జాబితాను సమర్పించాలని కమిషనర్ తెలిపారు.

(మొదటి పేజీ తరువాయి)

# విశాఖకు ప్రతిష్టాత్మక సంస్థలు






బివిఎం, ఎఎన్ఎస్ఆర్ సంస్థలు రూ.20,216 కోట్ల పెట్టుబడులకు ముందుకు రాగా... ముఖ్యమంత్రి అధ్యక్షతన సచివాలయంలో బుధవారం జరిగిన 9వ ఎస్ఐపిబి (రాష్ట్ర పెట్టుబడి ప్రోత్సాహక బోర్డు) సమావేశం ఆమోదం తెలిపింది. ఈ పెట్టుబడుల ద్వారా 50,600 మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయి. ఈ సందర్భంగా 20 లక్షల ఉద్యోగాల కల్పన సబ్ కమిటీకి చైర్మన్‌గా ఉన్న నారా లోకేష్ ... సమావేశంలో ఆయా పెట్టుబడులు గురించి వివరించారు. ప్రతిష్టాత్మక సంస్థల రాకతో విశాఖ ఖ్యాతి మరింతగా పెరుగుతుందని ఆయన అన్నారు. ఈ పెట్టుబడులపై ఆయా సంస్థలతో జరిపిన చర్చలు, వాటి స్థితిగతులు, బలాబలాలు వెల్లడించారు. అనంతరం సిఎం మాట్లాడుతూ... భవిష్యత్ పెట్టుబడులకు, అవసరాలకు తగ్గట్లుగా విశాఖ మాస్టర్ ప్లాన్ ఉండాలని అన్నారు. విశాఖలో భూమి లభ్యత తక్కువగా ఉందని... ఇప్పటికే అర్సెల్లార్ మిట్టల్ స్టీల్ ప్లాంట్ సహా అనేక సంస్థలకు భూములు ఇస్తున్నామని చెప్పారు. ఈక్రమంలో విశాఖకు వచ్చే సంస్థలకు అనువైన భూమిని చూపాల్సిన అవసరం ఉందన్నారు. మౌలిక వసతుల సమస్యలు రాకుండా ప్రణాళికలు అమలు చేయాలని సిఎం ఆదేశించారు. పూణె, బెంగుళూరు వంటి పట్టణాల్లో ట్రాఫిక్, మౌలిక సదుపాయాల సమస్యలను ఈ సందర్భంగా అధికారులు ప్రస్తావించగా... అటువంటి సమస్యలు ఉత్పన్నం కాకుండా చూడాల్సిన అవసరం ఉందన్నారు. విమానాశ్రయం-రైలు కనెక్టవిటీ, హైవే రోడ్లు, మెట్రో వంటి వాటిపై ముందస్తు ప్రణాళికలతో అధికారులు పనిచేయాలన్నారు. పూణె, బెంగుళూరు వంటి చోట్ల నేడు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు మన దగ్గర తలెత్తకుండా చూడాలన్నారు. కంపెనీలను ఏర్పాటు చేయడంతో పాటు సామాన్య ప్రజలు ఆయా ప్రాంతాల్లో నివసించడానికి అవసరమైన ఎకో సిస్టం కూడా ఉండాలనే విషయాన్ని గుర్తుపెట్టుకుని ప్రణాళికలు అమలు చేయాలని సిఎం అన్నారు.

### వివిధ కంపెనీల పెట్టుబడుల వివరాలు :

1. సిఫీ ఇన్ఫినిట్ స్పేసెస్ లిమిటెడ్ విశాఖపట్నంలో మొదటిదశలో రూ.1,466 కోట్ల పెట్టుబడులు పెట్టనుంది. దీంతో 200 మందికి ఉపాధి లభించనుంది. రెండవదశలో రూ.15,000 కోట్ల పెట్టుబడులు... 400 మందికి ఉద్యోగావకాశాలు రానున్నాయి. 2. సాత్వా డెవలపర్స్ ప్రైవేట్ లిమిటెడ్ విశాఖపట్నం-మధురవాడలో రూ.1,500 కోట్ల పెట్టుబడులు పెడుతుండగా, 25,000 మందికి ఉద్యోగాలు దక్కనున్నాయి. 3. బీవీఎం ఎనర్జీ అండ్ రెసిడెన్సీ ప్రైవేట్ లిమిటెడ్ విశాఖపట్నం-ఎండాడలో రూ.1,250 కోట్ల పెట్టుబడులు పెట్టనుంది. దీంతో 15,000 మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు వస్తాయి. 4. ఏఎన్ఎస్ఆర్ గ్లోబల్ కార్పొరేషన్ ప్రైవేట్ లిమిటెడ్ విశాఖపట్నం-మధురవాడలో రూ.1,000 కోట్ల పెట్టుబడి పెట్టేందుకు ముందుకొచ్చింది. తద్వారా 10,000 ఉద్యోగావకాశాలు వస్తాయి.

**సిఫీ :** సిఫీ టెక్నాలజీస్ ప్రముఖ ఐటీ కంపెనీలలో ఒకటి. ఇన్ఫర్మేషన్, కమ్యూనికేషన్ టెక్నాలజీకి సంబంధించి సొల్యూషన్స్, సర్వీసెస్ ప్రొవైడర్‌గా పనిచేస్తుంది. సిఫీ టెక్నాలజీస్ లిమిటెడ్ రూ.3,621 కోట్ల టర్నోవర్, సిఫీ ఇన్ఫినిట్ స్పేసెస్ లిమిటెడ్ రూ.1,114 కోట్ల టర్నోవర్ కలిగివుంది. రెండు ప్రాజెక్టులుగా వివిధ దశల్లో ఏపీలో తమ సంస్థను ఏర్పాటు చేయనుంది. ఈ ఏడాది అక్టోబర్‌లో కార్యకలాపాలు ప్రారంభిస్తుంది.

**సత్వా :** సత్వా డెవలపర్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ రెసిడెన్షియల్, కమర్షియల్ ఐటీ, ఐటీఈఎస్ పార్కులకు సంబంధించిన ప్రాజెక్టులను అభివృద్ధి చేయడంలో అనుభవం ఉంది. ప్రస్తుతం 8 నగరాల్లో కార్యకలాపాలు సాగిస్తున్న సత్వా... 80 మిలియన్ చదరపు అడుగుల మేర కార్యాలయ సముదాయాలను నిర్మిస్తోంది.

**బీవీఎం :** కపిల్ గ్రూపునకు చెందిన బీవీఎం ఎనర్జీ, రెసిడెన్సీ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ విశాఖలో మినీ స్మార్ట్ టెక్ సిటీ ఏర్పాటు చేయనుంది. గ్రేడ్ ఏ ప్లస్ ఆఫీస్ స్పేస్, కోవర్కింగ్ స్పేస్, ఎంప్లాయీ రెసిడెన్సెస్ వంటివి ఏర్పాటు చేయనుంది. కపిల్ గ్రూపు సంస్థకు గతంలో ఫైనాన్సియల్ సర్వీసెస్, స్టార్ హోటల్స్, ఐటీ పార్క్ నిర్మాణంలో అనుభవం ఉంది.

**ఏఎన్ఎస్ఆర్ :** ఏఎన్ఎస్ఆర్ గ్లోబల్ కార్పొరేషన్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ డిజైనింగ్, ఎస్టాబ్లిషింగ్, జీసీసీ ఆపరేటింగ్‌లో మార్కెట్ లీడర్‌గా ఉంది. ఇండియాతో సహా పోలాండ్, యూఏఈలో కూడా కార్యకలాపాలు సాగిస్తోంది. లక్షా 50 వేల మంది ఉద్యోగులతో ఉన్న 12 మిలియన్ చదరపు అడుగుల ఆఫీస్ సముదాయం కలిగిఉంది.

### 113 ప్రాజెక్టులు, రూ.5,94,454 కోట్ల పెట్టుబడులు

కూటమి ప్రభుత్వంలో ఇప్పటివరకూ జరిగిన ఎస్ఐపీబీ సమావేశాల్లో 113 ప్రాజెక్టులకు ఆమోదం లభించింది. ఇందులో పారిశ్రామిక రంగానికి చెందిన 46 ప్రాజెక్టులు, ఇంధన రంగానికి చెందిన 41 ప్రాజెక్టులు, పర్యాటక రంగలో 11, ఐటీలో 11, ఫుడ్ ప్రాసెసింగ్ 4 పరిశ్రమలకు చెందిన పెట్టుబడులు ఎస్ఐపీబీ ఆమోదం పొందాయి. ఈ ప్రాజెక్టుల ద్వారా మొత్తంగా రూ.5,94,454 కోట్ల విలువైన పెట్టుబడులు వస్తున్నాయి. అలాగే 5,56,568 మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు దక్కుతాయి.

## గూడు లేని చిలకమ్మకు

# రూ 32 లక్షలు అప్పు ఇచ్చిన బ్యాంకు

**అగనంపూడి/గాజువాక, జూలై 23, మేజర్ న్యూస్:** ఎటువంటి ఆధారం లేని కనీసం గూడు కూడా లేని పారిశుధ్య కార్మికురాలు చిలకమ్మకు బ్యాంకు రూ 32 లక్షల రుణం ఇచ్చింది. బ్యాంకు రుణంతో చిలకమ్మ పేరు మీద భారీ పారిశుధ్య యంత్రాన్ని కొనుగోలు చేసిన జీవీఎంసీ యంత్రంపై వచ్చే ఆదాయాన్ని పొందు తుంటే రుణం చెల్లించాలని బ్యాంకు చిలకమ్మను వేదిస్తున్నారు. జీవీఎంసీలో అవుట్సోర్సింగ్ పారిశుధ్య కార్మికురాలుగా చిలకమ్మ పనిచేస్తున్నాది. కేంద్ర ప్రభుత్వ పథకమైన జాతీయ సఫాయి కర్మచారి యోజన లో భాగంగా చిలకమ్మ పేరు మీద జీవీఎంసీ రూ32 లక్షల రుణం తీసుకుని భారీ పారిశుధ్య యంత్రాన్ని కొనుగోలు చేసింది. సరైన ఇల్లు కూడా లెని ఈమెకు 32 లక్షలు అప్పు ఇప్పించి బ్యాంకు వారికి ఈమె పీక మీద కత్తి పెట్టి ప్రాణాలు తోడే పని చేశారు. ఈమె పేరుతో కొన్న భారీ పారిశుధ్య యంత్రాన్ని వాడుకుంటూ చిలకమ్మ జీవితం తో ఆడుకుంటుంది. చిలకమ్మ గోడు విన్న రాష్ట్ర టి డి పి అధ్యక్షులు, గాజువాక శాసనసభ్యులు పల్లా



శ్రీనివాసరావు జీవీఎంసీ అధికారులతో మాట్లాడి ఆమెకి న్యాయం చేయమని చెప్పారు. అయినా ఫలితం లేకపోయింది.

ప్రజావేగు పట్టా సాయంతో రాష్ట్రం లో అనేక కార్యాలయాలకు చేసిన పిర్యాదుల్లో రాష్ట్ర విజిలెన్స్ కమీషన్ చిలకమ్మకు న్యాయం చేసే చర్యలు ప్రారంభించి నట్టు స.హ చ దరఖాస్తు చేసే వరకు ఆ విషయం కూడా తెలియ రాలేదు. మరి విజిలెన్స్ చర్యలు వల్ల అయిన జి వి యం సి కదిలి చిలకమ్మ బ్రతుకు కష్టాలు తీరుస్తుందా వేచి చూడాల్సిందే. తీరేనా అని వేచి చూడాలి. చిన్న ప్లాస్టిక్ కవర్ కప్పుకున్న చిన్న షెడ్డు లాంటి గూడు మాత్రమే ఉన్న చిలకమ్మకు బ్యాంకు రూ 32 లక్షలు మంజూరు చేయడంలో మతలబులు దాగి ఉన్నాయని పలువురు ఆరోపిస్తున్నారు. అయిన 32 లక్షలు అప్పు ఇప్పించేసారు. ఎటువంటి ఆధారం లేని వారికి లక్షల్లో అప్పు ఇవ్వడంలో బ్యాంకు ఉద్యోగుల పాత్ర కూడా ఉందని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.




## ప్రతి విద్యార్థికి 3వ తరగతి చివరి నాటికి చదవడం వ్రాయడం వచ్చి తీరాలి

### డైట్ లెక్చరర్ సిహెచ్ స్వామి



**రావికమతం, జూలై 23, మేజర్‌న్యూస్:** ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులు అందరూ 3 వ తరగతి చివరి నాటికి వ్రాయడం చదవడం గణితం అంకెలు గుర్తించడం పై పూర్తి అవగాహన ఉండాలని భీమునిపట్నం డైట్ లెక్చరర్ సిహెచ్ స్వామి తెలిపారు. మండలంలో టి. అర్జాపురం, చిలకవానిపాలెం, మట్టవానిపాలెం పాఠశాలలను బుధవారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థుల విద్యా ప్రమాణం , స్థాయి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర విద్యాశాఖ నిర్దేశించిన ఎఫ్ ఎల్ ఎన్ కార్యక్రమంలో లక్ష్యాలు అధిగమించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో చోటు చేసుకుంటున్నా కొత్త కొత్త అభ్యాసనాలు ఎప్పటికప్పుడు ఉపాధ్యాయులకు తెలియ పరుస్తున్నామన్నారు. వీటిపై విద్యార్థులకు అవగాహన కల్పించి లక్ష్యాలను చేరుకోవాలని సూచించారు. అంతకుముందు ఉపాధ్యాయుల హాజరు, నిర్దేశించిన సమయానికి ఉపాధ్యాయులు పాఠశాలకు హాజరవుతున్నది లేనిది ఆరా తీశారు.

# కిడ్నీ సంబంధ సమస్యలపై స్క్రీనింగ్ పరీక్షలు



**అనకాపల్లి ప్రతినిధి, జూలై 23, మేజర్‌న్యూస్:** మాజీ మంత్రి ఎమ్మెల్యే వంటల రామకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కిడ్నీ సంబంధ సమస్యలపై స్క్రీనింగ్ పరీక్షలు జోరుగా సాగుతున్నాయి. బుధ వారం మూడవరోజు అనకాపల్లి మండలం సుందరయ్య పేట, పంచాయితీ మొండిపాలెం, కుంచంగి, రొంగాలవాని పాలెం గ్రామాలలో జరుగుఉచిత కిడ్నీ సంబంధ సమస్యలపై స్క్రీనింగ్ పరీక్షలు కేంద్రాలునుమాజీ మంత్రి, అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ, మాజీ ఎమ్మెల్సీ బుద్ధ నాగ జగదీష్ ఉచిత స్క్రీనింగ్ పరీక్షల కేంద్రాలను సందర్శించారు .ఈ సందర్భంగా కొణతాల రామకృష్ణ మాట్లాడుతూ అనకాపల్లి మండలం సుందరి పేట పంచాయతీ మొండిపాలెం గ్రామం లో ఇక్కడ ప్రజలు కిడ్నీ వ్యాధితో ఇబ్బంది పడుతూ ఎక్కువమంది మరణిస్తున్న విషయాన్ని గమనించి గతంలోని మొండిపాలెం గ్రామంలో ఉన్న ప్రజలందరకు సీరం క్రియాటిన్ టెస్టులు చేయించి అందులో వ్యాధి నిర్ధారణ అయినా వారికి మెరుగైన వైద్య చికిత్స అప్పట్లోనే చేయించామని అన్నారు ఇక్కడ ప్రజలు తాగే నీరు పరీక్షకు పంపించి సమస్య తెలుసుకొని ఇక్కడ ప్రజలకు శుద్ధి చేసిన త్రాగునీరు అందించాలని ఒక వాటర్ ప్లాంట్ పెట్టిస్తున్నామనిఅన్నారు .ముఖ్యంగా మొండిపాలెం ప్రజలందరూ ఉపాధి అవకాశాలకు ఎక్కవ క్వారీల్లో పనిచేస్తు ఒడడం వల్ల ఉదయం నుంచి రాత్రి వరకు అక్కడే ఉండడం క్వారీల్లో క్రష్ అయినప్పుడు గాలి మొత్తం కలుషిత మవ్వడం ఆ గాలినే వీరు పీల్చడం వలన విరు తరచుగా కిడ్నీ వ్యాధికి గురవుతున్నారనిఅన్నారు. ఇక్కడ క్రషర్ల ఓనర్ల నిబంధనల ప్రకారం క్రషింగ్ చేసేటప్పుడు నీరు పెట్టి క్రషింగ్ చేయాలని అప్పుడు ఇక్కడ ప్రజలతో ఆరోగ్యం పాడవకుండా ఉంటుందని అన్నారు.మన ప్రాంతంలో ఎక్కువ కిడ్నీ వ్యాధితో ప్రజల బాధపడుతూ ఉండటం వలన ఎన్నికలలో మన ప్రాంతంలో డయాలసిస్ సెంటర్ తీసుకొస్తామని ఇచ్చిన హామీ మేరకు అనకాపల్లి ఎన్టీఆర్ హాస్పిటల్ లో ఐదు పడకలతో డయాలసిస్ కేంద్రం నిర్వహిస్తున్నారని అన్నారు మైనింగ్ ఎక్కువగా జరుగుతున్న11 గ్రామాలలో ను పాఠశాలలలోనూ వాటర్ ప్లాంట్స్ పెట్టి విద్యార్థిని, విద్యార్థులకు, ప్రజలందరికీ శుద్ధి చేసిన త్రాగునీరు అందించబోతున్నామని అన్నారు.

## ఏపీఐసీ పరిధిలో అక్రమ గ్రావెల్ తవ్వకాలు..

### పట్టించుకోని అధికార యంత్రాంగం



**అచ్చుతాపురం, జూలై 23, మేజర్‌న్యూస్:** అచ్చుతాపురం మండలంలోని ఏపీఐసీ పరిధిలో అనుమతుల లేని గ్రావెల్ రవాణా పునరావృతంగా జరుగుతోంది. కొన్ని కంపెనీలు రోజుకి వందల ట్రక్కుల ద్వారా అక్రమంగా గ్రావెల్ తరలింపు చేస్తున్నారు. ఈ పరిస్థితిపై స్థానికులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.సంబంధిత వర్గాల సమాచారం ప్రకారం, ప్రభుత్వంలోని కొంతమంది అధికారులతో రోజుకి 50,000 రూపాయల ఒప్పందం జరిగిందని, అందువల్ల మమ్మల్ని ఆపే అధికారులు లేరని చెబుతున్నారని తెలుస్తోంది. కలెక్టర్, ఆర్డీవో వంటి అధికారుల నుండి ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు కనిపించకపోవడం ప్రజలను అసహనానికి గురి చేస్తోంది.స్థానికులు ఈ అక్రమాలపై వెంటనే విచారణ చేపట్టి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. అధికారుల నిర్లక్ష్యం వల్ల ఇలాంటి సంఘటనలు మళ్లీ జరగవచ్చని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంపై పూర్తి స్థాయి దర్యాప్తు జరగాలని ప్రజలు కోరుతున్నారు.

## ఘనంగా టిడిపి రాష్ట్ర కార్యదర్శి బండారు అప్పలనాయుడు జన్మదిన వేడుకలు



**పరవాడ, జూలై 23, మేజర్‌న్యూస్:** యువనేత, టిడిపి రాష్ట్ర కార్యదర్శి బండారు అప్పలనాయుడు జన్మదిన వేడుకలు తన స్వగ్రామం వెన్నెల పాలెంలో మాజీ మంత్రి బండారు నివాసంలో బుధవారం ఉదయం ఘనంగా నిర్వహించారు. పెందుర్తి మాడుగుల నియోజకవర్గాల్లోని పలువురు తెలియజేసిన పార్టీ నాయకులు అభిమానులు వెన్నలపాలం చేరుకుని యువనేతకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ పూలదండలు, పుష్పగుచ్చాలు అందజేసి తెలిపారు. అభిమానులు టిడిపి కార్యకర్తలు నాయకుల సమక్షంలో అప్పలనాయుడు జన్మదిన కేకును కట్ చేసారు. యువనేత పుట్టినరోజును పురష్కరించుకుని టిడిపి నాయకులు పేదలకు రోగులకు పళ్ళు రొట్టెలను పంపిణీ చేశారు.స్థానిక టిడిపి నాయకులు అభి నాయుడు ఆధ్వర్యంలో యువనేతకు భారీ గజమాలతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన టిడిపి నాయకులు వియ్యపు చిన్నా,అట్టా సన్యాసి అప్పారావు, గొర్లి కనకారావు, పైల చిన్న అక్క నాయుడు,పైల కృష్ణ, పైలబుజ్జి, వర్రీ చంద్రశేఖర్, రతల సన్యాసిరావు, తదితరులు యువనేతకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## పి ఫోర్ లబ్దిదారుల ఎంపికకు నేటి నుండి మండలంలో గ్రామసభలు



**నర్సీపట్నం, జూలై 23, మేజర్‌న్యూస్:** స్వర్ణాంధ్ర ప్రదేశ్ 2047 పేదరికం నిర్మూలన పేదల బంగారు భవిష్యత్తుకు కార్యాచరణగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన పి 4 కార్యక్రమంలో భాగంగా నర్సీపట్నం ఎంపీడీవో కె ఉషశ్రీ కన్వీనర్ గా నేటి నుండి గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు . ఈ సందర్భంగా ఎంపీడీవో ఉషశ్రీ మాట్లాడుతూ నర్సీపట్నం మండలంలో తేదీ 24 గురువారం నుండి 26 శనివారం వరకు గ్రామపంచాయతీలలో గ్రామసభల ద్వారా బంగారు కుటుంబాలు ఎంపిక తుది జాబితాను నవీకరించి తిరిగి ధృవీకరించాలని ఆదేశించారు. బంగారు కుటుంబాలు జాబితా ధ్రువీకరణ కోసం గ్రామ సచివాలయం నందు బంగారు కుటుంబాలు జాబితా జాబితాలోని వ్యత్యాసలను సరిదిద్ది మార్గదర్శకాలు అర్హత ప్రమాణాలు మరియు గృహాలను జోడించి అర్హులైన వారిని గుర్తిస్తారని తెలిపారు. గుర్తించబడిన బంగారు కుటుంబాలు ముద్రిత జాబితాను నియమింపబడిన నోటీసు బోర్డులో ప్రచురిస్తామని పునర్వ్యవస్థీకరణ ప్రక్రియ గురించి పి 4 త్వరితగతిన నిర్ధారించి పర్యవేక్షించడానికి కమిటీలు వేయడం జరిగిందని తెలిపారు. పి ఫోర్ కు అర్హులైన లబ్ధిదారులను బంగారు కుటుంబాలుగా మార్చడానికి ప్రభుత్వం బృహత్తర కార్యక్రమం చేపడుతుందని అన్నారు. గ్రామ సభలకు చైర్పర్సన్ గా మైనింగ్ ఏడి శ్రీనివాస్ కన్వీనర్ గా ఎంపీడీవో మెంబర్లుగా తాసిల్దార్ ఎంఈఓ ఏఈ మెడికల్ ఆఫీసర్ ఎంపీపీ జడ్పిటిసి తదితరులు మెంబర్లుగా వ్యవహరిస్తారని తెలిపారు. గ్రామ సభల నిర్వహించడానికి అధికారులను నియమించడం జరిగిందని వారి పర్యవేక్షణలో గ్రామసభలు జరుగుతాయని తెలిపారు. గ్రామపంచాయతీలో కార్యదర్శులు గ్రామసభలు ఏర్పాటు కు తగుచర్యలు తీసుకోవాలని ఎంపీడీవో ఉషశ్రీ కార్యదర్శులకు ఆదేశాలు ఇచ్చారు. ప్రజలు సహకరించాలని కోరారు.

## మడుతూరు గ్రామంలో అక్రమ కొండ గ్రావెల్ తరలింపు

### - అధికారుల నిర్లక్ష్యంపై గ్రామస్తుల ఆగ్రహం



**అచ్చుతాపురం, జూలై 23, మేజర్‌న్యూస్:** అచ్యుతాపురం మండలం మడుతూరు గ్రామంలో కొండను తవ్వుతూ భారీగా గ్రావెల్‌ను అక్రమంగా తరలిస్తున్న ఘటనలు కలకలం రేపుతున్నాయి. అనుమతులు లేకుండా కొండ తవ్వకాలు జరిగి, టిప్పర్లు రాత్రింబవళ్ళూ తిరుగుతున్నా సంబంధిత రెవెన్యూ, మైనింగ్ శాఖల అధికారులు మాత్రం మౌనం పాటిస్తుండడం స్థానిక ప్రజలను ఆశ్చర్యానికి గురి చేస్తోంది.ఇది కేవలం అక్రమ తవ్వకమే కాదు పక్కనే నివసిస్తున్న ప్రజల ప్రాణాలకే ముప్పుగా మారింది. వర్షాలు పడే సీజన్ దగ్గర పడుతున్న తరుణంలో కొండపై నుంచి రాళ్లు జారి పడే ప్రమాదం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అంతేకాకుండా, కొండ అంచునే ప్రభుత్వ పాఠశాల ఉండటంతో రోజూ చదువుకు వెళ్లే చిన్నారుల భద్రతపై పెద్ద ప్రశ్నార్థకమే నెలకొంది. పిల్లలు పాఠశాలకి వెళ్తుంటే తల్లిదండ్రుల గుండెల్లో గుబులు వినిపిస్తోంది. గ్రామస్తులు ఇప్పటివరకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా అధికారులు పట్టించుకోకపోవడం తమను ఆగ్రహానికి గురిచేసిందని చెబుతున్నారు. “పాపం కొండలే కాదు, ప్రజల సహనమే కూడా నెమ్మదిగా విరుగుతోంది” అంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తవ్వకాలను ఆపకపోతే, పెద్ద స్థాయిలో నిరసనలు చేయాల్సిందేనని స్థానికులు హెచ్చరిస్తున్నారు. పర్యావరణానికి ముప్పు, ప్రజలకు ప్రాణాపాయం తలెత్తేలా ఉన్న ఈ ఘటనపై ప్రభుత్వం తక్షణమే జోక్యం చేసుకోవాలని కోరుతున్నారు.

## సెంచూరియన్‌లో క్రీడా సౌకర్యాలు భేష్!



**నెల్లిమర్ల, జూలై 23, మేజర్ న్యూస్:** సెంచూరియన్ విశ్వ విద్యాలయంలో క్రీడా సౌకర్యాలు చాలా బాగున్నాయని హైదరాబాద్‌లోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీ శాస్త్రవేత్త డాక్టర్ ఎస్. శ్రీధర్ కితాబు ఇచ్చారు. బుధవారం ఆయన సెంచూరియన్ విశ్వ విద్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్బంగా క్రికెట్ లో మెలకువలు గురించి వివరించారు. బ్యాటింగ్ టెక్నిక్‌లు, ఫాస్ట్ బౌలింగ్, స్పిన్ బౌలింగ్‌ను ఎదుర్కోవడం తదితర అంశాల గురించి వివరించారు. వైస్-ఛాన్సలర్ ప్రొఫెసర్ పి.కె. మహంతి మరియు రిజిస్ట్రార్ డాక్టర్ పల్లవి, డిప్యూటీ రిజిస్ట్రార్ డాక్టర్ ఆర్.ఎస్. వర్మ, డాక్టర్ శ్రీధర్‌ను సత్కరించారు.

## బాబు షూరిటీ-మోసం గ్యారంటీ: శంబంగి



**బొబ్బిలి, జూలై 23, మేజర్ న్యూస్:** కూటమి ప్రభుత్వం మేనిఫెస్టో ను గుర్తుకు తెస్తూ రీకాలింగ్ చంద్రబాబు మేనిఫెస్టో కార్యక్రమంలో భాగంగా బుధవారం ఉదయం బొబ్బిలి పురపాలక సంఘం పరిధిలో గల మూడవ వార్డు సంఘ వీధిలో బొబ్బిలి మాజీ ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పలనాయుడు పాల్గొన్నారు.పట్టణ వైసీపీ నాయకులతో కలిసి ముఖ్యమంత్రి చంద్రబాబు మేనిఫెస్టోను గుర్తుకు చేస్తూ ఇంటింటికి తిరుగుతూ ప్రజలకు గుర్తుకు చేస్తూ చంద్రబాబు చేసిన మోసాలను ప్రజలకు వివరించారు. ఈ మేరకు కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాకముందు ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొకటి ప్రజలకు వివరించి అందుతునాయా అని అడిగి తెలుసుకున్నారు. ప్రజల నుంచి ఫించన్లు తప్ప ఏ పథకం అందడం లేదని శంభంగి దృష్టికి తీసుకువచ్చారు.ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు చోడగంజి రమేష్ నాయుడు,మాజీ మున్సిపల్ చైర్మన్ సావు వెంకట మురళీకృష్ణరావు, వైసీపీ సీనియర్ నాయకులు ఇంటి గోపాలరావు,వివిధ వార్డు ఇంచార్జ్ లు,వైసీపీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్లిన సచివాలయ సిబ్బందికి ఘనంగా సత్కారం



**పూసపాటిరేగ, జూలై 23, మేజర్ న్యూస్:** మండలంలోని కందివలస సచివాలయం పరిధిలో బదిలీ అయిన అధికార సిబ్బందిని సర్పంచులు దేసెట్టి గణేష్, పూనిశెట్టి గోవిందరావు, జనసేన మండల కన్వీనర్ జలపారు శివ సచివాలయ పరిధిలో ఉన్న గ్రామ పెద్దలతో కలిసి ఘనంగా సత్కార కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. పంచాయతీ కార్యదర్శి రోడ్డుతో పాటు వెల్ఫేర్ అసిస్టెంట్ ఇంజనీరింగ్ అసిస్టెంట్ బెటర్నరీ సహాయకులకు కందివలస గ్రామ సచివాలయం నుంచి ఇతర ప్రాంతాలకు బదిలీ అయింది. గ్రామ సచివాలయాలు ఏర్పడ్డాక విశిష్ట సేవలను అందించినందుకుగాను దుస్సాలువాల్తో ఘనంగా సత్కరించారు. సేవా భావంతో పాటు అంకితభావంతో ప్రజలకు అందుబాటులో ఉంటూ తమ సచివాలయం పరిధిలో ఉన్న గ్రామాలను అభివృద్ధి చేయడంలో సిబ్బంది కీలకపాత్ర వహించడం మరుపురానిదని ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు ,నాయకులు వారి సేవలను గుర్తు చేశారు.




## ప్రభుత్వ పథకాలు నిర్వీర్యంపై మహిళల అక్రోశం



**పూసపాటిరేగ, జూలై 23, మేజర్ న్యూస్:** ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను తీరా అధికారం చేపట్టిన కూటమి ప్రభుత్వం ప్రభుత్వ పథకాలను ఇవ్వకుండా నిర్వీర్యం చేస్తోందని మహిళలు అక్రోసాన్ని వ్యక్తం చేశారు. వైకాపా చేపట్టిన బాబు షూరిటీ మోసాలు గ్యారెంటీ అనే కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే, నెల్లిమర్ల నియోజకవర్గం ఇన్చార్జ్ బడ్డుకొండ అప్పలనాయుడు ప్రచారాన్ని నిర్వహించగా కొల్లా యవలసలో నిర్వహించిన కార్యక్రమానికి బడ్డుకొండకు మహిళలు మద్దతు పలికారు. జగన్ ప్రభుత్వంలోనే అన్ని ప్రభుత్వ పథకాలు వచ్చేవని, కోటమీ ప్రభుత్వం వచ్చేక ఏ ప్రభుత్వ పథకాలు రావడం లేదంటూ మహిళలు ఒకంత ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. బాబు షూరిటీ మోసం గ్యారెంటీ కార్యక్రమంలో కొల్లాయవలస ప్రచార సభలో మాజీ ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు కోటమి ప్రభుత్వంలో మోసాలను వివరిస్తున్న సమయంలో మహిళలంతా కోటమ్మ ప్రభుత్వంలో తమకేమీ పథకాలు రావడం లేదంటూ బడ్డుకొండకు మద్దతు పలికారు. కొత్త పథకాలు వస్తాయన్న ఆశతో కూటమి ప్రభుత్వానికి ఓట్లు వేసి మోసపోయామంటూ మహిళలంతా సహనాన్ని వ్యక్తం చేశారు. కొందరు మహిళలు అయితే కూటమి ప్రభుత్వ తీరును తప్పుపడుతూ నానా దుర్భాషలాడడం గమనార్హం. అయితే సమయంలో ప్రభుత్వ లోపాలను వివరించేందుకు ఏదో చెప్పుదాం అనుకున్నా మాజీ ఎమ్మెల్యే బొడ్డు కొండకు ప్రజలే కూటము తీరును తప్పు పట్టడంతో అక్కడ చూస్తూ బడ్డుకొండ ప్రభుత్వంపై ఇంత వ్యతిరేకత ప్రజల్లోనే వచ్చిందా అని నిర్గంత పోవడం గమనార్హం.

## అలజంగి గ్రామంలో పొలంబడి.. రైతులకు అవగాహన



**బొబ్బిలి, జూలై 23. మేజర్ న్యూస్:** మండలంలోని అలజంగి గ్రామంలో బుధవారం పొలంబడి కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని వ్యవసాయ శాఖ ఏడీ మజ్జి శ్యాం సుందర్ రావు తెలిపారు. ఇందులో భాగంగా అలజంగి గ్రామంలో నారుమడిలో నారును జ్ఞాన యూరియా మరియు నానో డిఏపి ద్రావణంలో ముంచి నాట్లు వేసుకునే విధానంపై రైతులకు అవగాహన కల్పించడం జరిగినది. దీనిలో భాగంగా మనం నారు పీకి కట్ల కట్టిన తర్వాత నారు కట్లను ఒక 100 లీటర్ల నీటిలో లీటర్ నీటికి నాలుగు నుండి అయిదు మిల్లీ లీటర్ చొప్పున నానో యూరియా మరియు నానో డీఏపీ కలిపి ఆ ద్రావణంలో నారు కట్టలను 15 నుంచి 25 నిమిషాలు ఉంచిన తర్వాత నాటు వేసుకోవాలి. ఈ విధంగా వేసుకున్న తర్వాత దమ్ము పట్టి మొదటి తపగా ఒక డిఏపి అర మూట ( 25 కేజీలు) యూరియా వేసుకొని రెండో దఫా యూరియా గుళికల రూపంలో బదులు నానో యూరియాని ఎకరానికి ఆరలేట చెప్పిన పిచికారి చేసుకున్నచో మనం వరి పంటపై ఎటువంటి యూరియా గుళికల రూపంలో వాడ అక్కరలేదని తెలియజేస్తూ దీనివలన రసాయనరులపై ఖర్చు తగ్గించుకుంటూ ఆరోగ్యవంతమైన పంటని పొందవచ్చును రైతులుకి అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రైతు సోదరులు, అలజంగి వ్యవసాయ సహాయకులు పెంట లత మరియు వంగపండు వేణుగోపాల్ పాల్గొనడం జరిగినది.

## పుస్తకం పరబ్రహ్మ స్వరూపం: రాజు



**విజయనగరం టౌన్, జూలై 23, మేజర్ న్యూస్:** పుస్తకం పరబ్రహ్మ స్వరూపం అని మాన్సాస్ కరస్పాండెంట్ డాక్టర్ కె వి ఎల్ రాజు పేర్కొన్నారు. పద్మశ్రీ అయ్యంకి వెంకటరమణయ్య జయంతి సందర్భంగా ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ సంఘం విజయనగరం జిల్లా శాఖ అధ్యక్షులు సముద్రాల గురు ప్రసాద్ ఆధ్వర్యంలో విజయనగరం ఫోర్ట్ క్యాంపస్‌లో గల స్కూల్ ఆఫ్ మేనేజ్‌మెంట్ స్టడీస్‌లో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ పుస్తకాలు కొలువై ఉండే దేవాలయం గ్రంథాలయం అని, పుస్తకాలతోనూ , గ్రంథాలయాలతోను విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు ముడిపడి ఉంటుందని అన్నారు. మంచి పుస్తకాలు కొలువై ఉండే గ్రంథాలయాలు విలువ కట్టలేనివి అని విజ్ఞాన భాండాగారాలైన గ్రంథాలయాలను ఉపయోగించుకున్న ప్రతి ఒక్కరూ ఉన్నత శిఖరాలకు చేరుకుంటారని సూచించారు. ఈ సందర్భంగా గ్రంథాలయాల ఆవశ్యకత పై నిర్వహించిన వ్యాసరచన పోటీలలో విజేతలుగా నిలిచిన బి మాళవిక , బి గౌరీశ్వరి , వి జ్యోతిర్మయి పట్నాయక్ లకు గ్రంథాలయ సంఘం జిల్లా అధ్యక్షుడు సముద్రాల గురు ప్రసాద్ , స్కూల్ ఆఫ్ మేనేజ్‌మెంట్ స్టడీస్ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ బిఎస్ఎన్ రాజు లతో కలిసి పుస్తకాలను , మెడల్స్ ను అందజేశారు . ఈ కార్యక్రమంలో ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ జక్కు రామకృష్ణ , రచయిత కాగుపాటి నారాయణమూర్తి , సంఘం కార్యదర్శి సుభద్ర దేవి ,కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ కే హరికృష్ణ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎంకు, మంత్రికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్యే కోళ్ల



**లక్కవరపుకోట, జూలై 23, మేజర్ న్యూస్:** "సుపరిపాలన తొలిఅడుగు – ఇంటింటికి తెలుగుదేశం" కార్యక్రమంలో భాగంగా బుధవారం మండలంలోని రంగారాయపురం గ్రామంలో మాజీ జెడ్పిటీసీ కరెడ్ల ఈశ్వరరావు ఆధ్వర్యంలో ఉదయం ఇంటింకి ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి విస్తృతంగా తిరుగుతూ ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి పథకాల గురించి వివరించడం జరిగింది. అలాగే ధూప దీప నైవేద్యాలకు సంబంధించి రంగా రాయపురం గ్రామంలోని రెండు దేవాలయాలకునెలకు పదివేల రూపాయలు చొప్పున నిధులు మంజూరు చేసిన సీఎం చంద్రబాబు నాయుడుకు దేవాదాయ శాఖ మంత్రి కి ఆమె కృతజ్ఞతలు తెలియజేశారు గ్రామంలోని ప్రజల సైతం విధులు మంజూరు చేయించేందుకు కృషి చేసిన ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికి ఘనంగా సత్కరించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రంగరాయపురం గ్రామానికి తమ కుటుంబం కి విడదీయ రాని సంబంధం ఉందని ఈ గ్రామ ప్రజలు తమ కుటుంబం పై ఎన లేని అభిమానం ఎల్లప్పుడూ చూపిస్తున్నారన్నారు. తెలుగుదేశం పార్టీ హయాంలోనే రంగారాయపురం గ్రామంలో అభివృద్ధి జరిగిందని మాజీ జెడ్పిటీసీ కరెడ్ల ఈశ్వరరావు తెలిపారు..అందులో భాగంగా జేజేఎం పథకం కింద 38 లక్షల రూపాయల నిధులు మంజూరు అయ్యాయని... గ్రామంలో గల ప్రధాన రహదారి తారు రోడ్డుని తెలుగుదేశం హయాంలోనే వేశామని అలాగే కమ్యూనిటీ ఇతర బిల్డింగులు నిర్మానాలు జరిగాయని గ్రామస్థులు తెలిపారు...గతంలో సర్వశ్రేయనిధి నుండి రామాలయం నిర్మాణం చేపట్టామని తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఇంటింటికి తిరుగుతూ కరపత్రాలు పంచుతూ ఏడాది పాలనలో చేసిన అభివృద్ధి పనులను, అమలు చేసిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. అలాగే ప్రజల సమస్యలను అడిగి తెలుగుసుకొని సంబంధిత అధికారులకు పరిష్కరించాలని ఆదేశాలిచ్చారు. చదువుకునే పిల్లలందరికీ తల్లికి వందనం ఇచ్చి ముఖ్యమంత్రి చంద్రబాబు మాట నిలబెట్టుకున్నారని ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి పేర్కొన్నారు. గ్రామంలో మహిళలు, వృద్ధులు, దివ్యాంగుల తో మాట్లాడుతూ వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ పాలన పట్ల, ఎమ్మెల్యే పనితీరు పట్ల వారు సంతోషం వ్యక్తం చేశారు... పెన్షన్లు సమయానికి ఇస్తున్నారని, తల్లికి వందనం ఎంతమంది ఉంటే అంత మందికి ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటీసీ కరెడ్ల ఈశ్వరరావు, కరెడ్ల శ్రీను,భీమాలి రాము నాయుడు మరియు మండల తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.




## కూటమి పాలనే సుపరిపాలన

### : టీడీపీ అధ్యక్షులు కత్తి'రి



సారవకోట, జూలై 23, మేజర్‌న్యూస్: కూటమి ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ వారి సమస్యలను తెలుసుకోవడం కోసమే సుపరిపాలనలో తొలి అడుగు లక్ష్యమని సారవకోట మండల టీడీపీ అధ్యక్షులు కత్తిరి వెంకటరమణ పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్, శాసనసభ్యులు బగ్గు రమణమూర్తి అందిస్తున్న కూటమి పాలన సుపరిపాలన అని కత్తిరి వెంకటరమణ అన్నారు. ఏడాదికాలంగా ప్రజలకు సంక్షేమము అభివృద్ధి సమపాళ్లో అందించడం చంద్రబాబు నాయుడు పాలనాదక్షతకు నిదర్శనం అన్నారు.'సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా బుధవారం సారవకోట మండల వండనవలస, కొత్తూరు, కోతద్దపనస, అక్కివలస గ్రామాల్లో స్థానిక పార్టీ శ్రేణులతో కలసి ఇంటింటికి వెళ్లి ప్రజలతో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అదేవిదంగా ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను, తొలి ఏడాది సాధించిన అభివృద్దినీ వివరించారు. అనంతరం అయన మాట్లాడుతూ, అధికారం చేపట్టిన ఏడాదిలోనే ఎన్నికల ముందు ఇచ్చిన హామీలలో అధిక శాతం అమలు చేసిన ఘనత కూటమి ప్రభుత్వానిదేనన్నారు. నవ్యంధ్రప్రదేశ్ నిర్మాణమే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు కృషి చేస్తున్నారు . తాము ఇచ్చిన హామీలను అమలు చేసాం కాబట్టే ధైర్యంగా తొలి అడుగుతో ప్రజల మధ్య వచ్చామని చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బోర ధర్మారావు, కో-క్లస్టర్ ఇంచార్జి బలగ భాస్కర్, తలసముద్రం నాగేశ్వరావు, బొమ్మాలి మోహనరావు తదితరులు పాల్గొన్నారు.

## జేమ్స్ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో మెగా మెడికల్ క్యాంపు



శ్రీకాకుళం, జూలై 23, మేజర్‌న్యూస్: రూరల్ మండలం పెద్దగనగలవానిపేట గ్రామంలో రాగోలు జేమ్స్ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో మెగా మెడికల్ క్యాంపును ప్రారంభించిన శాసనసభ్యులు గొండు శంకర్ మరియు వీరితో పాటుగా సర్పంచ్ బర్రి రామారావు, ఎంపీటీసీ చీకటి అమ్మోజి రావు , డాక్టర్స్ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## బ్యాంకులకు నిర్దేశించిన లక్ష్యాలు సాధించాలి

### జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్



శ్రీకాకుళం, జూలై 23, మేజర్‌న్యూస్: ప్రభుత్వం నుండి ఆయా బ్యాంకులకు నిర్దేశించిన లక్ష్యాలు సాధించాలని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ బ్యాంకర్లను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో బ్యాంకర్లతో జిల్లా సంప్రదింపుల కమిటీ, జిల్లా స్థాయి సమీక్ష సమావేశంలో జిల్లా వార్షిక క్రెడిట్ ప్లాన్ 2024-25, ఎంఎస్ఎంఈ, విద్యా రుణాలు, వ్యవసాయానికి క్రెడిట్, చెల్లింపులు, స్వయం సహాయక సంఘాల గ్రూపులకు లింకేజి అండ్ ఎంసిపి డిజిటల్, పిఎం సూర్యఘర్, పిఎం విశ్వకర్మ, నాబార్డు, తదితర వాటిపై ఆయన బ్యాంకర్లతో ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంఎస్ఎంఈ, మత్స్య శాఖ, ఉద్యానవన శాఖ, తదితర శాఖల లక్ష్యాలు గూర్చి అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఇప్పటి వరకు ఎన్ని యూనిట్లు ఏర్పాటు చేశారని వివరాలు తెలుసుకొని బ్యాంకుల వారీగా ఆయా బ్యాంకులకు నిర్ణయించిన లక్ష్యాల గూర్చి ఆయన అడిగి తెలుసుకున్నారు. మత్స్య శాఖ లక్ష్యాలను డిడి సత్యనారాయణను అడుగగా మత్స్యకారులకు అవసరమైన రుణాలు వాహనాలు, తదితరమైనవి బ్యాంకర్లు మంజూరు చేస్తున్నట్లు డిడి కలెక్టర్ కు వివరించారు. చేపలు పెంచేందుకు రుణాలు అవసరం ఉంటుందా లేదని కలెక్టర్ అడుగగా చెరువులు లీజుకి ఇచ్చేటప్పుడు గ్రూపులకు ఇస్తామని డిడి చెప్పారు. ఆయా గ్రూపులకు రుణాలు అవసరమైతే సంబంధిత బ్యాంకుల ద్వారా రుణాలు పొందుతున్నట్లు డిడి తెలిపారు. సూర్యఘర్ ఎక్కువ మందికి విక్రయించేలా చర్యలు తీసుకోవాలని ఈపిడీసియల్ అధికారులను ఆదేశించారు. డిగ్రీ కళాశాల వద్ద శిక్షణ ఇస్తున్నట్లు ఈపిడీసియల్ అధికారి నుండి కలెక్టర్ కు వివరించారు. నైపుణ్యాభివృద్ధి శాఖ తో సంబంధం ఉన్న ప్రతీ శాఖ సమన్వయంతో ఆయా శాఖలకు సంబంధించిన శిక్షణ తీసుకోవాలన్నారు. జిల్లా అధికారులు ఒకసారి నైపుణ్యాభివృద్ధి శిక్షణ సంస్థను సందర్శించాలని ఆదేశించారు. కలెక్టర్ ఆదేశాలను తప్పకుండా బ్యాంకర్లంతా అమలు చేయాలని లీడ్ బ్యాంక్ మేనేజర్ పి. శ్రీనివాసరావు బ్యాంకర్లకు సూచించారు. కిసాన్ క్రెడిట్ కార్డు, మత్స్యకారులకు, పశు సంవర్థక శాఖలకు సంబంధించి రుణాలు అందిస్తామని నాబార్డు డిడి ఎం రమేష్ కృష్ణ వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యం కుటుంబానికి ఒక పారిశ్రామిక వేత్తలుగా ఉండే విధంగా బ్యాంకర్లు సహకరించాలని ఆదేశించారు. ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా బ్యాంకర్లు పనిచేయాలన్నారు. ప్రధానమంత్రి ఫసల్ భీమా యోజన కింద పంట రుణాలు తీసుకున్న ప్రతీ రైతు ప్రీమియం చెల్లించి నమోదు కావాలన్నారు. ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు భీమా ఉపయోగపడుతుందని నాబార్డు డిడిఎం రమేష్ కృష్ణ వివరించారు. ఈ సమావేశంలో యుబిఐ ప్రాంతీయ అధిపతి పి. రాజ, లీడ్ బ్యాంక్ మేనేజర్ పి. శ్రీనివాసరావు, డిసిసిబి జనరల్ మేనేజర్ వర ప్రసాద్, ఉద్యానవన శాఖ ఎడి ప్రసాదరావు, నాబార్డ్ మేనేజర్ రమేష్ కృష్ణ, మత్స్య శాఖ జిల్లా అధికారి సత్యనారాయణ, ఎపిఎంఐపి డిడి శ్రీనివాసరావు, వ్యవసాయ శాఖ జిల్లా అధికారి త్రినాధ స్వామి, ఆయా బ్యాంకల నుండి ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రిని కలసిన ఎమ్మెల్యే ఎంజీఆర్

### - ఉద్దానం ఫేజ్-2 పనులు త్వరితగతిన ప్రారంభించాలని విజ్ఞప్తి



పాతపట్నం, జూలై 23, మేజర్‌న్యూస్: పాతపట్నం ఎమ్మెల్యే మామిడి గోవిందరావు (ఎంజీఆర్) సచివాలయం లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును కలిసి నియోజకవర్గ అభివృద్ధి అంశాలపై పలు వినతులు సమర్పించారు. ఉద్దానం ఫేజ్-2 జల జీవన్ మిషన్ కింద రూ.265 కోట్ల నిధులతో ఇంటింటికి తాగునీటి పైపులైన్ పనులను తక్షణమే ప్రారంభించి త్వరగా పూర్తి చేయాలని సీఎం వద్ద విజ్ఞప్తి చేశారు. వచ్చే విద్యా సంవత్సరం నాటికి ప్రభుత్వ ఐటీఐ కళాశాల ఏర్పాటు చేయాలని, వంశధార గొట్ట బ్యారేజ్ మరమ్మత్తులు, కుడి-ఎడమ ప్రధాన కాలువల మరమ్మత్తులకు నిధులు కేటాయించాలని కోరారు. ఈ సందర్భంగా సీఎం సానుకూలంగా స్పందించారని, నియోజకవర్గ అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తామని హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్యే గోవిందరావు తెలిపారు.

## పిడుగుపాటుతో రైతు మృతి



కోటబొమ్మాళి, జూలై 23, మేజర్‌న్యూస్: దుప్పిలపాడు గ్రామంలో బుధవారం పిడుగుపడి బొక్కరి వీరస్వామి (42) రైతు మృతి చెందాడు. వివరాల్లోకి వెళితే మృతుడు వీరస్వామి బుధవారం 2 గంటల సమయంలో గ్రామానికి దగ్గరలో ఉన్న పొలం పని చేస్తుండగా ఒక్కసారి భారీవర్షంతో పాటు పిడుగులు పడడంతో అక్కడకక్కడే మృతి చెందాడు. మృతునికి భార్య శాంతి, కుమారుడు జశ్వంత్, కుమార్తె జోత్స్న ఉన్నారు. వీరాస్వామిది సంతబొమ్మాళి మండలం కొల్లిపాడు గ్రామం కాగా, గత కొనేళ్ళుగా భార్య పిల్లలతో అత్తవారు గ్రామమైన దుప్పిలపాడులో ఉంటున్నారు. వీరాస్వామి మృతితో గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి. గ్రామస్థుల సమాచారం మేరకు వీఆర్వో అకిల్ శవ పంచనామా నిర్వహించి పోస్టుమార్టం కోసం మృతదేహాన్ని స్థానిక ప్రభుత్వ అసుపత్రి తరలించారు.

## సబ్సిడీపై పశువుల దాణా, పశుగ్రాస విత్తనాల పంపిణీ



కోటబొమ్మాళి, జూలై 23, మేజర్‌న్యూస్: రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెట్టిన సబ్సిడీ పైన పశువుల దాణాను, నిమ్మాడలో మాజీ పిఏసిఎస్ అధ్యక్షులు కింజరాపు హరివర ప్రసాద్ చేతుల మీదుగా బుధవారం పాడి రైతులకు అందజేశారు. దీనిలో భాగంగా లబ్ధిదారులకు ప్రభుత్వం 50% సబ్సిడీపై దాణా బస్తా అందజేశారు. మండలంలో మొదటి విడతగా 7650 కేజీల దాణా పంపిణీ చేయగా,రెండవ విడతగా 5600 కేజీలు దాణా పంపిణీ జరిగింది.అధిక పాల ఉత్పత్తికి దాణాతో పాటు, అధిక పచ్చిమేత దిగుబడికి ఒక ప్రణాళిక బద్దంగా పశుగ్రాస పంటల సరళని ఎన్నుకొని పండించుకోవాలి అని సూచించారు. ఈ కార్యక్రమంలో సహాయ సంచాలకులు డా. మందా లోకనాథము గారు, మండల పశువైద్యాధికారి డాక్టర్ ఎల్. కిరణ్ కుమార్ మరియు ఇతర సిబ్బంది ,పాడిపశువుల యజమానులు, రైతులు పాల్గొన్నారు.

# దబ్బంద టిడ్కో ఇళ్లకు మౌలిక సౌకర్యాలు కల్పిస్తాం

## - లబ్ధిదారులకు ఎమ్మెల్యే గంటా హామీ



**విశాఖపట్నం, జులై 23, మేజర్‌న్యూస్:** ఆనందపురం మండలం దబ్బంద గ్రామంలో నిర్మించిన టిడ్కో ఇళ్ల లబ్ధిదారుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు హామీ ఇచ్చారు. బుధవారం ఎంవీపీ కాలనీలోని నివాసానికి వచ్చిన దబ్బంద టిడ్కో లబ్ధిదారులు అక్కడి సమస్యలను ఆయన దృష్టికి తీసుకొచ్చారు. దబ్బంద టిడ్కో ఇళ్ల వద్ద తాగునీరు.. రవాణా.. తదితర సౌకర్యాలేవీ లేవని చెప్పారు. రాత్రి వేళల్లో ఇళ్లకు వెళ్లాలంటే ఆకతాయిల బెడద ఎక్కువగా ఉందని మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు. 2022 లో వైసీపీ ప్రభుత్వం బ్యాంకు రుణాలు ఇప్పించి.. 2024 వరకు ఎలాంటి వాయిదాలు చెల్లించాల్సిన అవసరం లేదని నమ్మబలికిందన్నారు. కానీ బ్యాంకులు అసలులో ఎంత జమయ్యిందో చెప్పకుండా కట్టిన డబ్బును వడ్డీ కింద తీసుకుంటున్నారని ఆరోపించారు. వైసీపీ ప్రభుత్వం హౌసింగ్ కాలనీలలో.. టిడ్కో ఇళ్ల వద్ద.. మౌలిక సదుపాయాలు కల్పించకుండా పేదల జీవితాలతో ఆడుకుందని గంటా శ్రీనివాసరావు విమర్శించారు. ఆనందపురం మండలం తంగుడుబిల్లిలో కూడా 690 ఎకరాల్లో 17 వేల హౌసింగ్ చేపట్టి, రోడ్లు, తాగునీరు, డ్రెయిన్లు, హాస్పటల్ వంటి కనీస మౌలిక వసతులు కల్పించకుండా వదిలేశారని అన్నారు. జీవీఎంసీ కమిషనర్, ఇతర అధికారులతో కలిసి వచ్చి.. దబ్బంద టిడ్కో లబ్ధిదారుల సమస్యలకు పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు. లబ్ధిదారుల తరపున శ్రీనివాస్, జయశ్రీ, ఈశ్వరరావు, నూకరత్నం, దివ్య, సీపీఐ నాయకులు కె.సత్యన్నారాయణ, వి.చంద్రశేఖర్, మన్మధరావు, నాగభూషణం, దేవుడమ్మ, కాసుబాబు, కె.లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

# ఉత్సహంగా.. ఉల్లాసంగా..

# హరి హర వీరమల్లు ప్రీ రిలీజ్ ఈవెంట్



**(విశాఖపట్నం/ మేజర్‌న్యూస్)**

హరి హర వీరమల్లు సినిమా మంచి కథతో ప్రేక్షకుల ముందుకు వచ్చిందని పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ అన్నారు. విశాఖలో జరిగిన హరి హర వీరమల్లు సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో ఆయన మాట్లాడుతూ సినిమా 2019లో షూటింగ్ ప్రారంభమైనప్పటికీ కొన్ని అనివార్య కారణాలచే నేడు విడుదల అవుతుందన్నారు. సినిమా మొదలు పెట్టిన తరువాత 2019 ఎన్నికల్లో తాను ఓటమి పాలు కావడం, కరోనా, అనంతరం రాజకీయ పరిస్థితులు, 2024 ఎన్నికలు తదుపరి పాలనా అంశాలపై దృష్టి పెట్టడం కారణంగా సినిమా ప్రేక్షకుల ముందుకు రావడానికి ఇన్ని సంవత్సరాలు పట్టిందన్నారు. ఆలనాటి మన కోహినూరు వజ్రంను వీరమల్లు సాధించే అంశంపై కథ నడుస్తుందని వివరించారు. గత ప్రభుత్వ హయాంలో అన్ని సినిమా టిక్కెట్లు ధరను రూ 150 విక్రయించడానికి అనుమతి ఇచ్చిన వైసీపీ ప్రభుత్వం తన సినిమాలకు మాత్రం పది రూపాయలు, పది హేను రూపాయలుగా నిర్ణయించిందన్నారు. అయినప్పటికీ బీమ్లా నాయిక్ సినిమాను మంచి విజయం సాధించి, కలెక్షన్స్ వసూళ్ళు చేసిందంటే అందుకు కారణం తనపై ప్రజలకు ఉన్న అభిమానమే అన్నారు. అయితే హరి హర వీరమల్లు సినిమాకు టిక్కెట్లు విషయంలో అందరి హిరోల సినిమాలకు ఇచ్చిన విధంగానే, తన సినిమాకు కూడా అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబుకు, అలాగే తన సినిమా విజయం సాధించాలని అకాంక్షిస్తూ ట్విట్ చేసిన నారా లోకేష్‌కు పవన్ కృతజ్ఞతలు చెప్పారు.

### ఉత్తరాంధ్ర యాస పాటలతో ..

తమ్ముడు సినిమాలోని నబో నబో నబరి గాజులు.. ఖుషి సినిమాలో బైబైయే బంగారు రమణమ్మ, ఉత్తరాంధ్ర యాస పాటలను వేదికపై పవన్ కళ్యాణ్ పాడి అభిమానుల్లో జోష్ పెంచారు. అలాగే విశాఖ నగరంతో తనకు ఉన్న అనుభందాన్ని గుర్తుచేసుకున్నారు. తన గురువు సత్యానంద్ వద్ద విశాఖలో ఆలనాడు నేర్చుకున్న నటనను, అలాగే ఇక్కడ జరిగిన షూటింగ్‌లను నెమరువేసుకున్నారు. 2024 ఎన్నికల ముందు విశాఖ నోవాటెల్ వద్ద తనను భందించి అరెస్టు చేయాలని చూస్తే, విశాఖ ప్రజానీకమంతా నోవాటెల్ హొటల్ ముందు నిలిచారన్నారు. వారి అభిమానాన్ని ఎన్నటికీ మరువలేనని, అందుకే హరి హర వీరమల్లు సినిమా ప్రీ రిలేజ్ ఈవెంట్‌ను విశాఖలో ఏర్పాటు చేయడం జరిగిందని చెప్పారు. కాగా సభలో తన గురువు సత్యానంద్‌ని ఘనంగా పవన్ కళ్యాణ్ సత్కరించారు. ఆయనతో ఉన్న అనుభందాన్ని పవన్ అభిమానులతో పంచుకున్నారు. కాగా ఈవెంట్‌లో హరిహర వీరమల్లు సినిమాలోని పాటలకు డాన్సర్స్ వేసిన డాన్స్‌లు ప్రత్యేక అకర్షణగా నిలిచాయి.

### వైసీపీ నేతలకు పరోక్షంగా చురకలు..

హరి హర వీరమల్లు సినీ ఈవెంట్‌లో వైసీపీ నేతలకు పరోక్షంగా పవన్ కళ్యాణ్ చురకలు అంటించారు. తాను ఏ ప్రాంతానికి వెలితే ఆ ప్రాంతం పవన్ కళ్యాణ్ తిరుగాడిన ప్రాంతమని చెప్పుకుని తిరుగుతాడంటూ కొంతమంది అంటుంటారన్నారు. అయితే తాను ప్రభుత్వ ఉద్యోగి కొడుకునని, బదిలీలు నేపధ్యంలో వివిధ ప్రాంతాలకు వెళ్ళవల్సి ఉంటుందన్నారు. వారంతా నూతిలోని కప్పలు లాంటివారని అందులోనే తిరుగాడుతుంటారన్నారు. కానీ పవన్ అంటే పవనం అని, ఎల్లప్పుడు అన్ని చోట్లకు వెలుతుంటుందంటూ చమత్కరించారు.

# వీపీటీని సందర్శించిన ట్రెయినీ ఐపీఎస్ అధికారుల బృందం




**విశాఖపట్నం, జులై 23, మేజర్‌న్యూస్:** వివిధ రాష్ట్రాలకు చెందిన 28 మంది ట్రెయినీ ఐపీఎస్ అధికారుల బృందం బుధవారం విశాఖపట్నం పోర్ట్ అథారిటీని సందర్శించారు. సముద్ర భద్రతలో ఎదురయ్యే ఆధునిక సవాళు గురించి అవగాహన పొందే ఉద్దేశంతో వారు విశాఖపట్నం పోర్ట్ ను సందర్శించారు. సముద్ర భద్రతకు ప్రపంచవ్యాప్తంగా ప్రాధాన్యం పెరుగుతున్న నేపథ్యంలో, భారత ప్రభుత్వం శిక్షణలో ఉన్న అధికారులకు ఈ తరహా సందర్శనలను నిర్వహిస్తోంది. విశాఖపట్నం పోర్ట్ అథారిటీ అధికారులు, శిక్షణలో ఉన్న ఐపీఎస్ అధికారులకు సాదర స్వాగతం పలికారు. పోర్ట్‌లో జరుగుతున్న వివిధ కార్యకలాపాలు, అభివృద్ధి పనులను గురించి పోర్ట్ అధికారులు సవివరంగా వివరించారు. పోర్ట్ డిప్యూటీ కన్జర్వేటర్, పోర్ట్ ఫెసిలిటీ సెక్యూరిటీ ఆఫీసర్ (PFSO), సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్ (CISF) అధికారులు ట్రెయినీ అధికారులకు పోర్ట్ భద్రతకు సంబంధించిన విషయాలపై అవగాహన కల్పించారు. పోర్ట్‌లోని మౌలిక సదుపాయాలు, కార్గో హ్యాండ్లింగ్ సామర్థ్యం, ఆధునీకరణ మరియు యాంత్రీకరణ, కవర్డ్ గోదాములు, సోలార్ పవర్ ఉత్పత్తి, పరిశ్రమల కోసం %వ్యూ% నీటి పునర్వినియోగం, పెట్టుబడుల అవకాశాలు ఎగుమతులు మరియు దిగుమతులు వంటి అంశాలను పోర్ట్ అధికారులు శిక్షణలో ఉన్న ట్రైనీ అధికారులకు వివరించారు. పోర్ట్ అధికారులు ఇచ్చిన ఆతిథ్యం పట్ల శిక్షణలో ఉన్న ట్రైనర్ అధికారులు సంతోషం వ్యక్తం చేశారు. పోర్ట్ కార్యకలాపాలపై పూర్తి అవగాహన కల్పించే విధంగా అధికారులు ఇచ్చిన సమాచారం పై ట్రైనీ ఐపీఎస్ లు పోర్ట్ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలియజేశారు.

# జీవీఎంసీ ఆదాయ పరిపుష్టికి కార్యచరణ చేపట్టండి

## - జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్



**విశాఖపట్నం, జులై 23, మేజర్‌న్యూస్:** విశాఖ నగర అభివృద్ధికి మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ చేపడుతున్న ఆదాయ మార్గాల్లో భాగంగా జీవీఎంసీ ఆదాయ పరిపుష్టికి కార్యచరణ చేపట్టాలని, అవసరమైన మార్గాలను అన్వేషించి జీవీఎంసీ ఆదాయ అభివృద్ధికి కృషి చేయవలసిన బాధ్యత జీవీఎంసీ రెవెన్యూ అధికారులపై ఉందని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ పేర్కొన్నారు. బుధవారం ఆయన జివిఎంసి ప్రధాన కార్యాలయం సమావేశ మందిరంలో జీవీఎంసీ అదనపు కమిషనర్ డి.వి. రమణమూర్తి, డిసిఆర్ ఎస్.శ్రీనివాసరావు, రెవిన్యూ ఆఫీసర్లు, రెవిన్యూ ఇన్స్పెక్టర్లు తో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జోనల్ కమీషనర్లు, వార్డు అడ్మిన్ కార్యదర్శులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జీవీఎంసీ కమిషనర్ మాట్లాడుతూ విశాఖ నగర అభివృద్ధి దిశగా జీవీఎంసీ చేపడుతున్న పలు అభివృద్ధి కార్యాచరణలో భాగంగా జీవీఎంసీ కి ఆదాయాన్ని పెంచి జీవీఎంసీ ఆర్థిక పరిపుష్టికి జోనల్ కమిషనర్లు, రెవెన్యూ యంత్రాంగం ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. ఆస్తి, ఖాళీ స్థలాల పన్నులు, త్రాగునీరు, దుకాణాలు, వాణిజ్య, సముదాయాలు, కల్యాణ మండపాలు, మార్కెట్లు, హాస్పిటల్స్ మొదలైన పన్నుల తోపాటు ప్రభుత్వ ఆస్తులకు సంబంధించి పన్నులను ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ వసూలు చేయాలన్నారు. ఆస్తి, ఖాళీ స్థలాలు, షాపు రూములు, వాణిజ్య సముదాయాలు, మార్కెట్లు మొదలైన పన్నులు ఏ విధంగా వేస్తారని రెవెన్యూ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంనకు గానూ 3వ జోన్ 33 శాతం అధికంగా ఆస్తిపన్ను వసూలు చేసిందని, గాజువాక జోన్ అత్యల్పంగా 5 శాతం ఆస్తి పన్ను వసూలు చేసిందన్నారు. అన్ని జోన్ల పరిధిలో ఆగస్టు 31వ నాటికి 50 శాతం ఆస్తిపన్ను వసూలే లక్ష్యంగా పనిచేయాలని అధికారులను ఆదేశించారు. ఆస్తిపన్ను వసూలుకు సంబంధించి ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. జోనల్ కమిషనర్లు వారంలో ఒకరోజు రెవెన్యూ ఆఫీసర్లు, రెవిన్యూ ఇన్స్పెక్టర్లు, వార్డ్ ఎడ్మిన్ కార్యదర్శులతో రెవిన్యూ పై సమీక్ష సమావేశం నిర్వహించాలని ఆదేశించారు. వార్డు కార్యదర్శిలు,బిల్ కలెక్టర్లు వార్డుల్లో కొత్త, పాత బిల్డింగ్ యొక్క కొలతలు సరి చూడాలని, దానితో పాటే తాగునీటి కనెక్షన్ ఉంటే వారు ఆస్తి పన్నుతోపాటు నీటి పన్ను చార్జీలు చెల్లిస్తున్నది, లేనిదీ గమనించాలన్నారు. ఆస్తి పన్ను వసూలు చేసే కేంద్రాలు జివిఎంసి ప్రధాన కార్యాలయంలోనూ, ప్రతి జోన్ లోను ఒక్కొక్కటి ఉన్నందున జోనుకు దూరంగా ఉన్న ప్రాంతాల వారు ఆన్లైన్లో ఆస్తి పనులు చెల్లిస్తున్నందున కొన్ని ఇబ్బందులు తలెత్తుతున్నాయని వాటిని సరి చేసేందుకు ప్రతి వార్డులో ప్రజలకు దగ్గరగా ఉన్న వార్డు సచివాలయాన్ని ఎంపిక చేసి ఆస్తి పన్ను వసూలు కేంద్రం ఏర్పాటుకు పరిశీలన చేయాలని జోనల్ కమిషనర్లను ఆదేశించారు.

# లక్షల్లో మింగేశారు!!

**(మేజర్ న్యూస్, విశాఖపట్నం)**

జీవీఎంసీ జోన్ టూ లో అక్రమ నిర్మాణాల జోరు మరింత పెరిగింది.

నిబంధనల కు తూట్లు పొడుస్తూ అడ్డగోలు నిర్మాణాలు చేస్తుంటే అడిగే నాధుడు కరువయ్యాడు. అధికారులు నిర్మాణదారులతో లాలూచీ పడటం తో ఎక్కడికక్కడ అక్రమ నిర్మాణాలు ఏడా పెడా పెరిగిపోతున్నాయి. సంబందిత అధికారుల దృష్టికి వచ్చిన పట్టించుకున్న పాపాన పోలేదు.లంచాలకు కక్కుర్తి పడి అడ్డగోలు నిర్మాణాలకు పూర్తి సహాయ సహకారాలు అందజేస్తున్నారు.జీవీఎంసీ జోన్ టూ టౌన్ ప్లానింగ్ లో పరిస్థితి మరీ దారుణంగా ఉంది.ఎలాంటి అనుమతులు లేకుండా నిర్మించేవి కొన్ని బవంతలులైతే,రెసిడెన్షియల్ ప్లాన్ అని చెప్పి కమర్షియల్ బిల్డింగ్ లు కట్టే వారితో పాటు తప్పుడు ప్లాన్ లతో ఇల్లు నిర్మించే వాళ్ళు ఇక్కడ ఎక్కువగా వున్నారు. ఇక్కడ టౌన్ ప్లానింగ్ అధికారులు ముడుపులు మత్తులో జీవీఎంసీ నియమ నిబంధనలకు పాతర వేస్తూ అక్రమ భవన నిర్మాణ దారులకు తమదైన శైలిలో అండదండలు అందిస్తున్నారు.అత్యధికంగా అదనపు అంతస్థుల కడుతున్న నిబంధనలకు విరుద్ధంగా అసిస్టెంట్ సిటీ ప్లానర్,వార్డు ప్లానింగ్ సెక్రెటరీ లు జీవీఎంసీ ఆదాయానికి స్వయంగా గండి కొడుతున్నారు.ఉన్నతాధికారుల సహకారంతో వీరు మరింత రెచ్చిపోతున్నారు. వీరు ఆడిందే ఆట, పాదిందే పాట గా మారింది పరిస్థితి.ఇటీవలే కాలం లో వచ్చిన అధికారి రాష్ట్ర మంత్రి పేరు చెప్పి జోన్ టూ లో హవా కొనసాగిస్తున్నారు. ఎవరిని లెక్క చేయకుండా ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ దండిగా జేబులు నింపుకుంటున్నారు. బయటకు అడుగుపెడితే జేబులు నిండేందుకు వెనక్కి తిరిగి వెళ్లే వ్యక్తులు కాదని వీరి పై పలువురు ఆరోపణలు గుప్పిస్తున్నారు.వీరి అవినీతి అక్రమాలకు జోన్ టూ అడ్డాగా మారింది. నివాస ప్లాన్లు మంజూరు చేసి కమర్షియల్ గా కడుతున్న అక్రమ నిర్మాణ భవన యజమానుల దగ్గర నుండి సచివాలయం ప్లానింగ్ సెక్రటరీ వీరికి రింగ్ మాస్టర్లుగా వ్యవహరించి అక్రమ నిర్మాణ దారుల నుంచి లక్షల్లో లంచాలు మింగేస్తున్నారు.వీరి అవినీతి పై ఏసీబీ దృష్టి పెట్టకపోవడం తో బరితెగేస్తూ కాసుల వేట లో ఇప్పుడు పడ్డారు.

## రహదారుల అనుకోని భారీగా అక్రమ నిర్మాణాలు...

ఇందిర నగర్,ఆదర్శ నగర్,ఓల్డ్ డైరీ ఫోరంలో జీవీఎంసీ నుండి ఎటువంటి అనుమతులు లేకుండా ఇష్టంసారం గా అదనవు అంతస్థులు కట్టేస్తున్నారు. కళ్ళ ముందు కడుతున్న చోద్యం చూస్తూ కూర్చుంటున్నారు.ఇలాంటి నిర్మాణాల పై పలుమార్లు టౌన్ ప్లానింగ్ అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకున్న దాఖలాలైతే లేవు.ప్రస్తుతం ఈ వ్యవహారం అంతా టౌన్ ప్లానింగ్ ఏసిపి కనుసన్నల్లోనే జరగడం విశేషం.

## నియమ నిబంధనలు ఉల్లంఘన...

ఇందిర నగర్,ఆదర్శ నగర్ లో అక్రమ నిర్మాణాల్లో సెట్ బ్యాక్లు,గాలి వెలుతురు సదుపాయాలు,అగ్నిమాపక నిరోధక ఏర్పాట్లు లేకుండానే భారీ భవంతులు కట్టడానికి అక్రమంగా పర్మిషన్లు ఇస్తున్నారు. భవన నిర్మాణాల దరఖాస్తులను తిరస్కరించినప్పటికి అక్రమంగానే భారీ భవంతులు నిర్మించేస్తున్నారు.ఇవన్నీ ఉన్నతాధికారులు దృష్టికి రాకుండా మేనేజ్ చేస్తున్నారు.నగరంలో జరిగిన ఇటువంటి అక్రమ భవన కట్టడాల పై గతంలో అనేకసార్లు ఏసీబీ, విజిలెన్స్ శాఖ తనిఖీలు చేసి నివేదిక ప్రభుత్వానికి ఇచ్చింది.ఇదే క్రమంలో అవినీతి నిరోధక శాఖ అధికారులు జీవీఎంసీ టౌన్ ప్లానింగ్ అధికారులను లంచాలు దిగమింగడంతో అరెస్టులు కూడా చేసారు.అయినప్పటికీ జోన్ టూ టౌన్ ప్లానింగ్ అధికారులు,సిబ్బంది పనితీరు మారడం లేదు.మళ్ళీ యధావిధిగా లక్షలాది రూపాయలు లంచాలు దిగమింగుతూ భారీ భవంతుల అక్రమ కట్టడాలకు అనధికారికంగా అనుమతులు ఇస్తున్నారు.దింతో ఎక్కడ చూసినా అక్రమ భవన కట్టడాలు పుట్టగొడుగుల్లా వెలుస్తున్నాయి జోన్ టూ అధికారులు,సిబ్బంది లంచాలు తీసుకొని చూసిచూడనట్లు గా ఉంటూ ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదు.అక్రమ భవన కట్టడాలను ప్రోత్సాహిస్తున్నారు. ఇప్పటికైనా ఈ అవినీతి అక్రమ వ్యవహారాల పై మరోసారి విజిలెన్స్,అవినీతి నిరోధక శాఖ అధికారులు దృష్టి సారించి అక్రమార్కుల పై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## చీఫ్ సిటీ ప్లానర్,అసిస్టెంట్ సిటీ ప్లానెర్ చోద్యం

మధురవాడ జీవీఎంసీ జోన్ టూ పరిధిలో టౌన్ ప్లానింగ్ శాఖ ఉందో లేదో తెలియడం లేదని ఇప్పుడు స్థానికంగా చర్చ మొదలైంది.అనధికార నిర్మాణాలు ఇష్టం వచ్చినట్లు కడుతూన్న టౌన్ ప్లానింగ్ ఏసిపి అక్రమ నిర్మాణాల తొలిగించకుండా చోద్యం చూస్తున్నారు.అదే బాటలో చీఫ్ సిటీ ప్లానెర్ కూడా పట్టించుకునే దాఖలాలు అయితే లేవు.టౌన్ ప్లానింగ్ అధికారులు విధి నిర్వహణలో అలసత్వం వహిస్తున్నారని స్థానికంగా ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది.ఇక్కడ జరుగుతున్న అవినీతి పై అవినీతి నిరోధక శాఖ దృష్టి సరిస్తే నివ్వురుగుప్పె నిజాలు వెలుగు చూస్తున్నాయని అంటున్నారు.

## ప్రజా ఆరోగ్య విభాగాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన జీవీఎంసీ కమిషనర్



**విశాఖపట్నం, జూలై 23, మేజర్ న్యూస్:** జీవీఎంసీ అన్ని విభాగాల అధికారులు, ఉద్యోగులు కార్యాలయ పనివేళల సమయానికి తప్పనిసరిగా విధులకు హాజరుకావాలని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ పేర్కొన్నారు. బుధవారం ఉదయం ఆయన జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలోని ప్రజా ఆరోగ్య విభాగాన్ని ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా జీవీఎంసీ కమిషనర్ మాట్లాడుతూ జీవీఎంసీ అన్ని విభాగాలలో పనివేళల్లో నిర్ణీత సమయానికే అధికారులు, ఉద్యోగులందరూ విధుల్లో ఉండాలని ఆదేశించారు. తదుపరి జీవీఎంసీ స్టాటిస్టికల్ ఆఫీసర్ పి.వి.డి ప్రసాదరావు చాంబర్ లో బర్త్ అండ్ డెత్ వివరాలను, నమోదు ప్రక్రియను అడిగి తెలుసుకున్నారు. నగరంలో జీవీఎంసీలో ఎన్ని హాస్పిటల్స్ నమోదు కలిగి ఉన్నాయని ఆరా తీయగా 238 హాస్పిటల్ రిజిస్ట్రేషన్ అయ్యాయని స్టాటిస్టికల్ ఆఫీసర్ తెలియజేశారు. బర్త్ అండ్ డెత్ సర్టిఫికెట్లు ప్రస్తుతం ఎన్ని పెండింగ్లో ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు.

బర్త్ అండ్ డెత్ సర్టిఫికెట్లు సంబంధిత అర్జీల మేరకు వెను వెంటనే జారీ చేసేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. నగరంలో జీవీఎంసీలో రిజిస్ట్రేషన్ అవ్వని బర్త్ అండ్ డెత్ నమోదులు జరిగే క్లినిక్ లు, ఆసుపత్రులు ఏమైనా ఉంటే సి ఆర్ ఎస్ పోర్టల్ ద్వారా నమోదు అయ్యేలా చూడాలని ఆదేశించారు. జనన, మరణ ధ్రువీకరణ పత్రాల జారీ ప్రక్రియలో నమోదు చేసే సంబంధిత అధికారులు, ఉద్యోగులు నిర్లక్ష్యం వహించకుండా నిర్ణీత సమయంలో దరఖాస్తు దారులకు జారీ చేసేలా ప్రత్యేక శ్రద్ధను కనపరచాలని ప్రధాన వైద్యాధికారి డాక్టర్ ఈ.ఎన్.వి. నరేష్ కుమార్ కు కమిషనర్ ఆదేశించారు.

## బాక్సింగ్ క్రీడాకారుడికి ఆర్థిక సహాయం చేసిన వీఎంఆర్డీఏ చైర్మన్



**విశాఖపట్నం, జూలై 23, మేజర్ న్యూస్:** జాతీయ సబ్ జూనియర్ బాక్సింగ్ పోటీలకు ఎంపికైన షేక్ ఫరీద్ కు వీఎంఆర్డీఏ చైర్మన్ ఎం వి ప్రణవ్ గోపాల్ ఆర్థిక సాయం అందజేశారు. ఆగస్టు 6 నుంచి 13 వరకు ఉత్తర ప్రదేశ్ రాష్ట్రంలో నోయిడా లో జరిగే జాతీయ స్థాయి పోటీలకు విశాఖ నుంచి ఫరీద్ ఎంపికయ్యారు. ఫరీద్ తండ్రి టీడీపీ పార్లమెంట్ మైనారిటీ సెల్ ప్రధాన కార్యదర్శిగా వ్యవహరిస్తున్నారు. పోటీలకు ఎంపికైన ఫరీద్ కి వీఎంఆర్డీఏ చైర్మన్ ప్రణవ్ గోపాల్ రూ.20 వేలు అందజేశారు. జాతీయ స్థాయిలో పతకాలు సాధించి విశాఖకు మరింత పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని ఆకాక్షించారు.

## కార్మికుల పక్షాన నిలబడేదే 'బీఎంఎస్'



**విశాఖపట్నం, జూలై 23, మేజర్ న్యూస్:** కార్మికుల పక్షాల నిలబడి, సమస్యల పరిష్కారానికి నిజాయితీగా పోరాడేది బీఎంఎస్ మాత్రమేనని 'ఇండియన్ నేవీ సివిలియన్ మజ్దూర్ సంఘ్' (ఐఎన్‌సీఎంఎస్) గౌరవాధ్యక్షుడు పైలా దేముడు నాయుడు అన్నారు. కార్మిక రంగంలో, జాతీయ వాదం విలువలతో కూడిన పోరాట పటిమను పెంపొందించే దిశగా భారతీయ మూజ్దూర్ సంఘ్ (బీఎంఎస్) కృషి చేస్తోందని కొనియాడారు. నేవల్ డాక్ యార్డ్‌లోని విజయనగర్ గేట్ ఎదుట బుధవారం బీఎంఎస్ 70వ వ్యవస్థాపక దినోత్సవాన్ని ఐఎన్‌సీఎంఎస్ నేతలు ఘనంగా నిర్వహించారు. యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు పుట్టా విద్యాసాగర్, ఎస్ రాజేష్ తదితరులు బీఎంఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు చింతాడ రమణతో కలిసి బీఎంఎస్ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికుల సంక్షేమంతో పాటు వారి న్యాయమైన హక్కుల సాధన, కార్మికుల్లో దేశభక్తిని నింపేందుకు, తాము పని చేసే పరిశ్రమల పురోభివృద్ధే పరమావధిగా బీఎంఎస్ పని చేస్తుందన్నారు. చీటికీ మాటికీ యాజమాన్యాల్ని బెదిరించి పరిశ్రమల్ని ఖాయిలా పడేలా అన్కైతిక సమ్మెకు దిగే విధానానికి బీఎంఎస్ వ్యతిరేకిస్తుందన్నారు. కార్యక్రమంలో బీఎంఎస్ సీనియర్ నాయకులు సత్యానందం, యూనియన్ నాయకులు బి.సత్య శ్రీనివాస్, కె.వెంకట్ నాయుడు, పంపా రవికుమార్, పి.సురేష్, పెదపాటి రాజు, అల్లిపల్లి నరసింహరాజు, ఆడారి రమేష్, రావత్, గొన్నా మహేష్, అశోక్ కుమార్, మళ్ల మోహనరావు, కె. వెంకటేశ్వరావు, సాహు, మెటీరియల్ ఆర్గన్కైజేషన్ నాయకులు శ్రీనుబాబు, సంపత్, శేషు రామకృష్ణ, వర్క్స్ కమిటీ సభ్యులు ముత్తిరెడ్డి శ్రీనివాస్, జగదీశ్, యోగిత, జేసీఎం ఫోర్త్ లెవల్ సభ్యులు బి. లక్ష్మణ రావు, బండారు శివ, కాసు బాబుతో పాటు అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

## రూ.100 కోట్లతో జీవీఎంసీ వార్డుల్లో అభివృద్ధి: గంటా



**విశాఖపట్నం, జూలై 23, మేజర్ న్యూస్::** నియోజకవర్గంలోని జీవీఎంసీ వార్డుల్లో రూ.100 కోట్ల విలువైన అభివృద్ధి పనులు చేపట్టనున్నట్టు భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు చెప్పారు. జీవీఎంసీ 2వ వార్డు విడదాసరి పేటలో రూ.47.15 లక్షలతో నిర్మించనున్న బీటీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2014- 19 మధ్యలో రికార్డు స్థాయిలో రూ.4,700 కోట్లతో భీమిలి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశామన్నారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో అభివృద్ధి పూర్తిగా కుంటుపడిందని పేర్కొన్నారు. అట్టడుగు స్థానానికి దిగజారిన ఆంధ్రప్రదేశ్ ను నెంబర్ వన్ గా నిలబెట్టాలనే లక్ష్యంతో చంద్రబాబు అహర్నిశలు కృషి చేస్తున్నారని, రాష్ట్రానికి రూ.9 లక్షల కోట్ల పెట్టుబడులను తెచ్చారని వివరించారు. అనంతరం విడదాసరిపేటలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఏడాది కాలంలో ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను, అభివృద్ధి కార్యక్రమాలను ఇంటింటికి వెళ్లి ప్రజలకు తెలియజేశారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేశామని చెబుతూ.. కరపత్రాలను పంపిణీ చేశారు. పెన్షన్.. తల్లికి వందనం.. ఉచిత గ్యాస్ సిలిండర్.. తదితర పథకాలు అందుతున్నాయా లేదా అనేది ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ఆరా తీశారు. అర్హులైన వారందరికీ పథకాలు అందేట్టు చూస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో జోనల్ కమిషనర్ అయ్యప్ప నాయుడు, కార్పొరేటర్ గాడు చిన్ని కుమారి లక్ష్మి, జెడ్.పి.టి.సి. గాడు వెంకటప్పడు, భీమిలి మండల పార్టీ అధ్యక్షుడు డి.ఎన్.రాజు, గాడు అప్పలనాయుడు, తమ్మిన సూరిబాబు, దండి వెంకటేష్, కొప్పల రమేష్, గొలగాని నరేంద్ర కుమార్, గరే గుర్నాథ్ తదితరులు పాల్గొన్నారు.

## భారీ వర్షాలు, వరదల పట్ల

# అప్రమత్తంగా ఉండాలి

### అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్



**పార్వతీపురం, జూలై 23, మేజర్ న్యూస్ :** అల్పపీడన ద్రోణితో జిల్లాలో భారీ వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయని, తద్వారా నీటి ప్రవాహం పెరనున్నందున పూర్తి అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా,మండల అధికారులతో క్యాంపు కార్యాలయం నుంచి కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తోటపల్లి, నాగావళి నదులలో నీటిమట్టం తగినంత స్థాయిలో ఉన్నప్పటికీ, ఈనెల 24, 25 తేదీల్లో భారీ వర్షాలు పడే అవకాశాలు ఉన్నాయని వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో నీటిమట్టం మరింత పెరగనుందని తెలిపారు. ఈ సందర్భంలో లోతట్టు, నదీ పరీవాహక ప్రాంతాల్లో టామ్ టామ్ వేయించడం, మైక్ ద్వారా ప్రచారం చేస్తూ ప్రజలను అప్రమత్తం చేయాలని అన్నారు. ముఖ్యంగా నీటి ప్రవాహం ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో ప్రజలు స్నానాలు చేయడం, బట్టలు ఉతకడం, పశువులను కడగడం, ఇసుకను త్రవ్వడం వంటి పనులు చేపట్టరాదని స్పష్టం చేశారు. పంచాయతీ కార్యదర్శి, గ్రామ రెవిన్యూ అధికారి, పోలీస్ సిబ్బంది సమన్వయం చేసుకొని హెచ్చరిక బోర్డులను ఏర్పాటుచేసి, ప్రజలను నిరంతరం అప్రమత్తం చేయాలని సూచించారు. పొలాల్లో నారుమళ్లు ప్రారంభమైన నేపథ్యంలో ఎటువంటి పంట నష్టం జరగకుండా ఇసుక బస్తాలు, మట్టి పోయడం వంటి ముందస్తు ఏర్పాట్లను చేసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. అధికారులు తీసుకున్న ముందస్తు చర్యలతో జిల్లాలో ఎటువంటి ప్రాణ, ఆస్తి, పంట నష్టాలు జరగరాదని కలెక్టర్ తేల్చిచెప్పారు.రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే తగు సూచనలు, ఆదేశాలు జారీచేసిందని, కావున ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని ఆయన అన్నారు. ఒడిషాలో భారీ వర్షాలు పట్ల అధికారులు అప్రమత్తంగా ఉండాలని, జిల్లాలో వర్షాలు కురవక పోయినప్పటికీ, నదుల్లో నీటిమట్టం పెరిగి వరదలు వచ్చే అవకాశం ఉన్నందున మరింత అప్రమత్తంగా ఉండాలని పేర్కొన్నారు. కలెక్టర్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ - 08963 293046 ఏర్పాటు చేయడం జరిగిందని, అలాగే పార్వతీపురం, పాలకొండ రెవిన్యూ డివిజనల్ కార్యాలయాలు, మండలాల్లో కంట్రోల్ రూంలు ఏర్పాటు చేసుకోవాలని ఆదేశించారు. తహాశీల్దార్లు, విఆర్ఓలు, సిబ్బంది ప్రధాన కేంద్రాలను విడిచి వెళ్ళరాదని, లోతట్టు ప్రాంత ప్రజలను అప్రమత్తం చేయడం, రాకపోకలకు ఇబ్బందులు లేకుండా ముందస్తు ప్రణాళికలను సిద్ధం చేసుకోవాలని అన్నారు. నదులు, వాగులు, వంకలు, చెరువులను ఎవరూ దాటకుండా, దిగకుండా సూచనలు చేయాలని తెలిపారు. శిథిలావస్థలో ఉన్న భవనాలలో ఎవరూ ఉండరాదని, అవసరమైన మేరకు పునరావాస కేంద్రాలకు తరలించాలని కలెక్టర్ వివరించారు. గిరి శిఖర గ్రామాల్లో పరిస్థితిని ఎప్పటికప్పుడు గమనించి, వెంటనే సురక్షిత ప్రాంతాలకు తరలించాలని, ప్రసవ సమయం దగ్గరలో ఉన్న గర్భిణీలను గర్భిణీల వసతి గృహానికి, ఆసుపత్రులకు తరలించాలని ఆయన ఆదేశించారు. ఆకస్మికంగా వరదలు వస్తే వాహనదారులు, పాదచారులు ప్రమాదాలకు గురికాకుండా పోలీసు, వాలంటీర్లు లేదా ఇతరులను ఏర్పాటు చేసి ప్రమాదాలను నివారించాలని అన్నారు. పంచాయతీరాజ్, ఇరిగేషన్ సిబ్బంది చెరువులు, ఆనకట్టలు తనిఖీ చేయాలని, 24 గం.లు సిబ్బంది అప్రమత్తం కావాలని, గేట్లు, లాకులు తనిఖీ చేసి సక్రమంగా పనిచేసేటట్లు చూడాలని, అవుట్ ఫ్లో సక్రమంగా ఉండేలా చూడాలని అన్నారు. వానలు కురిసేటపుడు సెల్ఫీలు తీసుకోవడం, వరదల్లో ఈత కొట్టడానికి ఎవరూ ప్రయత్నించవద్దని ఆయన కోరారు. వాతావరణ శాఖ హెచ్చరికల మేరకు ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా అన్ని చర్యలు తీసుకోవాలని, ఎటువంటి దుర్ఘటనలు,అవాంఛనీయ సంఘటనలు సంభవించరాదని కలెక్టర్ అధికారులకు స్పష్టం చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా రెవిన్యూ అధికారి కె.హేమలత, సబ్ కలెక్టర్లు, జిల్లా, మండల అధికారులు, మునిసిపల్ కమిషనర్లు, తదితరులు పాల్గొన్నారు.




## ఇంటి పన్ను బకాయి వసూళ్లు వేగవంతం చేయాలి

### డివిఎల్‌పివో నాగభూషణరావు



**గరుగుబిల్లి, జూలై 23, మేజర్ న్యూస్:** గ్రామ పంచాయతీల్లో ఇంటి పన్ను బకాయి వసూళ్లు వేగవంతం అయ్యేలా గ్రామ పంచాయతీ కార్య దర్శులు తగు చర్యలు చేపట్టాల్సి ఉందని పార్వతీపురం మన్యం జిల్లా డివిజనల్ పంచాయతీ అధికారి ఎం నాగభూషణరావు అన్నారు.మండ ల పరిషత్ అభివృద్ధి కార్యాలయం లో బుధవారం గ్రామపంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వ హించారు.ఈసందర్భంగా డి ఎల్ పి వో నాగభూషణరావు మాట్లాడుతూ గ్రామపంచాయతీలు వారిగా ఇంటి పన్ను బకాయిలు వసూళ్లకు సంబం ధించి లక్ష్యాలను నిర్దేశించడం జరిగిం దని ఈమేరకు నిర్దేశించిన లక్ష్యాల ను అధిగమించేందుకు గ్రామ పంచా యతీ కార్యదర్శులు తగు చర్యలు చేపట్టాల్సి ఉందని పేర్కొన్నారు. అదేవిధంగా ఆయా గ్రామ పంచాయ తీలలో గతంలో వసూలు చేసిన ఇంటి పన్ను బకాయిలు దాదాపు మూడు లక్షల 71 వేల రూపాయలు ప్రభుత్వానికి జమ చేయాల్సి ఉందని అయినప్పటికీ నేటి వరకు వసూలు చేసిన ఇంటి పన్ను బకాయిలు జమ చేయలేదని తక్షణమే సంబంధిత గ్రామ పంచాయతీ కార్యదర్శులు వసూలు చేసిన ఇంటి పన్ను బకా యిలు ప్రభుత్వానికి జమ చేయాల్సి ఉందని ఆయా గ్రామపంచాయతీ కార్యదర్శులకు దిశ నిర్దేశం చేశారు. అదే విధముగా గ్రామ పంచాయతీ ల్లోని ఎంపిక చేసిన గ్రామాల్లో స్వమి త్ర ద్వారా ప్రజల ఆస్తుల విలువలను గుర్తించడం జరుగుతుందని పేర్కొ న్నారు.ఈకార్యక్రమమును ప్రభు త్వం నిర్దేశించిన సమయంలోగా పూర్తి చేయాల్సి ఉందని డి ఎల్ పి వో నాగభూషణరావు వెల్లడించారు. ఈసమావేశంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి పైడితల్లి , మండల ఈ ఓ పి ఆర్ డి ఎల్ గోపాలరావు,గ్రామ పంచాయతీ కార్యదర్శులు తిరుపతి భాస్కర రావు, సూరు శ్రీనివాసరావు, బంటు అప్పారావు, రంభ శశి భూషణరావు, నీరస రవికుమార్, బొంతల వైకుంఠ రావు, అడ్డూరి లలితకుమారి, మరిశర్ల భార్గవ్, తదితరులు పాల్గొన్నారు.

## పుష్పశ్రీవాణి పరామర్శ



**కురుపాం, జూలై 23, మేజర్ న్యూస్:** కురుపాం నియోజకవర్గ మండలల జరడ జి శివడ కురుపాం గ్రామంలో ఇటీవల మరణించిన కుటుంబాలను మాజీ ఎమ్మెల్యే పాముల పుష్పశ్రీవాణి పరామర్శించారు అనంతరం మరణించిన కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి ఓదార్చారు ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే తో పాటు ఎంపీపీ పద్మావతి మండల కన్వీనర్ జడ్పిటిసిలు సర్పంచ్ ఎంపీటీసీలు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు .

## కృష్ణారాయపురంలో ఆయుర్వేద వైద్య శిబిరం



**సీతానగరం, జూలై 23, మేజర్ న్యూస్:** మండలంలో బూర్జ ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల పరిధిలో వైద్యాధికారి డాక్టర్ టి హేమాక్షి ఆధ్వర్యంలో కృష్ణారాయపురం గ్రామంలో ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. ముందుగా ఆరోగ్య తనిఖీలు నిర్వహించి సీజనల్ వ్యాధులకు సంబంధించిన మందులు అందజేయడం తో పాటు జ్వరాలు ,వాతవ్యాధులు, ఊపిరితిత్తుల సంబంధించిన దగ్గు ఆయాసం పడిసం , జీర్ణ సంబంధ వ్యాధులు, చర్మ రోగాలు, మధుమేహం సంబంధించిన వాటికి ఉచితంగా మందులు ఇవ్వడం జరిగింది. దాన్య పంచక కషాయం, వెట్టుమారాన్, గుడుచి, చిత్రక హరితకి, ద్రాక్ష కషాయం, వసవా లేహ మందులు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గుణుపూర్ అన్నం నాయుడు,బూర్జ ఆయుర్వేదిక్ స్టాఫ్ పద్మ, పైడితల్లి పాల్గొన్నారు.

## యుద్ధ ప్రాతిపదికన పారిశుద్ధ్య పనులు



**మక్కువ , జూలై 23, (మేజర్ న్యూస్) :** పార్వతీపురం మన్యం జిల్లా , మక్కువ మేజర్ పంచాయతీలో పారిశుద్ధ్య పనులు యుద్ధ ప్రాతిపదికన చేపడుతున్నారు. గ్రామ సర్పంచ్ వంటి ఆదిలక్ష్మి సూచనల మేరకు పంచాయతీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ బెహారా రామారావు పర్యవేక్షణలో పారిశు ద్ధ్య పనులు యంత్రాల సహాయంతో యుద్ధ ప్రాతిపదికన జరుగుతున్నాయి. మండల కేంద్రంలో గల అన్ని వీధుల్లో పేరుకుపోయిన చెత్తను జెసిబి సహాయంతో తీసి ట్రాక్టర్ తో బయటకు తరలిస్తున్నారు. మక్కువ మేజర్ గ్రామపంచాయతీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ గా బెహరా రామారావు బాధ్యతలు చేపట్టిన తర్వాత పంచాయితీ పరిధిలో పారిశుద్ధ్య పనులతో పాటు , వీధి దీపాలు ఏర్పాటు చేయడం నిరంతర ప్రక్రియగా చేపడుతున్నారు. పురి ప్రజలకు తాగునీటి సరఫరా చేయడంలో గ్రామపంచాయతీ ప్రత్యేక దృష్టి సాగించడం జరుగుతుంది. బుధవారం నాడు చేపట్టిన పారిశుద్ధ్య పనుల్లో భాగంగా రోడ్లకు ఇరువైపులా ఉన్న పెంట కుప్పలతో పాటు పేరుకుపోయిన పారిశుద్ధ్యన్ని తరలించారు. ఈవో చేపడుతున్న మక్కువ మేజర్ గ్రామపంచాయతీ పారిశుద్ధ్య పనులపై గ్రామ ప్రజలతో పాటు అధికారులు ప్రశంసిస్తున్నారు.




కావలెను

ప్రముఖ తెలుగు దినపత్రిక సూర్య లో రిపోర్టర్లుగా ఈ క్రింది సెంటర్‌లలో పనిచేయుటకు కావలెను.

1. గజపతినగరం 2. రాజాం
3. భోగాపురం 4. విజయనగరం రూరల్
5. గంట్యాడ 6. సంతకవిటి

అనుభవం, ఆసక్తి గల వారు ఈ క్రింది ఫోన్ నెంబర్‌లో సంప్రదించగలరు

9110383594

## పెండింగ్‌లో ఉన్న ఉపాధి బకాయిలను వెంటనే చెల్లించాలి




**మక్కువ, జూలై 23, మేజర్ న్యూస్:** గత కొంతకాలంగా పెండింగ్ లో ఉన్న ఉపాధివేతన దారుల బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ బుధవారం నాడు ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం బుధవారం నాడు మండల కేంద్రమైన మొక్కలు ధర్నా నిర్వహించారు. రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ధర్నా నిర్వహించి అక్కడ నుండి ర్యాలీగా ఎంపీడీవో కార్యాలయానికి వెళ్లారు. ఎంపీడీవో కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ విజయ కుమార్ కి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా రైతు కూలీ సంఘం జిల్లా అధ్యక్షులు పూయక ముత్యాలు మాట్లాడుతూ.. నిరుపేద కూలీల జీవన ప్రమాణాలు మెరుగుపరిచేందుకు కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని సక్రమంగా అమలు పరచడం లేదని ఆయన ఆరోపించారు. పనులు చేసిన వేతదారులకు ఎనిమిది వారాలకు సంబంధించి బిల్లులు చెల్లించలేదని ఆరోపించారు. పనులు చేసిన వారానికి బిల్లులు చెల్లించాల్సి ఉన్నప్పటికీ ఇంతవరకు బిల్లులు చెల్లించలేదని ఆయన విమర్శించారు. వంద రోజులు పని కల్పిస్తామని ప్రకటిస్తున్న ప్రభుత్వం కనీసం 50 రోజుల పని దినాలు కూడా చూపించడం లేదన్నారు. కరువు పీడిత ప్రాంతాలకు, గిరిజన ప్రాంతాలకు 200 రోజులు పనులు కల్పించాలని అనేక సంవత్సరాల నుంచి ఆందోళన చేస్తున్న ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. దేశంలో పేదరికం రోజు రోజుకు పెరుగుతుందని పాలకులే ప్రకటిస్తున్నారు. అయినప్పటికీ ఏటా ఉపాధి హామీ పథకానికి కేంద్ర బడ్జెట్లో నిధులు తగ్గించడం బావ్యం కాదని ఆయన విమర్శించారు. ఉపాధి హామీ పథకంలో సాగుకు యోగ్యంగా ఉండే పోడు భూములు, డి పట్టా , బంజరు భూములతో పాటు చెరువులలో పూడికతీత, పంట కాలువల్లో పూడికతీత పనులు చేపట్టాలని డిమాండ్ చేస్తున్నారు. ఎన్ ఆర్ జి ఎస్ నిధులను ఉపాధి కూలీల కోసం మాత్రమే ఖర్చు చేయాలన్నారు. కానీ సిసి రోడ్లకు, ప్రాజెక్ట్ పనులకు ఉపాధి నిధులు దారిమళ్లిస్తూ ఉపాధి కూలి పని దినాలు తగ్గిస్తున్నారని ఆరోపించారు. ఉపాధి వేతన్దారులు చెల్లించాల్సిన బకాయిలను తక్షణమే చెల్లించకపోతే ఆందోళన మరింత ఉధృతం చేస్తామని ఈ సందర్భంగా రైతు కూలీ సంఘం జిల్లా అధ్యక్షులు ఊయక ముత్యాలు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు ఆసిరి , ప్రసాదరావుతోపాటు అధిక సంఖ్యలో గిరిజనులు పాల్గొని ఎర్రజెండాలతో ఆందోళన చేపట్టారు.

## పీ-4 కార్యాచరణపై సమీక్ష సమావేశం



**సీతానగరం, జూలై 23,మేజర్ న్యూస్:** పేదరికం లేని సమాజమే ప్రభుత్వ లక్ష్యమని మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎం ఎల్ ఎన్ ప్రసాద్ అన్నా రు.మండల పరిధిలోని సూరంపేట. గుచ్చిమి. జోగంపేట గ్రామ సచివాలయంలో పి 4 కార్యాచరణపై ప్రజా ప్రతినిధులు, అధికారులతో సమా వేశం నిర్వహించారు.ఈసందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ పేదరికం పూర్తిగా తొలగించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు వెళు తుందన్నారు.మార్గదర్శుల సహా య సహకారాలతో బంగారు కుటుం బాలను పైకి తీసుకురావడానికి కార్యాచరణ ప్రణాళికలు తయారు చేయడం జరుగుతుందన్నారు. ఆర్థికంగానే కాకుండా విద్య, వైద్యం, తదితర మౌలిక సదుపాయాల అభి వృద్ధికి బంగారు కుటుంబాలకు తోడ్పాటు అందించేందుకు మార్గ దర్శులు తోడ్పాటు అందిస్తారని వెల్లడించారు.ఈ సమావేశంలో ఈవోపీఆర్డి వర్మ. ఆయా గ్రామాల కార్యదర్శిలు పిల్లి మురళి. లావణ్య తో పాటు పలువురు ప్రజా ప్రతినిధులు . గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వంతోనే సుపరిపాలన సాధ్యం



**గరుగుబిల్లి, జూలై 23, మేజర్ న్యూస్:** కూటమి ప్రభుత్వంతోనే సుపరిపాలన సాధ్యమని అదే విధంగా ఏడాది పాలనలో రాష్ట్ర అభివృద్ధి ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేయడం జరిగిందని కురుపాం వ్యవసాయ మార్కెట్ కమిటీ సభ్యు లు అంబటి రామకృష్ణ అన్నారు. మండల పరిధిలోని సంతోషపురం పంచాయతీ పిట్టలమెట్ట గ్రామంలో కూటమి ప్రభుత్వ ఏడాది పాలన విజయాలపై బుధవారం సుపరి పాల నలో తొలి అడుగు కార్య క్రమంలో భాగంగా ప్రభుత్వ పథకాలపై ఇంటింటి ప్రచారం నిర్వహించారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్య క్రమంలో భాగంగా సోమవారం ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వం అమలు చేసిన పథకాల గురించి వివరించారు.ఇంటింటి ప్రచార కార్య క్రమం అనంతరం ఏ ఎం సి డైరెక్టర్ అంబటి రామక్రిష్ణ మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతోనే అభివృద్ధి సాధ్యమ న్నా రు.ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సంవత్సర పాలనపై ప్రజల నుంచి మంచి స్పందన వస్తోందని,అదే విధంగా రాబోయే రోజుల్లో ఎన్నో అభివృద్ధి కార్యక్ర మాలు చేపట్టి ఈరాష్ట్రాన్ని ముందు కు తీసుకు వెళ్తారని ఆశా భావం వ్యక్తం చేశారు.కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది కాలం పూర్తి చేసు కున్న సందర్భంగా ఈసంవత్సరంలో ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు సూపర్ సిక్స్ లో సంక్షేమ పథకాల అమలు తీరుపై ప్రజల యొక్క సంతృప్తి స్థాయిని ఇంటింటికి వెళ్లి అడిగి తెలుసు కోవ డం జరుగుతుందన్నారు.అదే విధంగా రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్ర బాబునాయుడు ఆలోచనలతో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ల చొరవతో కూటమి ప్రభుత్వం అభివృద్ధి పథంలో నడుస్తుందని రామక్రిష్ణ పేర్కొన్నారు.ఈకార్యక్ర మంలో తెలుగుదేశం పార్టీ నాయ కులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం తొలి అడుగు ప్రచారంలో ముందంజ



**పాచిపెంట,జూలై 23, మేజర్ న్యూస్ :** సుపరిపాలన తొలి అడు గులో భాగంగా పాచి పెంట మండల తెలుగు దేశం పార్టీ నాయకులు ప్రచారం లో దూసుకు పోతున్నారు. కూటమి ప్రభుత్వంతోనే సుపరిపాలన సాధ్యమని, ఏడాది పాలనలో ఇచ్చిన హామీలు నెరవేర్చే దిశగా ప్రభుత్వం పరుగులు తీస్తోందని పాచిపెంట తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు గూడెపు యుగంధర్ అన్నారు.బుధవారం నాడు పాచి పెంట మండలం పెద్దవలస, పద్మాపురం పంచాయతీ గ్రామాల్లో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం లో భాగంగా ఇంటింటికి ఏడాదిలో జరిగిన అభివృద్ధి పథకాలను ప్రజలకు వివరించారు. సుపరిపాలనే ప్రభుత్వ లక్ష్యమని ఆ దిశగా కూటమి ప్రభుత్వం ముందుకు నడుస్తోందని ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు మీకు అందుతున్నాయా..లేదా అని అక్కడ ఉన్న ప్రజలను ప్రశ్నించారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెల్లే బాధ్యత మనందరిపై ఉందని కార్యక్రమానికి హాజరైన పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులకు కోరారు. గత ప్రభుత్వం హయాంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమం మన ప్రభుత్వంలో జరిగిన సంక్షేమం,అభివృద్ధి గురించి తేడా అడిగి తెలుసుకున్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం నుంచి సంక్షేమ పథకాలు తప్పనిసరిగా అందుతాయని ఆయన ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. సాలూరు మార్కెట్ కమిటీ చైర్మన్ ముఖి సూర్యనారాయణ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో అభివృద్ధి లేదని తెలుగుదేశం ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమం రెండు కళ్ళుగా భావించి సమపాలల్లో పరిపాలన అందిస్తున్నామని మీరంతా సహకరించాలని కోరారు. మండలం యూత్ అధ్యక్షులు చల్లా కనకరావుమాట్లాడుతూ రాబోయే స్థానిక ఎన్నికలకు మనమంతా సిద్ధం కావాలని పార్టీకి ఘన విజయం అందించాలని కోరారు. ఈ కార్యక్రమానికి పార్టీ ఉపాధ్యక్షులు కొత్తల పోలినాయుడు, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి మతల బలరాము, మోసూరు 3 మాన్ కమిటీ చైర్మన్ పి సింహాచలం,ఏ ఎం సి డైరెక్టర్ పి నర్సింగరావు,ఎం మజ్జా రావు హాజరయ్యారు.

## ఓపెన్ స్కూల్ పరీక్ష కేంద్రం మంజూరు



**సీతానగరం, జూలై 23, మేజర్ న్యూస్:** మండలంలోని సీతానగరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 10వ తరగతి . ఇంటర్మీడియట్ ఓపెన్ స్కూల్ పరీక్షా కేంద్రం ప్రభుత్వ ఓపెన్ పరీక్ష కేంద్రంగా మంజూరైనట్లు ఎంఈఓ జి సూర్యదేవుడు తెలిపారు బుధవారం స్థానిక ఎం ఆర్ సి లో మండల స్థాయి అధికారులతో గోడపత్రిక విడుదల చేశారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చదువు మధ్యలో మానేశాన వాళ్ళకి చదువుకునేందుకు ప్రభుత్వం అవకాశం కల్పించిందని ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు ఈ కార్యక్రమంలో వెలుగు ఏపీఎం భారతి. జూనియర్ కళాశాల లెక్చరర్ డి రామకృష్ణ. అంగన్వాడి సూపర్వైజర్ కళావతి. వెల్ఫేర్ అసిస్టెంట్ సుమతి. వెలుగు సిసి అప్పలనాయుడు తోపాటు పలువురు పాల్గొన్నారు పాల్గొన్నారు

## భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును పునఃప్రారంభించాలి



**పార్వతీపురం, జూలై 23 , మేజర్ న్యూస్ :** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును పునః ప్రారంభిస్తామని, పెండింగ్ క్లెయిమ్ లు పరిష్కారం చేస్తామని ఎన్నికల సమయంలో హామీ ఇచ్చి మరిచారని పార్వతీపురం మన్యం జిల్లా ఎఐటియుసి ప్రధాన కార్యదర్శి ఆర్వీఎస్ కుమార్ అన్నారు. ఈసందర్భంగా పార్వతీపురం ఎఐటియుసి జిల్లా కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ఇటీవల సంక్షేమ బోర్డుకు చైర్మన్ ను కూడా నియమించి యున్నారని అయితే క్లెయిమ్ ల పరిష్కార ప్రక్రియ ఇంకా ప్రారంభం కాలేదని వెంటనే సంక్షేమ బోర్డుకు పాలక మండలిని ఏర్పాటు చేసి, బోర్డు పూర్తి స్థాయిలో పనిచేసేటట్లు చూడాలని, పెండింగ్లో ఉన్న క్లెయిమ్ లను పరిష్కరించాలని కోరారు. బోర్డుకు తగు యంత్రాంగం సమకూర్చి పటిష్టం చేయాలని, కార్మికులను సభ్యులుగా నమోదు చేయాలన్నారు. ఈ విషయమై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు లేఖను పంపిస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఆయనతోపాటు ఎఐటియుసి జిల్లా అధ్యక్షులు సింహాద్రి దుర్గారావు పాల్గొన్నారు

## నవోదయ రెండవ జాబితాలో సరస్వతి విద్యానికేతన్ విద్యార్థిని ఎంపిక



**గుమ్మలక్ష్మీపురం, జూలై 23 (మేజర్ న్యూస్):** జవహర్ నవోదయ పరీక్షల్లో రెండవ జాబితాలో గుమ్మలక్ష్మీపురం మండల కేంద్రంలో ఉన్న శ్రీ సరస్వతి విద్యానికేతన్ లో చదువుతున్న శాలిని పండ ఎంపిక అయినట్లు కరస్పాండెంట్ బుడంకాయల విమల తెలిపారు. శాలిని పండ ఓసి కులానికి చెందిన విద్యార్థిని అయినప్పటికీ పరీక్షల్లో మంచి ప్రతిభ కనబరిచి సుమారు 90 మార్కులు సంపాదించుకున్న నేపథ్యంలో రెండో విడతలో సీటు సంపాదించుకుందని అన్నారు. ఈ మేరకు సరస్వతీ విద్యానికేతన్ ప్రధానోపాధ్యాయులు జి.మురళి మోహన్, ఉపాధ్యాయులు, శాలిని పండ తల్లిదండ్రులు సంధ్యారాణి పండ, సంతోష్ కుమార్ పండా లు శాలిని పండాకు అభినందనలు తెలిపారు.

# పేద ప్రజల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం

## ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి



**గుమ్మలక్ష్మీపురం, జూలై 23 (మేజర్ న్యూస్):** పేద ప్రజల సంక్షేమమే కూటమి ప్రభుత్వం ముఖ్య ఉద్దేశమని కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి అన్నారు. గుమ్మ లక్ష్మీపురం మండలంలో గోయ్యిపాక పంచాయతీలో రసాబడి, టంకు, కిత్తలాంబ గ్రామాల్లో బుధవారం మండల పార్టీ అధ్యక్షులు అడ్డాకుల నరేష్ ఆధ్వ ర్యంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె పార్టీ శ్రేణులతో కలిసి ఇంటింటికి తిరిగి సుపరిపాలనలో తొలి అడుగు కరపత్రాలు పంచుతూ ఏడాదిలో కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రజలకు వివరించారు. వైసిపి ఐదేళ్ల పాలనలో జరగని అభివృద్ధి, సంక్షేమం కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలోనే చేశామని, ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం సూపర్ సిక్స్ హామీలన్నీ అమలు చేస్తున్నాం. పింఛన్ రూ. 1000 పెంచడానికి జగన్మోహన్ రెడ్డికి ఐదేళ్లు పడితే చంద్రబాబునాయుడు అధికారంలోకి రాగానే ఒక్క సంతకంతో పింఛను రూ.4000 వేలకు పెంచారన్నారు.ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉన్నా తల్లికి వందనం ఇచ్చామని, మహిళలకు ఉచితంగా ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఇస్తున్నామనీ, ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించబోతున్నామన్నారూ. ఈ నెలలోనే రైతులకు అన్నదాత సుఖీభవ కూడా అందజేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ చైర్పర్సన్ కద్రక కళావతి, సర్పంచ్ కేరంగి లక్ష్మీ, నాయకులు పాడి సుదర్శన్ రావు, భారతమ్మ, సింహాచలం, లక్ష్మణరావు, దాసు, ధర్మరావు, కోటి, వెంకటరావు, కృష్ణ, రంజిత్, బుజ్జేశ్వరరావు, పురుషోత్తం, సీతారాం, అనిబాబు, అనిల్, ప్రసాదరావు, సుందర్ రావు, రమేష్, శరత్ కుమార్, ప్రభాకర్ రావు, సామూర్తి, బూత్ కన్వీనర్ అనీష్, రాజేష్, పెంటయ్య, కామేష్, శ్రీను, కూటమి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# బాబు షూరిటీ మోసం గ్యారంటీపై వైకాపా నాయకులు విస్తృత ప్రచారం



**గరుగుబిల్లి, జూలై 23, మేజర్ న్యూస్:** రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మరియు మాజీ ముఖ్యమంత్రి వర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన పిలుపు మేరకు మండల పరిధిలోని కొత్తపల్లి, రావుపల్లి, పెద్దూరు, గరుగుబిల్లి గ్రామాల్లో బుధవారం మండల వైఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కేతిరెడ్డి ఆధ్వర్యంలో బాబు షూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా ప్రచారం నిర్వహిం చారు. ఈసంద ర్భంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కేతిరెడ్డి అచ్యుతరావు రావుతోపాటు గరుగుబిల్లి సర్పంచ్ కలిశెట్టి ఇందుమతి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తెర్లి ఎల్లమునాయుడు, ముదిలి గౌరు నాయుడు, అంబటి గౌరునాయుడు, అక్కేన వెంకటనాయుడు, దాసరి మాధవరావు, బొబ్బిలి వెంకట దామోదరరావు, ముగిది సింహా చలంనాయుడు, నెల్లి శ్రీనివాసరావు, మర్రాపు శ్రీనివాసరావు,చందక వెంకటేష్, గొంగాడ తిరుపతిరావు, మర్రాపు కృష్ణ, తదితరులు ఇంటిం టికి వెళ్లి కూటమి ప్రభుత్వం 14 నెలల పాలనలో సూపర్ సిక్స్ హామీలు అందాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు.అదే విధంగా ప్రజల పక్షాన నిలిచి కూటమి ప్రభు త్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను అమలు చేసేందుకు ప్రభుత్వం దృష్టికి తీసు కెళ్లే బాధ్యత ప్రతిపక్షంగా వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తీసుకోవడం జరిగిందని మండల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అచ్యుతరావు పేర్కొ న్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నా రు.

# ప్రకృతి వ్యవసాయ పద్ధతులతో సాగుతో ఖర్చు ఆదా



**గరుగుబిల్లి ,జూలై 23, మేజర్ న్యూస్:** ప్రకృతి వ్యవసాయ పద్ధతు లతో రైతులు పంటలు పండిస్తే సాగు ఖర్చు ఆదా అవుతుందని మండల వ్యవసాయ శాఖ అధికారి టి జోత్స్న అన్నారు.మండల పరిధిలోని రాయిందొరవలస, వల్లరిగుడబ గ్రామాల్లో బుధవారం పొలం పిలు స్తోంది కార్యక్రమంను మండల వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈసందర్భంగా ప్రస్తుత ఖరీఫ్ సీజన్ కు సంబంధించి వరి ఉభాలు చేపడుతున్న రైతులకు తగు సూచనలు సలహాలను అంద జేశారు.అనంతరం జరిగిన సమావే శంలో ఏవో జోత్స్న మాట్లాడుతూ ప్రస్తుత ఖరీఫ్ సీజన్ కు సంబంధించి రైతులకు అవసరమైన ఎరువులను పంపిణీ చేయడం జరుగుతుందన్నా రు. అదే విధంగా వ్యవసాయ శాఖ అధికారుల సూచనలు సలహాలు మేరకు రైతులు వరి ఉభాలు చేపట్టా ల్సి ఉందని వెల్లడించారు.వరి పంట లకు సంబంధించి ఆగస్టు 15వ తేదీ లోగా పంటల బీమాను చేయించు కోవలసి ఉందని పేర్కొన్నారు.అదే విధంగా ప్రస్తుత ఖరీఫ్ సీజన్ కు సంబంధించి రైతులు పొలం గట్లపై కంది పంటను వేసుకోవలసి ఉందని తెలిపారు.వరి నారుమల్లుకు సంబం ధించి తీసుకోవలసిన సస్యరక్షణ చర్యలపై రైతులకు తెలియజేశారు. కౌలు రైతులు కౌలు కార్డులను తీసుకోవాల్సి ఉందని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో రైతులు తదితరు లు పాల్గొన్నారు.

# రామ్మోహనరావు మాస్టర్‌కు ఘన సన్మానం



**గరుగుబిల్లి, జూలై 23, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని కొత్త చిలకాం గ్రామంలో ప్రముఖ ఆధ్యాత్మి కవేత్త మరియు భగవద్గీత ఉపాస కులు కంచుమోజు రామ్మోహనరావు మాస్టర్ ను గ్రామస్తులు ఘనంగా సన్మానించారు.గ్రామంలోని రామ మందిరంలో సత్సంగం కార్యక్రమము జరిగింది.ఈసత్సంగం కార్యక్రమంలో పాల్గొన్న భక్తులను ఉద్దేశించి ప్రము ఖ ఆధ్యాత్మికవేత్త మరియు భగవ ద్గీత ఉపాసకులు కంచుమోజు రామ్మోహనరావు మాస్టారు ఆధ్యా త్మిక ప్రసంగం చేశారు.ఈసందర్భం గా సత్సంగం కార్యక్రమం అనంతరం గ్రామానికి చెందిన ఏగిరెడ్డి నారాయ ణరావు, గుల్ల సూర్యనారాయణ, దాసరి శ్రీనివాసరావు, కె గోపాలము, ప్రకాష్ ,తదితరులు కంచుమోజు రామ్మోహనరావు మాస్టారుకు శాలు వ కప్పి ఘనంగా సన్మానించారు.ఈ సత్సంగం కార్యక్రమంలో పెద్ద సంఖ్య లో భక్తులు పాల్గొన్నారు.

# బొలిశెట్టి నోటిని అదుపులో పెట్టుకో: రేగాన



**పూసపాటిరేగ, జూలై 23, మేజర్ న్యూస్:** మాజీ మంత్రి, నగరి మాజీ ఎమ్మెల్యే అయిన ఆర్కే రోజాను కించపరుస్తూ అన్చిత వ్యాఖ్యలు చేసిన జనసేన ఎమ్మెల్యే బోల్లిశెట్టి పద్ధతి మార్చుకోవాలని లేకుంటే తగిన పరిణామాలు తప్పవని వైకాపా ఎస్సీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి రేగాన శ్రీనివాసరావు మండిపడ్డారు. చెప్పు తెగుతుంది అని రోజా ఏ నా కొడకల్లారా అని రోజా అన్నమాటలను ప్రచారం చేశారంటూ బొలిశెట్టి రోజాపై ప్రతి విమర్శలు చేస్తూ దుర్భాషలాడడం అనుచిత వ్యాఖ్యలు చేయడం బొలిశెట్టికి మంచిది కాదంటూ రేగాన హెచ్చరించారు. మీ జనసేన నేత అయిన ప్రస్తుత ఉపముఖ్యమంత్రి కూడా ఓ సభలో వైకాపా నా కొడకల్లారా చెప్పు తెగుద్ది అన్న మాటలకు ఏం సమాధానం చెబుతారు అంటూ పవన్ కళ్యాణ్ చేసిన వ్యాఖ్యలను గుర్తు చేస్తున్నట్లు రేగాన తెలిపారు. అదేవిధంగా నగర్ ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ కూడా ఆర్కే రోజాపై చేస్తున్న విమర్శలు చేయడం మానుకోవాలని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చేక మా మహిళా నేతను అను అనుచిత వ్యాఖ్యలు చేస్తూ ఊరుకునేది లేదని, గతంలో మీ చరిత్ర ఏమిటో తెలియనివి కాదంటూ ఈ సందర్భంగా రేగాన భాను ప్రకాష్ తీరును తప్పు పట్టారు. ఈ సమావేశంలో యర్రప్పాడు తో పాటు నాగరాజు కూడా పాల్గొన్నారు.

# జవహర్ నవోదయ రెండవ జాబితాలో తిరుమల సాయి హైస్కూల్ నుండి ముగ్గురు ఎంపిక



**గుమ్మలక్ష్మీపురం, జూలై 23, మేజర్ న్యూస్:** జవహర్ నవోదయ నిర్వహించిన పరీక్షల్లో పెద మేరంగి జంక్షన్లో ఉన్న తిరుమల సాయి హై స్కూల్ విద్యార్థులు రెండో విడతలో ముగ్గురు విద్యార్థులు ఎంపికైనట్లు పాఠశాల కరస్పాండెంట్ ఆర్.సరళ కుమారి తెలిపారు. మొదటి జాబితాలో 8 మంది, రెండవ జాబితాలో 03, మొత్తం 11. సీట్లుతో 2024-25. లో ఉత్తరాంధ్ర జిల్లాలో అగ్రస్థానం పొందినట్లు ఆమె తెలిపారు. తిరుమల సాయి హైస్కూల్ నవోదయలో ఇప్పటివరకు 136 సీట్లు సాధించినట్లు ఆమె తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు.

# వివిఎస్ ఆశయ సాధనకు పోరాడాలని పిలుపు



**సీతానగరం, జూలై 23, మేజర్ న్యూస్:** కేరళ మాజీ ముఖ్యమంత్రి వివిఎస్ అచ్యుతానందన్ మరణం ప్రజాస్వామ్యానికి, ప్రజా ఉద్యమాలకు, కమ్యూనిస్టు ఉద్యమానికి తీరని లోటు సిపిఎం మండల కమిటీ ప్రజాసంఘాల నాయకుల ఆధ్వర్యంలో జిల్లా నాయకులు రెడ్డి వేణు ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు, మండల కమిటీ సభ్యులు,సిఐటియు నాయకులు మాట్లాడుతూ అచ్చుతానందన్ గారుగత నెల గుండెపోటుతో ఒక ప్రైవేటు ఆసుపత్రిలో చేరగా ఆయన ఆరోగ్య పరిస్థితి క్షీణించడంతో సోమవారం తుది శ్వాస విడిచారు. స్వాతంత్ర ఉద్యమ పోరాటంలో కీలక పాత్ర వహించి, కేరళ అలాగే దేశవ్యాప్తంగా ప్రజా పోరాటాలు ఉద్యమించడంలో కీలక పాత్ర వహించారు. కేరళలో లెఫ్ట్ ఫ్రంట్ ఉద్యమాన్ని తీర్చిదిద్దడంలో కీలక పాత్ర వహించారు. ఈఎంఎస్ నంబూద్రి ప్రసాద్, ఏకే గోపాన్ వారసత్వాన్ని పునికి పుచ్చుకుంటూ 2006 నుంచి 2011 వరకు ఆయన కేరళకు ముఖ్యమంత్రిగా పని చేశారు అవిభక్త కమ్యూనిస్టు పార్టీలో చీలిక తర్వాత సిపిఎం స్థాపించిన వ్యక్తుల్లో అచ్యుతనందన్ ఒకరు 1923 అక్టోబర్ 20న కేరళలో వెనకబడిన ఓ నిరుపేద కుటుంబంలో జన్మించిన అచ్యుతనందన్, లెనిన్,స్టాలిన్,మావోల జీవితాలతో పాటు ప్రపంచ కమ్యూనిస్టు చరిత్రలో అనేక కీలక ఘట్టాలను చూసిన అత్యంత అరుదైన నేత కార్మిక ఉద్యమం నుంచి ప్రజానేతగా బాల్యంలో పేదరికం కారణంగా ప్రాథమిక స్థాయి లేని చదువు ఆపేసి దర్జీ దుకాణంలో కొబ్బరి పీచు ఫ్యాక్టరీలో పని చేస్తూ జీవనం సాగించిన అచ్యుతానందన్ కార్మిక ఉద్యమంలోకి అడుగుపెట్టారు 1940లో కమ్యూనిస్టు సభ్యుడిగా వచ్చారు భూస్వాముల పోరాటంలో జైలుకెల్లారు అంచులుగా ప్రజానాతగా ముఖ్యమంత్రిగా ఎదిగారు, అవినీతికి వ్యతిరేకంగా ప్రజా సమస్యల ఎజెండాగా ప్రజలే ఊపిరిగా పోరాటములు ఎన్నడు వెనుకంజ వేయలేదు, రాష్ట్రంలో భూ అక్రమ దారుల పైన ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఉక్కు పాదం మోపారు నిన్ను అవమానాలు ఎదురైన ప్రజల కోసం నీతి నిజాయితీగా నిలబడ్డారు,ఈరోజు అచ్యుతానందన్ మరణించిన ఆయన ఆశయ సాధనం కోసం ప్రతి సభ్యుడు కృషి చేయాలి అప్పుడే ఆయనకి మనం నిజమైన నివాళులు అర్పించిన వారు అవుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలోరెడ్డి ఈశ్వరరావు, జి, వెంకటరమణ, ఆర్, రాము, ప్రజాసంఘాలు నాయుకులు పాల్గొన్నారు.

## ప్రజల పక్షాన నిలిచేది వైసీపీ: జోగారావు



**సీతానగరం జూలై 23 మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైసిపి పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి శ్రీ వైయస్ జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన పిలుపు మేరకు పార్వతీపురం నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే అలజంగీ జోగారావు సారధ్యంలో మండలం, చినబోగిలి గ్రామంలో స్థానిక సర్పంచ్ కుర్మాన రాధా శ్రీనివాసరావు అధ్యక్షతన ఇంటింటికి వంచన కార్యక్రమం చేపట్టడం జరిగింది. కార్యక్రమంలో భాగంగా మాజీ ఎమ్మెల్యే జోగారావు ఇంటింటికి వెళ్లి ప్రజలను కలుపుకుని వారికి కూటమి ప్రభుత్వం 14నెలల పాలనలో సూపర్ సిక్స్ హామీలు అందాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు . మన ప్రజల పక్షాన నిలిచి, మీ తరుపున పోరాడి మీకు న్యాయం జరిగేలా చూడాలని మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి మమ్మల్ని మీ వద్దకు పంపించి మీ తరఫున పోరాడి మీకు ఈ కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేసి మీకు న్యాయం జరిగేలా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లే బాధ్యత ప్రతిపక్షంగా వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తీసుకోవడం జరిగినది అని అందుకే ఈరోజు నేను మా నాయకులు అంతా మీ ఇల్లవద్దకు రావడం జరిగినది అని ఇకనైనా చంద్రబాబు మోసాలను భవిష్యత్తులో మళ్లీ చంద్రబాబు చేతిలో మోసపోకుండా ఉండాలని ఆయన తెలిపారు. అనంతరం గ్రామంలో ప్రజల సమీక్షలో నిర్వహించిన సమావేశంలో జోగారావు మాట్లాడుతూ ఈ కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ హామీలు అమలు చేయకుండా ఇంటింటికి వంచన చేసింది అని, మోసపూరిత హామీలతో గెలిచిన అంతరం హామీల అమలు చేయకుండా ప్రజలను మభ్య పెడుతూ గత 14 నెలలుగా హామీలు అమలు చేయకుండా ప్రజలను వంచించింది అని తెలుపుతూ మీ అందరికీ కూటమి ప్రభుత్వం ఇస్తామన్నా హామీలు అమలు జరిగేంత వరకు మీ అందరి పక్షాన నిలిచి పోరాటం చేయాలని మాజీ సీఎం వైయస్ జగన్ పిలుపు ఇవ్వడం జరిగింది అని అందుకు నేడు మేమంతా మీదగ్గరకు వచ్చి మీకు జరిగిన అన్యాయం ప్రభుత్వానికి తెలిసేలా చేసి మీకు తప్పక న్యాయం చేసేంత వరకూ ఈ ప్రభుత్వంతో ఈ ప్రతిపక్షం పోరాటం చేయడం జరుగుతుంది అని తెలిపారు. మండల పార్టీ అధ్యక్షులు బొంగు చిట్టి రాజు, ఎంపీపీ బలగ రవనమ్మ, స్థానిక సర్పంచ్ కురమాన రాధ, శ్రీనివాసరావు, ఎంపీటీసీ బుజ్జి, మండల పార్టీ ఉపాధ్యక్షులు బుడితి గౌరీ నాయుడు, ఆర్వీ కిషోర్, జిల్లా పార్టీ కార్యదర్శులు బుడితి ముకుంద, బంకూరి శంకరరావు, వివిధ గ్రామాల సర్పంచ్లు అధికారి నారాయణరావు, బొన్నాడ తిరుపతిరావు, అల్లు తిరుపతిరావు, బల్ల జగన్నాధం, ఎంపీటీసీ సభ్యులు, రాష్ట్ర అనుబంధ విభాగాల కార్యదర్శులు నడిమింటి రామకృష్ణ, బి శివకుమార్, యు నియోజకవర్గ అనుబంధ విభాగాల అధ్యక్షులు ఆర్వీ, , మండల పార్టీ ప్రజా ప్రతినిదులు, నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు, పెద్దలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గిరిజనుల సాగు భూములు ఎలా స్వాధీనం చేసుకుంటారు?



**రామభద్రపురం, జూలై 23, మేజర్ న్యూస్ :** బొబ్బిలి నియోజకవర్గం కొట్టక్కి రెవెన్యూ పరిధిలో గల కాకర్లవలస గ్రామాలకు చెందిన దాదాపు 365 ఎకరాల భూములను సంబంధిత గిరిజనులకు ఎటువంటి సమాచారం ఇవ్వకుండా ఎలా లాక్కుంటారు. రాంభద్రపురం మండలం నాయకులు బలస. శ్రీను ప్రశ్నించారు. గిరిజనులకు నష్టం చేకూర్చే నిర్మాణాలను ఆపివేయాలని సిపిఎం పార్టీ డిమాండ్ చేస్తుంది. పంట పొలాలను నాశనం చేయడం ద్వారా కలిగిన నష్టానికి నష్టపరిహారం కాంట్రాక్టర్ మరియు ప్రభుత్వం చెల్లించాలి. తక్షణమే సంబంధిత ఉన్నత అధికారులు సమగ్ర దర్యాప్తు జరిపి ఎవరైతే హక్కుదారులు ఉన్నారో వారికి ఏ నష్టం జరగకుండా చూడాలని సిపిఎం పార్టీ డిమాండ్ చేస్తుంది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు ఎర్రం నాయుడు, జన్ని తవుడమ్మ, లక్ష్మణ, అప్పారావు, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు

## వైసీపీ నాయకులను పరామర్శించిన జోగారావు





**సీతానగరం జులై 23 మేజర్ న్యూస్:** మండలం చినబోగిలి గ్రామంలో పర్యటించిన మాజీ ఎమ్మెల్యే అలజింగీ జోగారావు బాబు షిరిడి మోసం గ్యారంటీ కార్యక్రమం అనంతరం గ్రామంలో వైసీపీ కార్యకర్త వరపురెడ్డి చంద్రరావు అనారోగ్య కారణంగా ఇటీవల చికిత్స పొంది ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న విషయాన్ని తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే జోగారావు స్థానిక నాయకులతో కలిసి వారి నివాసానికి వెళ్లి కార్యకర్తను పరామర్శించి జాగ్రత్తగా ఉండమని, ఏమీ కాదని మేమంతా మీకు అండగా ఉంటామని త్వరగా కోలుకోవాలని కోరుకుంటూ ఆయనకి ఆత్మస్తర్యాన్ని కల్పించడం జరిగింది. అలానే గ్రామంలో గల మరో వికలాంగ అభివృద్ధిని పరామర్శించి ఆదుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్, ఎంపీటీసీ, గ్రామ నాయకులు, మరియు మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పరామర్శలు పాల్గొన్నారు.

## అక్రమ అరెస్టులు మాని ప్రజా పాలనపై దృష్టి పెట్టాలి



**విజయనగరం టౌన్, జూలై 23, మేజర్ న్యూస్:** అక్రమ అరెస్టు లు మాని ప్రజా పాలనపై దృష్టి పెట్టాలని కూటమి ప్రభుత్వం తీరు పై వైఎస్ఆర్సీపీ జిల్లా అధ్యక్షుడిగా జడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు తీవ్రంగా స్పందించారు. బుధవారం ఉదయం క్యాంపు కార్యాలయం సిరిసహస్ర రైజింగ్ ప్యాలెస్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఏడాదికి పైగా పాలనలో కూటమి ప్రభుత్వం పై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోందని ఆయన అన్నారు. బాబు ష్యూరిటీ మోసం గ్యారంటీ పేరు తో పార్టీ చేపట్టిన కార్యక్రమాలు జిల్లాలో విజయవంతంగా జరుగుతున్నదని గ్రామస్థాయిలో ప్రజలకు కూటమి ఇచ్చిన హామీలపై అడుగుతుంటే వైసీపీ పాలనలో పలు సంక్షేమ పథకాలు అమలు చేయడం జరిగిందని , అరకొర గా సంక్షేమ పథకాలు అమలు జరుగుతున్న తీరు వివరిస్తున్నారని చెప్పారు. పించన్లు, నిరుద్యోగ భృతి, రైతు భరోసా, రైతు సమస్యల్ని పరిష్కరించడానికి తాము చేసినవిచెపుతున్నారనీ, ఇపుడు ఎవరికీ చెప్పుకోలేక లోలోపల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు అని చెప్పారు. కొత్త ఉద్యోగాలు లేవు ,సూపర్ సిక్స్ హామీలపై పూర్తి స్థాయిలో అమలు చేయాలని డిమాండ్ చేశారు. వీటినుండి ప్రజలు దృష్టి మరల్చాలని లిక్కర్ స్కాం అంటూ మా పార్టీ ఎంపీని అక్రమంగా అరెస్టు చేశారు అని పేర్కొన్నారు.ఎన్ని ఇబ్బందులు పెట్టినా ప్రజలు కోసం నిలబడి పోరాటం చేసి హామీలపై నిలదీస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నెక్కల నాయుడు బాబు, వై. యస్. ఆర్. సి. పి. పార్లమెంట్ సెక్రటరీ , కనకల రఘు రామారావు వై. యస్. ఆర్. సి. పి. అధికారప్రతినిధి, విజయనగరం నియోజకవర్గం, పీరుబండి జైహింద్ కుమార్, వై.యస్సార్.సి.పి.యస్సీ సెల్ జిల్లా ప్రెసిడెంట్ పాల్గొన్నారు

## కిత్తన్నపేటలో పొలం పిలుస్తుంది



**లక్కవరపుకోట జులై 23 మేజర్ న్యూస్:** మండలంలోని కిత్తన్నపేట గ్రామంలో బుధవారం వ్యవసాయ అధికారులు నిర్వహించిన పొలం పిలుస్తుంది కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా కొత్తవలస వ్యవసాయ సహాయ సంచాలకురాలు బాను లత పాల్గొని రైతులకు వరి నారుమడిలో చేపట్టవలసిన యాజమాన్య పద్ధతులపై అలాగే ఎద చల్లిన మడిలో తీసుకోవాల్సిన యాజమాన్య పద్ధతులపై రైతులకు వివరించారు రైతులు ప్రకృతి వ్యవసాయం చేయాలని దీని ద్వారా రైతుకు రసాయన ఎరువులు వాడే అవసరం తగ్గి పర్యావరణం రక్షించబడుతుందని ఆరోగ్యకరమైన ఆహార పంటలు దిగుబడి పెరిగి ప్రజలు అందరూ ఆరోగ్యంగా ఉంటారని కనుక రైతులందరూ ప్రకృతి వ్యవసాయం పై దృష్టి సారించాలని సూచించారు మండల వ్యవసాయ అధికారి వి హరి కృష్ణ మాట్లాడుతూ కౌలుకు భూమి సాగు చేస్తున్న రైతులకు కౌలు కార్డులు వరి పంటలు వేసిన వారు బీమా చేయించు కోవాలన్నారు ఈ నెల 15 వరకు ప్రీమియం చెల్లించే చివరి తేదీ అన్నారు ఈ కార్యక్రమం లో సర్పంచ్ దుక్క వెంకట రావు అగ్రికల్చర్ అసిస్టెంట్ లు పాల్గొన్నారు

## గ్రామాల్లో గంజాయి వినియోగంపై దృష్టిసారించాలి



**నెల్లిమర్ల, జూలై 23, మేజర్ న్యూస్:** గ్రామాల్లో గంజాయి వినియోగం, రవాణాపై దృష్టిసారించాలని ఎస్ఐ బి గణేష్ సూచించారు. నెల్లిమర్లలో మహిళ సంరక్షణ పోలీసులతో బుధవారం సమావేశం నిర్వహించారు. గ్రామాల్లో యువత గంజాయి బారిన పడకుండా కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉందని చెప్పారు. గ్రామాలలో గంజాయి రవాణా, వినియోగంపై ఎప్పటికప్పుడు సమాచారం ఇవ్వాలన్నారు. యువత గంజాయికి బానిస కాకుండా వారికి కౌన్సిలింగ్, అవగాహన సదస్సులు నిర్వహించాలని చెప్పారు. వర్షాకాలం దృష్ట్యా పొలాలు గట్లు వద్ద తగాదాలవుతాయని వాటిపై దృష్టిసారించి ఎప్పటికప్పుడు సమాచారం ఇవ్వాలని కోరారు.

## పలువురు జనసేనలో చేరిక



**పూసపాటిరేగ, జూలై 23, మేజర్ న్యూస్:** మండలంలోని గుంపం పంచాయితీ శివారు గ్రామీణ తత్తడం గ్రామానికి చెందిన పలు కుటుంబాలు వైకాపాను వీడి జనసేన పార్టీలో ఎమ్మెల్యే లోకం నాగ మాధవి సమక్షంలో బుధవారం చేయరారు. భోగాపురం లోని ముంగేరు లో జనసేన పార్టీ ప్రధాన కార్యాలయంలో ఎమ్మెల్యే లోకం నాగ మాధవి సమక్షంలో వీరంతా చేరారు. పార్టీలో చేరిన వారికి ఎమ్మెల్యే మాధవి సాదరంగా ఆహ్వానించి వారందరికీ పార్టీ కండువాలను కప్పారు. పవన్ కళ్యాణ్ పార్టీ సిద్ధాంతాలు, రాష్ట్ర అభివృద్ధితోపాటు గ్రామాల మౌలిక సదుపాయాలకు పవన్ కళ్యాణ్ అందిస్తున్న చిత్తశుద్ధికి మెచ్చే పలువురు వైకాపాను జనసేన పార్టీలో చేరుతున్నట్లు ఎమ్మెల్యే లోకం నాగ మాధవి ఈ సందర్భంగా పేర్కొన్నారు.

# ఆర్టీసీలో హెవీ వెహికల్ డ్రైవింగ్ శిక్షణకు దరఖాస్తు ఆహ్వానం




**విజయనగరం టౌన్, జూలై 23, మేజర్ న్యూస్:** విజయనగరం ఏపీఎస్ ఆర్టీసీ నందు మరో వారం రోజుల్లో ప్రారంభం కానున్న హెవీ వెహికల్ డ్రైవింగ్ శిక్షణకు సంబంధించిన 23వ బ్యాచ్ నందు చేరుటకు ఆసక్తి కలిగిన అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరడమైనదని డిపో మేనేజర్ శ్రీనివాసరావు బుధవారం పత్రికా ప్రకటనలో తెలిపారు. లైట్ వెహికల్ లైసెన్స్ కలిగి ఒక సంవత్సరం అనుభవం ఉన్న 21 సం. నిండిన వారు ఈ హెవీ వెహికల్ డ్రైవింగ్ ట్రైనింగ్ కు అర్హులు. మొత్తము శిక్షణ 40 రోజుల పాటు వుంటుందన్నారు. కావున ఆసక్తి గల అభ్యర్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకుని ఉపాధి అవకాశాలు మెరుగుపరచు కావాలని అన్నారు. మరిన్ని వివరాలకు 7382924030, 9866649336 నెంబర్లను సంప్రదించాలని సూచించారు.

# ఆండాళ్ తిరు నక్షత్ర మహోత్సవం కరపత్రం విడుదల



**విజయనగరం టౌన్ , జూలై 23, మేజర్ న్యూస్:** శ్రావణ శుద్ధ దశమి సోమవారం గోదాదేవి తిరునక్షత్రం సందర్భంగా జరగబోయే విశేష కుంకుమ పూజలు ఆహ్వాన పత్రికలు నిర్వాహకులు విడుదల చేశారు. బుధవారం మిత్రమండలి సభ్యుల కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో గోదాదేవి విశేష కుంకుమ పూజలు గురించి నిర్వాహకుడు బొడ్డు వెంకటేశ్వర ప్రసాద్(పండు) మాట్లాడుతూ జూలై 28న శ్రీ మన్నార్ రాజగోపాలస్వామి దేవాలయం వద్ద ఉదయం 9 గంటల నుండి ప్రత్యేక అభిషేకాలు జరుగుతాయని చెప్పారు. పూజాద్రవ్యాలు ఉచితంగా దేవాలయం కార్యనిర్వాహణాధికారి అందజేస్తారని అన్నారు. ఈ కార్యక్రమానికి దాతలుగా మంచుకొండ ఆళ్వార్ కుటుంబ సభ్యులు వ్యవహారిస్తుండగా, మిత్రమండలి సభ్యులు పర్యవేక్షణ చేస్తున్నట్లు బొడ్డు పండు తెలిపారు. ఈ కార్యక్రమంలో నారాయణం లక్ష్మణరావు, గోపాల్, మంగరాజు, కోటి, జగదీశ్, కుమార్ బాబు పాల్గొన్నారు.

# పేరిపిలో ఇంటింటికి కూటమి పాలన



**చీపురుపల్లి జూలై 23 మేజర్ న్యూస్:** మండలంలోని పేరిపి పంచాయతీ కెల్ల పాలెంలో సుపరిపాలనలో తొలిఅడుగు ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమం బుధవారం జరిగింది. ఈ సందర్భంగా శాసన సభ్యులు కిమిడి కళా వెంకటరావు, స్థానిక నాయకులు ఇంటింటికి వెళ్లి టీడీపీ కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో అందించిన సంక్షేమ పథకాలు, చేపట్టిన అభివృద్ధి పనులను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే గద్దె బాబురావు, టీడీపీ నాయకులు కె త్రిమూర్తుల రాజు, రామచంద్రుడు, వి శ్రీరాముల నాయుడు, అప్పారావు, సన్యాసప్పల నాయుడు తదితరులు పాల్గొన్నారు.

### మోసకారి కూటమి ప్రభుత్వాన్ని

# ప్రజలంతా నిలదీయాలి

### వైకాపా నెల్లిమర్ల నియోజకవర్గం ఇంచార్జ్ బడ్డుకొండ



**పూసపాటిరేగ, జూలై 23, మేజర్ న్యూస్:** ప్రజలను మోసం చేసే అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వాన్ని ఆ కూటమికి చెందిన నాయకులు గ్రామాల్లోకి వస్తే ప్రభుత్వ పథకాలపై నిలదీయాలని మాజీ ఎమ్మెల్యే, వైకాపా నెల్లిమర్ల నియోజకవర్గం ఇంచార్జ్ బడ్డుకొండ అప్పలనాయుడు ప్రజలకు పిలుపునిచ్చారు. వైకాపా అధిష్టానం ఆదేశాల మేరకు మాజీ ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు పూసపాటిరేగ మండలంలోని పేరాపురం, వెంపడం, గుంపాం, పతివాడ, కొల్లాయి వలస, పసుపం, ఇరుకొండ పంచాయితీలలో బాబు షూరిటీ మోసం గ్యారెంటీ విస్తృత ప్రచార కార్యక్రమం బుధవారం జరిగింది. విస్తృత ప్రచార కార్యక్రమంలో ప్రజలను ఉద్దేశించి బడ్డుకొండ మాట్లాడుతూ అబద్ధాలు ఆడి మోసాలతో అధికారం చేపట్టడం చంద్రబాబు నాయుడును మించిన నేత ప్రపంచంలోనే ఉండరంటూ బడ్డు కొండ తీవ్రంగా విమర్శించారు. పక్క రాష్ట్రమైన తెలంగాణ ప్రభుత్వ పథకాలను కాపీ కొట్టి, జగన్ ప్రవేశపెట్టిన అమ్మ ఒడిని కూడా కాపీ కొట్టి ఎన్నికల్లో బూటకపు హామీలను ప్రచారం చేసి తీరా అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వాన్ని ప్రజలే బుద్ధి చెప్పాలంటూ బడ్డు కొండ పిలుపునిచ్చారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 14 నెలలు కావస్తున్న సూపర్ సిక్స్ పథకాల్లో ఏ ఒక్క పథకం కూడా ప్రజలకు అందన పరిస్థితి ఏర్పడి ప్రజలకు మోసం చేసిన ఘనపాటి చంద్రబాబునాయుడు ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. ఒంటరిగా పోటీ చేస్తే అధికారంలోకి రానని ముందే గ్రహించిన చంద్రబాబు నాయుడు జనసేన పార్టీతో జతకట్టి సూపర్ సిక్స్ పథకాలు అమలు చేస్తానని చంద్రబాబు ఫోటోతో పాటు పవన్ కళ్యాణ్ ఫోటోలతో బాండ్లను తయారు చేసి అధికారంలోకి వస్తే సూపర్ సిక్స్ పథకాలన్నీ తమది గ్యారెంటీ అని ఎన్నికల హామీలను ప్రచారం చేసిన చంద్రబాబు నాయుడు ఒక్క పథకమైన అమల అయ్యిందా అంటూ ప్రజలను బడ్డుకొండ ప్రశ్నించారు. తల్లికి వందనం పథకం కూడా వైకాపా ధర్నాలు చేసి నిరసన కార్యక్రమాలు చేపట్టడం వల్లే అరకొర నిధులు విడుదల అయ్యాయని, అవి కూడా 67 లక్షల మందికి పథకం లబ్ధి చేకూర్చాల్సి ఉండగా 17 లక్షల మందికే వేసి మిగిలిన వారికి మొండి చేయి చూపెట్టారంటూ కూటమి ప్రభుత్వ తీరును బొడ్డు కొండ ఎండగట్టారు. వైకాపా అధికారంలో లేకపోయినప్పటికీ, ఎమ్మెల్యేగా తాను ఓడిపోయినప్పటికీ గ్రామ గ్రామానికి వెళ్లి కూటమి ప్రభుత్వం చేసిన మోసాలను, ప్రజలకు జరిగిన అన్యాయాలను వివరించేందుకే గ్రామాలను సందర్శిస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. కోటమి ప్రభుత్వం ఇచ్చిన హామీల మేరకు సూపర్ సిక్స్ పథకాలు అమలయ్యే వరకు వైకాపా ప్రజల పక్షాన పోరాడుతూనే ఉంటుందని ప్రజలు కూడా అప్రమత్తంగా వ్యవహరించి రానన్న స్థానిక సంస్థల ఎన్నికల్లో వైకాపా మద్దతుదారులకే ఓట్లేసి గెలిపించాలని ఈ సందర్భంగా బడ్డుకొండ ప్రజలను కోరారు. నెల్లిమర్ల నియోజకవర్గం లో కూడా ఉద్దండులు కొమ్మూరు అప్పల దొర, సాంబశివరాజు, పతివాడ నారాయణస్వామి నాయుడు తో పాటు రెండుసార్లు ఎమ్మెల్యేగా జడ్పీ చైర్మన్గా అధికారంలో ఉన్నప్పుడు సాగు, తాగు నీరు తో పాటు రహదారులను అభివృద్ధి చేసి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించిన విషయాన్నీ బడ్డు కొండ గుర్తు చేశారు. ఇప్పుడున్న ఎమ్మెల్యే లోకం నాగ మాధవి 100 పరిశ్రమలు తెస్తానని అబద్ధాలు చెప్పి , అధికారంలోకి వచ్చారని,ఆ పరిశ్రమలు ఎక్కడ స్థాపించారు తెలియడం లేదంటూ బడ్డుకొండ యద్దేవ చేశారు. ఈ కార్యక్రమంలో వైకాపా మండల కన్వీనర్ ప్రతివాడ అప్పలనాయుడు, ఎంపీపీ మహంతి కళ్యాణి, మండల యువజన నాయకుడు మహంతి శ్రీనివాసరావు, ఎస్సీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి రేగాన శ్రీనివాసరావు, వైస్ ఎంపీపీలు రమేష్, చంటి రాజు, జడ్పీటిసి ప్రతినిధి జనార్ధన రావు, సర్పంచులు కొత్తకోట శ్రీరాములు, రామకృష్ణ, సీతారాం, పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# విజయనగరం పట్టణంలో భారీ బైక్ ర్యాలీ

### హరిహర వీరమల్లు సినిమా ప్రమోషన్ లో జనసేన నాయకులు అవనాపు విక్రమ్



**విజయనగరం టౌన్, జూలై 23, మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు, పవర్ స్టార్ కొణిదల పవన్ కళ్యాణ్ నటించిన హరిహర వీరమల్లు సినిమా విడుదల నేపథ్యంలో విజయనగరం పట్టణంలో జనసేన నాయకులు అవనాపు విక్రమ్ ఆధ్వర్యంలో మెగా బైక్ ర్యాలీ జరిగింది. ఈ నెల 24వ తేదీన విడుదల కానున్న హరిహర వీరమల్లు సినిమా విజయవంతం కావాలని ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోవాలని ఆకాంక్షిస్తూ ఆ సినిమా ప్రమోషన్ లో భాగంగా బుధవారం విజయనగరం పట్టణంలో నిర్వహించిన మెగా బైక్ ర్యాలీ కి జనసేన నాయకులు అవనాపు విక్రమ్ నాయకత్వం వహిస్తూ, తాను స్వయంగా బైక్ నడుపుతూ, జనసేన శ్రేణులను ఉత్సాహపరుస్తూ, బాలాజీ నగర్ లోని జనసేన కార్యాలయం నుండి ర్యాలీ ప్రారంభమైంది. ముందుగా హరిహర వీరమల్లు సినిమా ప్రదర్శించనున్న ప్రధాన థియేటర్ హిమగిరి థియేటర్ మీదగా ఆర్టీసీ కాంప్లెక్స్, బాలాజీ జంక్షన్, పిడబ్ల్యూటి మార్కెట్, ఎస్ బి ఐ మెయిన్ బ్రాంచ్, కన్యకా పరమేశ్వరి ఆలయం, గంట స్తంభం, మూడు లాంతర్లు, కోట జంక్షన్, సింహాచలం మేడ, అంబేద్కర్ జంక్షన్ ల మీదగా హిమగిరి థియేటర్ వరకు ఈ మెగా బైక్ ర్యాలీ సాగింది. పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ నటించిన హరిహర వీర మల్లు సినిమా ప్రమోషన్ కోసం నిర్వహించిన మెగా బైక్ ర్యాలీలో వేలాది మంది జనసైనికులు, పవన్ అభిమానులు, వీర మహిళలు, మెగా ఫ్యామిలీ అభిమానులు పాల్గొన్నారు. అనంతరం శ్రీ శ్రీ శ్రీ పైడితల్లి అమ్మవారి ఆలయం వద్ద పూజలు నిర్వహించారు. అంతకుముందు మెగా బైక్ ర్యాలీ నిర్వహించిన జనసేన నాయకులు అవనాపు విక్రమ్ మీడియాతో మాట్లాడుతూ భారత దేశ చరిత్రలో భాగమైన కొన్ని అంశాలను కథా వస్తువులగా తీసుకొని తీర్చి దిద్దిన సినిమా హరిహర వీరమల్లు అని అన్నారు. పవన్ కళ్యాణ్ రాష్ట్ర రాజకీయాల్లో పెను సంచలనమని ఉప ముఖ్యమంత్రి వర్యులుగా బాధ్యతలు చేపట్టిన తరువాత విడుదలవుతున్న హరిహర వీరమల్లు సినిమా అభిమానులకు కనువిందు చేయబోతుందని అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఉప ముఖ్యమంత్రి అయినప్పటికీ తన ఉన్నతికి కారణమైన సినిమా రంగానికి కూడా తగు ప్రాధాన్యతను ఇస్తున్న గొప్ప వ్యక్తి పవన్ కళ్యాణ్ అని ఈ సందర్భంగా అవనాపు విక్రమ్ అన్నారు. హరిహర వీరమల్లు సినిమా ప్రమోషన్ లో భాగమైన మెగా ఫ్యామిలీ అభిమానులకు, జనసేన నాయకులకు, జన సైనికులకు, వీర మహిళలకు ఆయన అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విజయనగరం నియోజకవర్గ జనసేన నాయకులు, జనసైనికులు, వీర మహిళలు మరియు పవర్ స్టార్ అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# విద్యార్థుల విద్యాప్రమాణాలు పరిశీలించిన డైట్ అధ్యాపకుడు



**చీపురుపల్లి జూలై 23 మేజర్ న్యూస్:** విద్యార్థుల విద్యా ప్రమాణ సామర్థ్యాలను పెంచేందుకు ఉపాధ్యాయులు కృషి చెయ్యాలని డైట్ కళాశాల లెక్చరర్ అన్నారావు సూచించారు. బుధవారం పట్టణంలోని ఆంజనేయ పురం, వంగపల్లి పేట, బస్టాండ్ పాఠశాలల్లోని విద్యార్థుల విద్యా ప్రమాణాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ప్రశ్నించి విషయాలను తెలుసుకున్నారు. అంతేకాకుండా విద్యార్థులకు సరఫరా జరుగుతున్న మధ్యాహ్న భోజనాన్ని ఆయన రుచి చూసి పరిశీలించారు . ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్క వ్యక్తికి కూడా బ్యాంకింగ్ సేవల పట్ల పూర్తిగా అవగాహన కలిగి ఉండాలి : మేనేజర్ డి. రాజేష్




సబ్బవరం, జులై 23, మేజర్‌న్యూస్: డిజిటల్ చెల్లింపు వ్యవస్థల గురించి, నగదు రహిత లావాదేవీల గురించి అందరూ తెలుసుకోవాలి మరియు ఆచరించాలి అని, సబ్బవరం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మేనేజర్ డి. రాజేష్ , ఎస్. బి. ఐ మేనేజర్ డి. రాజశేఖర్ అన్నారు. బుధవారం సబ్బవరం గవర్నమెంట్ డిగ్రీ కాలేజీ నందు జరిగిన రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, డిపాజిటర్ ఎడ్యుకేషన్ అండ్ అవేర్నెస్ వర్క్ షాప్ కు ముఖ్య అతిథి గా పాల్గొని ప్రతి ఒక్క వ్యక్తికి కూడా బ్యాంకింగ్ సేవల పట్ల పూర్తిగా అవగాహన కలిగి ఉండాలి, అదేవిధంగా నగదు రైతు లావాదేవీలు వినియోగించేటప్పుడు తీసుకోవలసిన జాగ్రత్త పట్ల కూడా అవగాహన కలిగి ఉండాలని మరీ ముఖ్యంగా ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా బ్యాంకింగ్ ఫోల్డర్లో చేర్చబడాలి, ఆర్థిక అక్షరాస్యత కలిగి ఉండాలి, బ్యాంకు ఉత్పత్తులను ఉపయోగించాలి మరియు బ్యాంకింగ్ సేవలను తెలివిగా ఉపయోగించాలి అని అన్నారు. ఈ వర్క్ షాప్ సొసైటీ ఫర్సోషల్ట్రాన్స్ఫర్మేషన్ అధ్వర్యములో, ప్రాజెక్టు డైరెక్టర్ వి.ఆంజనేయులు మరియు ప్రాజెక్ట్ మేనేజర్ వి.అశోక్ కుమార్ పర్యవేక్షణ లో నిర్వహించ డమైనది. ఈ వర్క్ షాప్ లో రిసోర్స్ పర్సన్లు ఎస్. హరి గారు, ఎస్.బాలకృష్ణ ,ట్రైనర్లు ఎన్ .గణేష్ , కె . అప్పారావు ఈ క్రింద విషయాలపై అవగాహన కల్పించారు. డిపాజిటర్ అభద్రత తొలగింపు,బ్యాంక్ వైపు మొదటి అడుగు , డిపోజిట్ మరియు డిపాజిట్ ఖాతాలు గురుంచి బ్యాంక్ ఖాతా తెరవడంమరియులావాదేవీలు నిర్వహించడం,డిపాజిట్ ఖాతాలు తో అదనపు ప్రయోజనాలు, పిర్యాదులు పరిష్కార వ్యవస్థ, భారత దేశము లో చెల్లింపు మరియు పరిష్కార వ్యవస్థ గురుంచి వయోవృద్ధులు కు బ్యాంకింగ్ సౌకర్యం, రిజర్వ్ బ్యాంక్ ఇటీవలే కలిపించిన సదుపాయాలు గురుంచి అవగాహన కల్పించారు.

## కె బి పి అగ్రహారంలో డ్రైనేజీలు లేక ఇక్కట్లు



రావికమతం, జూలై 23, మేజర్ న్యూస్: మండలంలో కెబిపి అగ్రహారం పంచాయతీ కేంద్రంలో డ్రైనేజీ సౌకర్యం లేక గ్రామస్తులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు . గ్రామంలో 10 వీధులు ఉన్నప్పటికీ కేవలం రెండు నుంచి మూడు వీధులకు మాత్రమే డ్రైనేజీ సౌకర్యం ఉంది. ఈ కారణంగా పలు విధుల్లో వాడుకనీరు రోడ్డుపై నిలిచిపోయి తీవ్ర దుర్గంధం వెదజల్లుతుంది. సాయంత్రం అయితే దోమలు స్వైర వ్యవహారం చేస్తున్నాయి . దోమల బారి నుంచి రక్షణకు పలు వీధుల్లోని మహిళలు ఇళ్లలోని వాడుక నీటిని బిందుల్లోకి పట్టి గ్రామానికి దూరంగా పట్టుకెళ్ళి పారపోస్తున్నారు . ఈ కష్టాల నుంచి బయటపడేందుకు గ్రామంలో పూర్తిస్థాయిలో డ్రైనేజీలు నిర్మించాలని పలువురు కోరుతున్నారు.

## హెరిటేజ్ పాడి రైతులకు ఏరువాక బోనస్ పంపిణీ



ఇచ్చాపురం, జులై 23, మేజర్‌న్యూస్: అచ్యుతాపురం మండలం కొండకర్ల గ్రామంలో హెరిటేజ్ డైరీ కి పాలు సరఫరా చేస్తున్న పాడి రైతు హెరిటేజ్ డైరీ మేనేజర్ కూండ్రపుశేషు 33 పాడి రైతులకు సంక్రాంతి బోనస్ 2.35 రెండు లక్షల35 వేలు రూపాయలు పంపిణీ చేశారు మాట్లాడుతూ హెరిటేజ్ డైరీ లో పాలు సరఫరా చేస్తున్న ప్రతి పాడి రైతుకు కృత్రిమ గర్భధారణ రాయితీ పైన రూపాయలు 50/లకే చెయ్యబడును అదేవిధంగా కృత్రిమ గర్భధారణ (ఆడ దూడ పోట్టేటందుకు) రాయితీ పైన 500 రూపాయలు లకు చెయ్యబడును మేనేజర్ కూండ్రపు శేషు మాట్లాడుతూ హెరిటేజ్ డైరీ అన్ని విధాలుగా రైతు కష్టాలను ఎదుర్కొంటున్నారని తెలిపారు అంతేకాకుండా హెరిటేజ్ డైరీ లో సభ్యత్వం ఉన్న పాడిరైతుకు యాక్సిడెంట్లో మరణించినట్లయితే రెండు లక్షల రూపాయలు అదేవిధంగా సహజం సహజంగా మరణిస్తే అయితే 50 వేల రూపాయలు అందిస్తున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమములో హెచ్పిఆర్ వి శివ పి శ్రీను జి రమణాజీ జగ్గారావు మొదలైన రైతులు పాల్గొన్నారు.

## మండలంలో మెరిసిన జాతీయస్థాయి రగ్బీ క్రీడాకారిణి విష్ణు ప్రియ



అచ్యుతాపురం, జూలై 23, మేజర్‌న్యూస్: కైట్స్ జూనియర్ కాలేజీ ప్రథమ సంవత్సరం చదువుతున్న విద్యార్థి రంగాల విష్ణు ప్రియ జూన్ 18న అనకాపల్లి జిల్లాస్థాయి జూనియర్ అండర్-18 రగ్బీ చంపియన్షిప్ 2025 లో కైట్స్ జూనియర్ కాలేజీ టీమ్ తరుపున ఉత్తమ ప్రదర్శన కనపరిచి జూన్ 20, 21 జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో జిల్లా జట్టును విజయం వైపు నడిపించి అనకాపల్లి జిల్లా నుంచి జాతీయ స్థాయి పోటీలకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జట్టుకు ఎంపిక అయ్యి జార?ండ్ లో జరిగిన పోటీలో పాల్గొని జాతీయస్థాయి క్రీడా ధ్రువీకరణ పత్రం పొందడం పట్ల కాలేజీ కరస్పాండెంట్ రెడ్డి చిరంజీవి విష్ణు ప్రియ ను అభినందించారు తోటి స్నేహితులు ఆధ్వర్యంలో విష్ణు ప్రియ ను సన్మానించి క్రీడా అవసరాల కోసం ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా నేషనల్ కోచ్ వెంకట్ మాట్లాడుతూ విద్యార్థి దశలో క్రీడల పట్ల ఆసక్తి కలిగి ఉండడం వారి జీవిత ఆశయానికి మరింత చేరువ చేస్తుంది. భారత ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం రగ్బీ క్రీడాకారులను విద్య ఉద్యోగాల్లో 3% కోటని ప్రవేశపెట్టి క్రీడాకారులను ప్రోత్సహిస్తుందని.. తెలిపారు ... విద్యా దశలో క్రీడల ఎంచుకోవడం వల్ల ఆరోగ్యంగా ఆనందంగా ఉంటారని మాస్టర్ అడిగర్ల శంకర్ , మాస్టర్ సీరందాస్ బాబ్జి అన్నారు... అనకాపల్లి జిల్లా అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు కూండ్రపు వెంకయ్య నాయుడు అధ్యక్షులు డాక్టర్ జగదీష్ కృష్ణప్రియ ని అభినందించి మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పిడి సన్యాసిరావు పాల్గొన్నారు.

## గ్రేస్ ఆఫ్ గాడ్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 30 మంది నిరుపేదలకు నిత్యవసర సరుకులు పంపిణీ



సబ్బవరం, జూలై 23, మేజర్‌న్యూస్: సబ్బవరం మండలంలో గల గ్రేస్ ఆఫ్ గాడ్ ట్రస్ట్ ట్రస్ట చైర్మన్ పువ్వల విజయ్ కుమార్ ప్రతినెల నిర్వహిస్తున్న హత్తుకునే చేతులు కార్యక్రమంలో భాగంగా ఈ నెల బుధవారం ఉదయం 9:00 గం. లకు 30 మంది నిరుపేదలకు, వికలాంగులకు, వృద్ధులకు మరియు వితంతువులకు నిత్యవసర సరుకులు, ప్రయాణ ఖర్చులు మరియు అల్పాహారం అందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాస్టర్ అగస్టిన్ , వారిసహచరులుహాజరయ్యారు. ఈ కార్యక్రమంలో అతిథులు పాస్టర్ అగస్టిన్ మాట్లాడుతూ మనకున్న పరిస్థితులను చూసి కృంగిపోకుండా భగవంతుడు ఉన్నాడు ఆయనే అన్నీ చూసుకుంటాడు అనే నమ్మకంతో జీవితంలో ప్రతీ క్షణాన్ని సంతోషంగా గడపాలని తెలియజేస్తూ ఇలాంటి మంచికార్యక్రమాలు నిర్వహిస్తున్న ట్రస్ట్ ఛైర్మన్ విజయ్ కుమార్ గారికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇస్సాకు, నాయుడు,తేజ, స్మైలీతదితరులుపాల్గొన్నారు.

## రేషన్ డీలర్ల రాష్ట్ర ప్రధానకార్యదర్శిగా కొప్పాక శేషు



సబ్బవరం, జులై 23, మేజర్‌న్యూస్: సబ్బవరం రేషన్ డీలర్ల అసోసియేషన్ సభ్యులు ఒక ప్రకటనలో తెలుపుతూ బుధవారం విజయవాడ లో జరిగిన రాష్ట్ర రేషన్ డీలర్స్ సమాఖ్య సర్వసభ్య సమావేశం లో రాష్ట్ర సమాఖ్య నూతన కార్యవర్గం మరియు మహిళా విభాగం నూతన కార్యవర్గం ను ఎన్నుకోవటం జరిగినది, రాష్ట్ర సమాఖ్య నూతన కార్యవర్గం రాష్ట్ర అధ్యక్షులు గా దివి లీలా మాధవరావు (కోస్తాంధ్ర )రాష్ట్రప్రధానకార్యదర్శి గా అనకాపల్లి జిల్లా కొప్పాక శేషు (ఉత్తరాంధ్ర)రాష్ట్ర కోశాధికారి గా తిరుపాలయ్య అనంతపురం జిల్లా (రాయలసీమ),రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా అడపా వెంకటరమణ కోనసీమ జిల్లా (కోస్తాంధ్ర),బి ఫణి కుమార్ చైర్మన్ డీలర్స్ అడ్వైజరి కమిటీ మహిళా విభాగం రాష్ట్ర గౌరవాధ్యక్షులు గా ఎన్ అన్నపూర్ణ కోనసీమ జిల్లా రాష్ట్ర అధ్యక్షురాలు గా జోష్న కుమారి విజయనగరం జిల్లా (ఉత్తరాంధ్ర )ప్రధానకార్యదర్శి గా హేమలత తిరుపతి జిల్లా (రాయలసీమ )కోశాధికారి గా మల్లేశ్వరి గుంటూరు జిల్లా (కోస్తాంధ్ర ) రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా గౌరీ కోనసీమ జిల్లా (కోస్తాంధ్ర )వైస్ ప్రెసిడెంట్ గా ముంతాజ్ అన్నమయ్యజిల్లా(రాయలసీమ )మిగత కార్యవర్గం ను మహిళా విభాగం కమిటీ ఏర్పాటు చేసుకుంటుంది. రాష్ట్ర సమాఖ్య కార్యవర్గం లో బొబ్బిలి రామారావు వైస్ ప్రెసిడెంట్ విజయనగరం ఉమశంకర్ కార్యదర్శి విజయనగరం లలిత కుమారి జాయింట్సెక్రటరీవిజయనగరం జిల్లా అప్పలరాజు వైస్ ప్రెసిడెంట్ విశాఖ జిల్లా సతీష్ వైస్ ప్రెసిడెంట్ విశాఖ జిల్లా జీవన్ కుమార్ కార్యదర్శి విశాఖ జిల్లా నాయుడు జాయింట్ సెక్రటరీ అనకాపల్లి జిల్లా ప్రసాద్ వైస్ ప్రెసిడెంట్ రావికమతం అనకాపల్లి జిల్లా జామి కృష్ణా వైస్ ప్రెసిడెంట్తూర్పుగోదావరి జిల్లా పల్లయ్య వైస్ ప్రెసిడెంట్ కాకినాడ జిల్లా సోమిశెట్టి కుమార్ కార్యదర్శి కాకినాడ జిల్లా దొమ్మటి ఏడుకొండలు వైస్ ప్రెసిడెంట్ కోనసీమ జిల్లా జి సుబ్బారావు కార్యదర్శి గా ఎన్నుకోవడం జరిగిందని ప్రకటనలో తెలిపారు.

# హరిహర వీరమల్లు చిత్రం భారీ ఘన విజయం సాధించాలి : జనసేన కణితి కిరణ్ కుమార్

## శ్రీ శ్రీ శ్రీ ఎండల మల్లిఖార్జునస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు




**టెక్కలి, జూలై 23, మేజర్‌న్యూస్:** జనసేన పార్టీ అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు కొణిదల పవన్ కళ్యాణ్ నటించిన హరిహర వీరమల్లు చిత్రం భారీ ఘన విజయం సాధించాలని టెక్కలి నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ కణితి కిరణ్ కుమార్ రావివలస గ్రామంలో శ్రీ శ్రీ శ్రీ ఎండల మల్లిఖార్జునస్వామి ఆలయం లో ప్రత్యేక పూజాలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ హరి హర వీరమల్లు సినిమా ఒక పోరాట యోధుని చరిత్రను తెలియజేస్తుంది, రికార్డులు సృష్టిస్తుందని.

ఈనెల 24 వ తేదీ న విడుదలవుతున్న హరిహర వీరమల్లు సినిమా ఒక పోరాట యోధుడి చరిత్రను ఈ రాష్ట్రం, దేశంలోని ప్రజలందరికీ చరిత్రను తెలియజేయడంతో పాటు రికార్డులు సృష్టించడం ఖాయమని కణితి కిరణ్ కుమార్ పేర్కొన్నారు. వీరమల్లు సినిమా విడుదల సందర్భంగా ఆ సినిమా విజయవంతం కావాలని కోరుతూ రావివలస గ్రామంలో శ్రీ శ్రీ శ్రీ ఎండల మల్లికార్జున స్వామి వారి ఆలయం లో108 కొబ్బరికాయల కొట్టి ప్రత్యేక పూజలు చేయటం జరిగింది. పవన్ కళ్యాణ్ సినిమా అంటే వినోదంతో పాటు ప్రజలకు సమాజానికి మంచి సందేశం కూడా తెలియజేసే విధంగా ఉంటుందని తెలియచేసారు. ఒక పక్క ప్రజలకు మంచి చేయడం కోసం ప్రతిక్షణం ఉపముఖ్యమంత్రిగా పనిచేస్తూ, మరోపక్క తన వృత్తిలో భాగంగా ప్రజలకు ఉపయోగపడేలా, వినోదాన్ని పంచేలా సినిమాల్లో నటిస్తూ పవన్ కళ్యాణ్ చేస్తున్న కష్టానికి తగ్గ ప్రతి ఫలితం రానందని ఆయన అభిప్రాయపడ్డారు. ఉపముఖ్యమంత్రి అయిన తర్వాత విడుదలవుతున్న మొదటి సినిమా అవడం వలన అటు అభిమానుల్లోనూ, ప్రజల్లోనూ జనసేన కార్యకర్తల్లో నూ ఈ సినిమాపై భారీ అంచనా ఏర్పడిందని, దానికి ఏమాత్రం తగ్గకుండా హరిహర వీరమల్లు సినిమా ప్రజల ఆదరణ పొందుతుందని తెలియచేశారు.

ఈ యొక్క కార్యక్రమంలో స్థానిక నాయకులు జనార్ధన్,నరేష్, కోటబొమ్మాళి మండలం అధ్యక్షులు పాగోటి. అనిల్ కుమార్, నియోజక వర్గం నాయకులు లింగూడు. కుమార స్వామి, గవరయ్య, .త్రివేణిరావు, వెంకటరమణ, లక్ష్మణరావు,శోభన్,శేఖర్, గిరి,గణేష్, చందు, విశ్వనాథ్,ప్రదీప్,ఖగరాజ్, సురేష్, అనిల్, వినోద్, బాలకృష్ణ మరియు కార్యకర్తలు అభిమానులు ఈ కార్యక్రమాలలో పాల్గొన్నారు

## పవన్‌ను కలిసిన గంటా

**విశాఖపట్నం, జులై 23, మేజర్‌న్యూస్:** హరిహర వీరమల్లు సినిమా ప్రమోషన్ లో భాగంగా బుధవారం విశాఖ వచ్చిన ఉప ముఖ్యమంత్రి, పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ ను భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు మర్యాదపూర్వకంగా కలిశారు. రాజకీయాల్లో బిజీ కారణంగా చాలా కాలం గ్యాప్ తర్వాత వస్తున్న సినిమా బ్లాక్ బస్టర్ హిట్ ను అందించాలని ఆకాంక్షిస్తూ.. పవన్ కళ్యాణ్ కు ఆల్ ది బెస్ట్ చెప్పారు. కొత్త జోనర్‌లో పవన్ కళ్యాణ్ నటించిన ఈ సినిమా విజువల్ వండర్‌గా అభిమా నులను ఉర్రూతలూగించడం ఖాయమని పేర్కొన్నారు.



నరసన్నపేటలో జిల్లా స్థాయి యోగ పోటీలు..



నరసన్నపేట జూలై 23 మేజర్ న్యూస్: నరసన్నపేట జూనియర్ కళాశాల మైదానంలో ఆగస్టు 3వ తేదీన జిల్లాస్థాయి యోగా పోటీలను నిర్వహిస్తున్నట్లు యోగాసనా స్పోర్ట్స్ అసోసియేషన్ ఆఫ్ శ్రీకాకుళం, నరసన్నపేట శ్రీ వివేకానంద ధ్యాన యోగ సమితి అధ్యక్షులు కింజరాపు రామారావు తెలియజేశారు. ఈ పోటీలను శాసనసభ్యులు బగ్గు రమణమూర్తి ప్రారంభిస్తారని ఆయన తెలియజేశారు. ఈ మేరకు వివేకానంద ధ్యాన యోగ సమితి ఆధ్వర్యంలో శాసనసభ్యులు బగ్గు రమణమూర్తికి క్యాంప్ కార్యాలయంలో బుధవారం కలసి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో శ్రీ వివేకానంద ధ్యానయోగ సమితి అధ్యక్షులు కింజరాపు రామారావు జిల్లా ప్రధాన కార్యదర్శి కేదారనాథ్ ఉపాధ్యక్షులు సదశివుని. రవి ప్రసాద్,పసుపు రెడ్డి మల్లిబాబు ఉప్పిలి హరికుమార్ యోగ సభ్యులు పాల్గొన్నారు.

శ్రీముఖి లింగంలో డ్రెస్ కోడ్ తప్పనిసరి...



జలుమూరు జూలై 23 మేజర్ న్యూస్ : దక్షిణ కాశీగా ేపర్ంగాంచిన శ్రీముఖలింగేశ్వర ఆలయానికి రాష్ట్ర నలుమూలల నుండి వస్తున్న భక్తులకు తప్పనిసరిగా డ్రెస్ కోడ్ పాటించాలని ఆలయ అనువంశిక అర్చకులు నాయుడు గారు రాజశేఖర్ ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ నియమాన్ని ప్రతి భక్తుడు తప్పనిసరిగా ఆచరించాలని ఆయన సూచించారు. పురుషులు ప్యాంటు చొక్కా ,పంచ, ధోతి, మహిళలు చీర మరియు చుడిదార్స్ ఈ విధానంలో వచ్చిన భక్తులకు మాత్రమే అంతరాలయ దర్శనానికి అనుమతి ఉంటుందిని ఆయన అన్నారు. డ్రెస్ కోడ్ పాటించని భక్తులకు దర్శన

## రేపు విద్యుత్ సరఫరాకు అంతరాయం



**ఆమదాలవలస, జూలై 23, మేజర్‌న్యూస్:** ఆమదాలవలస మండలంలో గల పలు గ్రామాలకు శుక్రవారం విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఎలక్ట్రికల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పైడి యోగేశ్వరరావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలో కొత్తవలస, పాతూరు, నిమ్మతొర్లాడ, జీకే వలస, కొరపాం, చేపనపేట రామచంద్రపురం, చిట్టివలస, చెవ్వాకులపేట గ్రామాల్లో విద్యుత్ పనులు, విద్యుత్ లైన్ల మార్చుట, ట్రాన్స్ఫార్మర్స్ ఏర్పాటు చేయడం వలన శుక్రవారం ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడుననని తెలియజేశారు. ఈ అంతరాయాన్ని విద్యుత్ వినియోగదారులు గ్రహించాలని సూచించారు.

# అనధికార ఇసుక ర్యాంపు మూసేయాలి

### -పాతూరు ఇసుక ర్యాంపును పరిశీలించిన మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం



**ఆమదాలవలస, జూలై 23, మేజర్‌న్యూస్:** ఆమదాలవలస మండలం పాతూరు, కొత్తవలసలో నిర్వహిస్తున్న అనధికార ఇసుక ర్యాంపులను మూసివేయాలని మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం డిమాండ్ చేశారు. ఈ ఇసుక ర్యాంపులను వైకాపా నాయకులతో కలిసి బుధవారం పరిశీలించారు.

అనంతరం ఇసుక మాఫియాల దాడిలో గాయపడిన బాధితులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నదీగర్భం వరకు తవ్వకాలు జరపడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. నాగావళి నదీ తీరంలో ప్రవహిస్తున్న నీటిని ఆమదాలవలస మున్సిపాలిటీ పరిధిలోని ప్రజలకు త్రాగునీటి వనరుగా ఉండడంతో ఇలాంటి తవ్వకాలు ప్రజారోగ్యాన్ని ప్రమాదంలోకి నెట్టుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. నియమిత పరిమితికి అతీతంగా ఇసుక తవ్వకాలు జరగడం అధికార యంత్రాంగం మొద్దు నిద్రకు నిదర్శనం అన్నారు. అనధికారంగా ఇసుక తరలింపును వెంటనే అడ్డుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. అనధికార ర్యాంపుల వెనుక కూటమి పార్టీలకు చెందిన ప్రముఖుల ప్రమేయం ఉందన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయని తెలిపారు. ఇది తప్పైతే, ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని, సరైన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. పాత నిమ్మతొర్లువాడ శ్మశాన వాటిక, మైదాన సమీపంలో తవ్వకాలు అడ్డుకున్న గ్రామస్తులపై దాడులు జరగడం అమానుష చర్యగా తమ్మినేని తీవ్రంగా ఖండించారు. రెడ్ బుక్ పాలనలో ప్రజలు అల్లాడిపోతున్నారని విమర్శించారు. రాష్ట్రంలో రాజ్యాంగబద్ధమైన పాలన సవ్యంగా నడవకపోతే, అట్టి ప్రభుత్వానికి అధికారంలో కొనసాగే హక్కు లేదన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో ప్రభుత్వ వ్యవస్థలు పూర్తిగా నిర్వీర్యమైపోయాయని వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో యువ నాయకులు తమ్మినేని చిరంజీవి నాగ్, వైకాపా రాష్ట్ర కార్యదర్శి కె వి జి సత్యనారాయణ, రాష్ట్ర కళింగ కుల అధ్యక్షులు దుంపల లక్ష్మణరావు, మాజీ పి ఏ సి ఎస్ అధ్యక్షులు గురుగుబెల్లి శ్రీనివాసరావు, మాజీ డి సి సి బి డైరెక్టర్ బొడ్డేపల్లి నారాయణరావు, స్థానిక సర్పంచ్ ప్రతినిధి సోమరాజు తేజ, ఎన్ని రామచంద్రరావు, కొత్తవలస వైస్ సర్పంచ్ గురుగుబెల్లి అప్పలనాయుడు, బొడ్డేపల్లి మన్మధరావు, బెండి జయరాం, తాండ్ర ధనుంజయరావు, అల్లం శెట్టి ఉమా మహేశ్వరరావు, తదితర వైస్సార్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గున్నారు.

## గరిసింగిలో వైద్య శిబిరం ఏర్పాటు



**దేవరాపల్లి, జూలై 23, మేజర్‌న్యూస్:** మండలంలోని గరిసింగి గ్రామ పంచాయతీలో ఎంపిడీవో ఎం. వి సువర్ణరాజు ఆధ్వర్యంలో బుధవారం వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామంలో క్లీనింగ్, వాటర్ క్లోరినేషన్ చేయించారు. గ్రామంలో చెత్తాచెదరం లేకుండా పరిశుభ్రంగా ఉంచడం కోసం గ్రామ ప్రజలతో ప్రతిజ్ఞ చేయించారు. డ్రైనేజీల క్లీనింగ్, సీజనల్ వ్యాధులు రాకుండా గ్రామమంతా శానిటేషన్ చేయించారు. ఈ కార్యక్రమంలో సర్పంచి గూడూరు రాము, టిడిపి గ్రామ శాఖ అధ్యక్షుడు శరకాన సూర్యనారాయణ, వైద్యాధికారిణి వనజ, ఆర్ బ్ల్యూ ఎస్ ఏఈ చంద్రశేఖర్, స్వచ్ఛభారత్ మండల కోఆర్డినేటర్ విపిపి త్రినాథ్, ఎం ఆర్ సి పైడిరాజు, పంచాయతీ కార్యదర్శి, ఆశా కార్యకర్తలు సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## టిడిఆర్ బాండ్లు వద్దు 2013 భూ సేకరణ చట్టం ప్రకారం పరిహారం చెల్లించాలి : సంతకాల సేకరణ




**అచ్చుతాపురం, జూలై 23, మేజర్‌న్యూస్:** అచ్చుతాపురం నుండి అనకాపల్లి రోడ్డు విస్తరణలో స్థలాలు ,భూములు, ఇల్లు, షాపులు కోల్పోతున్న బాధితులకు టిడిఆర్లు వద్దు గత ప్రభుత్వ నిర్ణయించిన రేట్ ప్రకారం పరిహారం ఇవ్వాలని ఈరోజు చౌడపల్లి, మోసయ్యపేట, కొండకర్ల గ్రామాల నిర్వాసితులతో సమావేశాలు నిర్వహించి సంతకాల సేకరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా రోడ్డు విస్తరణ నిర్వాసితుల సంఘం కన్వీనర్ ఆర్ .రాము, కో కన్వీనర్ కె .రామ సదాశివరావు మాట్లాడుతూ వి ఎం ఆర్ డి ఏ ద్వారా టి డి ఆర్ బాండ్లు ఇస్తామని ప్రభుత్వం మాట మార్చింది బాధితులంతా టిడిఆర్లు వద్దని బాధితులంతా ఒకే మాటగా చెబుతున్నప్పటికీ మన గోడును వినిపించుకోవడం లేదు దీనివలన నిర్వాసిలంతా రోడ్డున పడతారు ఎవరెన్ని మాయ మాటలు చెప్పిన నమ్మకుండా పరిహారం కోసమే నిర్వాసిలంతా ఐక్యంగా ఉండాలని టిడిఆర్ వలన మధ్యవర్తులు ,బిల్డర్లు కు ఉపయోగం ఉంటుంది తప్ప నిర్వాసితులకు కాదని వెంటనే టిడిఆర్ ఆలోచన విరమించుకొని 2013 భూ సేకరణ చట్టం కింద పరిహారం చెల్లించాలని లేదంటే నిర్వాసితులందరినీ ఐక్యం చేసి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కర్రి. అప్పారావు, కొంద్రపు. సోము నాయుడు, ఎస్ కన్నం నాయుడు ,బాధితులు కాకి. వెంకటేశ్వరరావు, కాకి. శంకర్రావు, దమ్ము. చండి, అప్పారావు, కొక్కురా. సత్యనారాయణ, నాగేశ్వరరావు, కృష్ణా, రవి, దాసరి .రవణమ్మ, నూకలక్ష్మీ, ఒడిసెల. నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## యువ నాయకుడికి శుభాకాంక్షలు వెల్లువ



**దేవరాపల్లి, జూలై 23, మేజర్‌న్యూస్:** యువ నాయకుడు తెలుగుదేశం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బండారు అప్పలనాయుడుకు జన్మదిన శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. మండలంలోని వివిధ గ్రామాల్లోని తెలుగుదేశం పార్టీకి చెందిన యువ నాయకులు వివిధ రూపాల్లో శుభాకాంక్షలు తెలిపారు. దేవరాపల్లి చెందిన ఎంపిటిసి మొల్లి కృష్ణమూర్తి, మాడుగుల మార్కెట్ కమిటీ డైరెక్టర్ బంధం అప్పలరాజు, వార్డుమెంబరు దీవి శంకర్, కర్రి నాయుడు బండారు అప్పలనాయుడు స్వగృహంలో ఆయనను కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అదే విధంగా నాగయ్యపేట సర్పంచ్ కర్రి పుష్ప, దేముళ్ళు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి యువ నాయకుడికి శుభాకాంక్షలు తెలపడంతో పాటు ఆయన జన్మదిన సందర్భంగా కొబ్బరి మొక్కలు నాటారు. వైస్ ప్రెసిడెంట్ జక్కాన సత్తిబాబు నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు కర్రి నాయుడు, పైలా యువసేన నాయకుడు, జిల్లా తెలుగు యువత ప్రధాన కార్యదర్శి గట్రెడ్డి కొండలరావు, కొమ్ము శివ శుభాకాంక్షలు తెలిపారు. మరి కొంతమంది సామాజిక మాధ్యమాల ద్వారా యువ నాయకుడుకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.

## బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులుగా అర్జునమ్మ నియామకం



**దేవరాపల్లి, జూలై 23, మేజర్‌న్యూస్:** భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యురాలిగా ఎ. కొత్తపల్లికి చెందిన పెద్దాద అర్జునమ్మ నియమితులయ్యారు. ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు డి. పరమేశ్వరరావు బుధవారం కార్యవర్గ జాబితాను విడుదల చేశారు. జిల్లాలోని 7 నియోజక వర్గాలకు చెందిన ముఖ్య నాయకులకు నూతన కార్యవర్గంలో చోటు దక్కింది. జిల్లా కార్యవర్గంలో తనకు చోటు కల్పించిన జిల్లా పార్టీ అధ్యక్షులు డి. పరమేశ్వరరావుకి, సీనియర్ నాయకులు భర్నికాన అప్పలకొండతో పాటు నియోజక వర్గ, మండల బీజేపీ నాయకులకు అర్జునమ్మ కృతజ్ఞతలు తెలిపారు. జిల్లాలో పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తూ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతీ పేదవాడి ఇంటికి చేరే విధంగా తన వంతు కృషి చేస్తామన్నారు.

## నారుమళ్ళను పరిశీలించిన శాస్త్రవేత్తలు



**దేవరాపల్లి, జూలై 23, మేజర్‌న్యూస్:** మండలంలోని పెదనందిపల్లి గ్రామంలో శంకర్, జగదీష్ అనే రైతు పొలంలో స్థానిక వ్యవసాయ అధికారి ఎల్ వై కాంతమ్మ, చెరుకు పరిశోధన కేంద్రం నుండి వచ్చిన డాక్టర్ లు అదిలక్ష్మి, చంద్రశేఖర్ ఉమా మహేశ్వరరావు తో కలిసి బుధవారం వరి నారు మళ్లను పరిశీలించి రైతులకు సూచనలు సలహాలు ఇచ్చారు. నారు మడులలో నారు తీసే వారం రోజుల ముందు 5 సెంట్లు నారు మడికి - 2 కేజీల యూరియా వేసుకుంటే నారు మొక్కలు చాలా మెత్తగా వస్తాయన్నారు. వరి ఉడిచేకునే ముందు దమ్ములో భాస్వరం సంబందించిన డిఏపీ 50 కేజీల /ఒక ఎకరానికి ఎరువులు వేసుకోవడం వల్ల మొక్కలులకు బలం చేకూరుతుంది.వరి ఉడిచే ప్రతి రైతు కాలిబాటలు తీయాలి - ఇలా తీయడం వల్ల రైతు తన పొలంలో కలుపు తీయడానికి కూలీలు తక్కువ మందిని పెట్టుకొని -ఎక్కడ కలుపు లేకుండా తక్కువ ఖర్చుతో పని అవుతుందన్నారు. కాలి బాటలు వల్ల కలుపు ఎక్కడ ఉంది అన్నది స్పష్టంగా తెలుస్తోంది. పంటకు పట్టిన తెగుళ్లను స్పష్టంగా గుర్తించి సులభంగా క్రిమి సంహారక మందులు పిచికారి చేయడానికి అవకాశం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ ఎస్.కిరణ్ కుమార్, వ్యవసాయ శాఖ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

## శాకాంబరి అలంకరణలో లక్ష్మీదేవి



**దేవరాపల్లి, జూలై 23, మేజర్‌న్యూస్:** దేవరాపల్లిలోని శ్రీదేవి, భూదేవి సమేత కళ్యాణ వెంకటేశ్వర స్వామివారి ఆలయంలో బుధవారం లక్ష్మీదేవి అమ్మవారిని శాకాంబరి రూపంలో వివిధ రకాల కూరగాయలతో అలంకరించి, లక్ష్మీ అష్టోత్తర సహస్రనామాలతో పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు చంద్రమౌళి గిరి నాగేశ్వర శర్మ మాట్లాడుతూ ఆషాడమాసంలో వచ్చే మాస శివరాత్రిని పురస్కరించుకొని అమావాస్య ముందు రోజు అమ్మవారు ప్రత్యేక అలంకరణలో భక్తులకుదర్శనం ఇచ్చారన్నారు.

## బైక్ ర్యాలీతో మార్మోగిన హరిహర వీరమల్లు నామస్మరణ



**సబ్బవరం, జూలై 23, మేజర్‌సూర్య:** సబ్బవరం మండలంలో మార్మోగిన హరిహర వీరమల్లు నామస్మరణ గురువారం దేశవ్యాప్తంగా విడుదలవుతున్న హరిహర వీరమల్లుసినిమా విజయవంతం కావాలంటూ పెందుర్తి నియోజకవర్గం లో ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. బుధవారం ఉదయం సబ్బవరం అసకపల్లి దగ్గర ప్రారంభించిన ఈ బైక్ ర్యాలీ సరిపల్లి మీదుగా పెందుర్తి చేరుకొని అక్కడినుండి సుజాతనగర్ మీదుగా ఆర్ఆర్ వెంకటాపురం చేరుకున్నారు. భారీగా తరలివచ్చిన పవన్ కళ్యాణ్ అభిమానులు మరియు జన సైనికులు వీర మహిళలు తో కలిపి ఈ ర్యాలీ కార్యక్రమం సుమారు 25 కిలోమీటర్లు కొనసాగింది. అనంతరం పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు మీడియాతో మాట్లాడుతూ నిన్నటి నుండి పెందుర్తి నియోజకవర్గంలో ఒక పండగ వాతావరణం ఏర్పడిందని, నిన్న పెందుర్తి నియోజకవర్గం లో పలు దేవాలయాల్లో సినిమా విజయవంతం కావాలంటూ పూజ నిర్వహించడంజరిగిందన్నారు. ఈరోజు ఈ బైక్ ర్యాలీతో పాటు బాణాసంచా కాల్చడం సోషల్ మీడియా ద్వారా వీరమల్లుసినిమావిజయవంతం కోసం పలు కార్యక్రమాలు చేపట్టామని అన్నారు.సంపాదించిన ప్రతి రూపాయిని పేదవాడి బాగు కోసం ఖర్చు చేసే పవన్ కళ్యాణ్ లాంటి నాయకుడు నటించిన ఈ చిత్రం తప్పనిసరిగా విజయవంతం అవ్వాలని ఆయన కోరారు. ఈ యొక్క కార్యక్రమంలో పెందుర్తి నియోజకవర్గం 3 మండలాలకు సంబంధించిన జనసేన పార్టీ నాయకులు మండల పార్టీ అధ్యక్షులు వార్డు అధ్యక్షులు సర్పంచులు ఎంపీటీసీలు మరియు వివిధ అనుబంధ సంఘాల జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు వీర మహిళలు పెద్ద సంఖ్యలో యొక్క ర్యాలీ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయడం జరిగినది.

# హెచ్ఈ మంగమ్మ పని తీరుపై ఆరా...


## - హెచ్ ఈ మంగమ్మ పై వచ్చిన కథనాలకు ఎంక్వైరీ టీం వేసాం

## - డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ అనిత

సూర్య ఎఫెక్ట్

(సూర్య" కథనానికి స్పందన)

**వజ్రపుకొత్తూరు, జూలై 23,మేజర్‌న్యూస్:** మండలంలో గోవిందపురం పీహెచ్సీలో హెల్త్ ఎడ్యుకేటర్ ( హెచ్ ఈ ) మంగమ్మ పై సూర్య లో గురువారం ప్రచురితమైన " హెచ్ ఈ (హెల్త్ ఎడ్యుకేటర్) నిర్లక్ష్యానికి మందేది?" అనే కథనంపై జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి (డిఎం హెచ్ఓ) డాక్టర్ కె.అనిత స్పందించి మంగమ్మ పనితీరు పై ఆరా తీస్తున్నట్లు తెలుస్తోంది. అలాగే పత్రికలలో మంగమ్మపై వెల్లడించిన విధుల పై నిర్లక్ష్యం, ఆమె బయోమెట్రిక్ జాబితా, తదితర అంశాలపై ప్రత్యేక విచారణ బృందం నియమించినట్లు సమాచారం. స్థానిక నాయకులు కొంతమంది ఆమె పనితీరుపై జిల్లా కలెక్టర్ కు, డి ఎం అండ్ హెచ్ ఓ కు ఫిర్యాదు చేయనున్నట్లు తెలుస్తోంది. ఏదేమైనా హెల్త్ ఎడ్యుకేషన్ మంగమ్మ వైద్యాధికారులపై చిందులు వేసిన వీడియోలు సామాజిక మాధ్యమాలలో చక్కర్లు కొట్టడంతో ఆమెపై స్థానిక నాయకులు, పలు గ్రామ ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నట్లు తెలుస్తోంది. గతంలో హెచ్ఈ మంగమ్మ మందస పీహెచ్సీలో విధులు నిర్వహించేటప్పుడు ఇదే పనితీరు కావడంతో అప్పటి డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ బొడ్డేపల్లి మీనాక్షికు కు సిబ్బంది ఫిర్యాదు చేయగా మంగమ్మ పై అప్పుడు కూడా డి ఏం అండ్ హెచ్ఓ విచారణ


హెచ్ ఈ (హెల్త్ ఎడ్యుకేటర్) నిర్లక్ష్యానికి మందేది?

బృందం నియమించారని తెలుస్తోంది. ఏదేమైనా హెచ్ ఈ మంగమ్మపై జిల్లా అధికారులు విచారణ జరిపి ఎటువంటి చర్యలు చేపడతారో వేచి చూడాల్సిందే మరి.

# అంగన్వాడీలు చిత్తశుద్ధితో సేవలందించాలి



**పలాస, జూలై 23, మేజర్‌న్యూస్:** అంగనవాడీ కేంద్రాలకు వచ్చే లబ్దిదారులకు చిత్తశుద్ధితో కూడిన సేవలందించాలని శ్రీకాకుళం జిల్లా పిడి బి.శాంతిశ్రీ కోరారు. బుధవారం పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధిలో మొగిలిపాడు ఒకటో నెంబర్ అంగన్వాడీ కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేపట్టారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మారుతున్న కాలానుగుణంగా సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించుకొని క్షేత్రస్థాయిలో అంగన్వాడీ సేవలు లబ్ధిదారులకు చేరే విధంగా సిబ్బంది కృషి చేయాలన్నారు.అంగన్వాడీ కేంద్రాల్లో లబ్ధిదారుల వివరాలు విధిగా నమోదు చేస్తూ పెరుగుదల పర్యవేక్షణ,వెయ్యి రోజుల తల్లీబిడ్డల పర్యవేక్షణపై ప్రత్యేక దృష్టి సారించి ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ నిర్మాణంలో స్త్రీ,శిశు సంక్షేమ శాఖ సిబ్బంది భాగస్వాములు కావాలని సూచించారు.క్షేత్రస్థాయిలో అంగన్వాడీ టీచర్లు పూర్వ ప్రాథమిక విద్య, ఆరోగ్యలక్ష్మి అంగన్వాడీ కేంద్రాల్లో పెరటి తోటల పెంపకాలపై శ్రద్ధ చూపించాలని పేర్కొన్నారు.సూపర్‌వైజర్లు క్షేత్రస్థాయి పర్యటనలో అంగన్వాడీ కేంద్రాల్లో ఆహారనిల్వలపై ఎప్పటికప్పుడు జిల్లా అధికారులకు తెలియజేస్తూ పౌష్టికాహారంలో ఇబ్బందులు రాకుండా చూసుకుంటూ నాణ్యమైన సేవలు అందించాలన్నారు.అంగన్వాడీ కేంద్రాల్లో అందిస్తున్న సేవలకొరకు వినియోగిస్తున్న న్యూట్రిషన్ హెల్త్ ట్రాకింగ్ సిస్టం పోషణ ట్రాకర్ అప్లికేషన్లపై పూర్తిస్థాయి అవగాహన కలిగి ఉండాలని తెలిపారు.పూర్వ ప్రాథమిక విద్యా కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. కార్యక్రమంలో కాశీబుగ్గ ప్రాజెక్ట్ అధికారి కె. పార్వతి,సూపర్‌వైజర్లు పి.గంగమ్మ,యు.లత తదితరులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా సహకరించాలి

## చింతపల్లి ఎస్ ఐ. వెంకటరమణ.



**చింతపల్లి, జూలై 23, మేజర్‌న్యూస్:** వారపు సంతలో ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా వ్యాపారులు తమ తమ దుకాణాలను ప్రధాన రహదారి కి దూరంగా ఏర్పాటు చేసుకోవాలని చింతపల్లి ఎస్ ఐ వెంకటరమణ అన్నారు. బుధవారం చింతపల్లి వారపు సంతలో ట్రాఫిక్ సమస్య క్రమబద్ధీకరణకు అల్లూరి జిల్లా ఎస్ పి., అమిత్ బర్దర్., స్థానిక ఏ ఎస్పీ., నవజ్యోతి మిశ్రా ఆదేశాలతో, సీఐ. ఎం వినోద్ బాబు సూచనల మేరకు సీఆర్పీఎఫ్, సివిల్ పోలీస్ సిబ్బంది తో కలిసి ఆయన వారపు సంత మార్కెట్ వద్ద ట్రాఫిక్ కు అంత రాయం లేకుండా పటిష్ట చర్యలు చేపట్టారు.అలాగే రహదారి కిరువైపులా దుకాణాలు ఏర్పాటు చేసుకునే చిరు వ్యాపారులతో మాట్లాడి, దుకాణాలను ట్రాఫిక్ సమస్య లేకుండా ఉండేలా ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెరుగుతున్న జనాభా కు అను గుణంగా వ్యాపార కార్య కలాపాలు పెరిగిన నేపథ్యంలో ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా వ్యాపారులు సహకరించాలని కోరారు. వాహనాల రాకపోకలకే గాక వారపు సంత లకు వచ్చే వినియోగదారులకు ఎటువంటి ఇబ్బందులు తలె త్తకుండా దుకాణాలు ఏర్పాటు చేసుకుని వ్యాపారాలు నిర్వ హించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిఆర్పిఎఫ్, సివిల్ పోలీసులు పాల్గొన్నారు.

# పేటలో కుంభవృష్టి...

## - పల్లప్రాంతాలన్నీ జలమయం

## - బజార్లో మోకాళ్ళలోతనీరు..

## - ప్రధాన రోడ్డు మార్గం కాలువలా ప్రవాహం.



**నరసన్నపేట, జూలై 23, మేజర్‌న్యూస్:** నరసన్నపేట పట్టణంలో బుధవారం మధ్యాహ్నం కురిసిన వర్షానికి పల్లప్రాంతాలన్నీ జలమయ మయ్యాయి. బజారు ప్రాంతంలో మోకాలు లోతు నీరు చేరి వ్యాపారులు ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. సుమారు రెండు గంటల పాటు కుంభవృష్టి కురిసింది. గాంధీనగర్ రెండవ వీధిలో ఇళ్లలోకి వర్షపు నీరు చేరింది. దాదాపు పట్టణంలోని వీధులన్నీ వర్షపు నీటితో నిండిపోయాయి. స్థానిక తహసిల్దార్ కార్యాలయం వద్ద వర్షపు నీరు వల్ల రాకపోకలకు తీవ్ర ఇబ్బంది ఏర్పడింది. పల్లిపేట జంక్షన్ ప్రాంతంలో రోడ్డుపై ఉధృతంగా నీరు ప్రవహించింది. వర్ష బీభత్సానికి జనజీవన స్తంభించింది. ఆర్టీసీ కాంప్లెక్స్ ప్రాంతంలో నీరు భారీగా చేరింది. ప్రధాన రోడ్డు మార్గంలో వర్షం నీరు పెద్ద కాలువలను తలపించింది. పొలాల్లో నీరు చేరి చెరువులను తలపించాయి. వ్యవసాయానికి ఈ వర్షం ఉపయోగపడుతుందని రైతులు ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు.

# ఆశ్రమాల్లో జ్వరాల విజృంభణ

## మంచం పట్టిన విద్యార్థులు



**అరకులోయ, జూలై 23, మేజర్‌న్యూస్:** అరకులోయ మండలంలోని ప్రభుత్వ గిరిజన సంక్షేమశాఖ ఆశ్రమోన్నత పాఠశాలల్లో జ్వరాలు విజృంభించాయి. దీంతో ఆశ్రమాల్లో ఉంటూ విద్యనభ్యసిస్తున్న గిరిజన విద్యార్థినీ,విద్యార్థుల ఆరోగ్య పరిస్థితి ఆందోళనకరంగా తయారయింది.ఆశ్రమోన్నత పాఠశాలల్లోని గిరిజన విద్యార్థినీ,విద్యార్థులు గత నాలుగు రోజుల నుంచి జ్వరాలతో బాధపడుతున్నారు.జ్వరాల బారిన పడ్డ విద్యార్థినీ, విద్యార్థులు ములుగుతూ మంచం పట్టారు.గత కొద్ది రోజులుగా జ్వరాలతో బాధపడుతున్న విద్యార్థినీ, విద్యార్థులను ఆశ్రమోన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు,హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్స్ స్థానిక వైద్య విధాన పరిషత్ ఏరియా ఆసుపత్రికి ప్రతిరోజు ప్రైవేటు వాహనాలపై తీసుకువెళ్లి చికిత్సలు చేయిస్తున్నప్పటికీ జ్వరాలు తగ్గుముఖం పట్టడం లేదు.మండల పరిధిలోని రవ్వలగుడ ప్రభుత్వ గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమోన్నత పాఠశాల,స్థానిక ప్రభుత్వ గిరిజన సంక్షేమ కేంద్రీకృత ఆశ్రమోన్నత బాలుర పాఠశాల,గురుకుల బాలుర పాఠశాల,ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో చదువుకుంటున్న గిరిజన విద్యార్థినీ,విద్యార్థులు జ్వరాల బారిన పడ్డారు. జ్వరాలతో బాధపడుతున్న గిరిజన విద్యార్థినీ,విద్యార్థుల ఆరోగ్యంపై శ్రద్ధ చూపాలని విద్యాసంస్థల నిర్వాహకులకు ఎమ్మెల్యే రేగం.మత్స్యలింగం ఆదేశించారు.జ్వరంతో బాధపడుతున్న విద్యార్థిను ఎమ్మెల్యే పరామర్శించి వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని సూచించారు.

# వరి నారు మళ్లను ఆశించిన తెగుళ్లు




**రావికమతం, జూలై 23, మేజర్‌న్యూస్:** మండలంలో దొండపూడి గ్రామంలో వరి నారు మళ్లకు తెగుళ్లు ఆశించాయని మండల వ్యవసాయ శాఖ అధికారి రమేష్ బాబు తెలిపారు. బుధవారం ఆయన పొలం పిలుస్తుంది కార్యక్రమంలో భాగంగా దొండపూడి లో పర్యటించారు. దీనిలో భాగంగా వరి నారుమళ్ళకు అగ్గి తెగులు పొడ తెగులు ఆశించేయని రైతులకు తెలిపారు తక్షణం మేల్కొనకపోతే వరి నారు ఎదుగుదల ఆగిపో తుందని తెలిపారు అగ్గి తెగులు నివారణకు ట్రై సైక్లోజల్ , పొడ తెగులు నివారణకు హెక్షకొనాజోల్ మందును పిచికారి చేయాలని సూచించారు..

# కలకలం రేపిన పసికందు మృతదేహం



**కశింకోట, జులై 23, మేజర్‌న్యూస్:** కశింకోటలో పసికందు మృతదేహం కలకలం రేపింది. స్థానిక పంచాయతీ కార్యాలయం సమీపంలో ఉన్న మురుగు కాలవలో పసికందు మృతదేహాన్ని స్థానికులు గుర్తించారు.స్థానిక ఐసిడిఎస్ అధికారులకు,పోలీసులకు సమాచారం అందించారు. అభం,శుభం తెలియని చిన్నారి మృతదేహాన్ని మురుగు కాలంలో చూసి స్థానికులు చలించికుపోయారు.పేగు బంధాన్ని సైతం లెక్కచేయకుండా మురుగు కాల్వలో పసికందును విసిరేసిన జాలి లేని తల్లినీ నిందించారు.ఇదేనా మాతృమూర్తి ప్రేమంటే అంటూ అసహనం వ్యక్తం చేశారు.పంచాయతీ కాలువలోపసికందు మృతదేహాన్ని ఎవరు పడేసారన్న అంశంపై ఐసిడిఎస్,పోలీస్ అధికారులు ఆరా తీస్తున్నారు.ఇటీవల పురుడు పోసుకున్న తల్లుల జాబితాను సేకరిస్తున్నారు.

# అధిక బరువు బెంజి లారీలు రాకపోకలతో లక్ష్మి పేట రహదారి చింద్రం

**పెదబయలు, జులై 23, మేజర్‌న్యూస్:** మండలంలోని లక్ష్మీపేట రోడ్డులో భారీ బెంజి వాహన లారీలు రాకపోకలు సాధించడం వలన రహదారులు చిం ద్రమౌతున్నాయని లక్ష్మీపేట పంచాయతీ పీసా కమిటీ అధ్యక్షులు కాకారి గిరిబాబు ఆవేదన వ్యక్తం చేశారు ఆయన బుధవారం విలేకరులతో మాట్లాడుతూ మారుమూల ప్రాంతాలలో నిర్మాణం జరుగుతున్న రహదారులకు ఈ భారీ వాహనాలకు అధిక బరువు వేసి రాకపోకలు సాగించడం వలన మాల గుమ్మి మలుపు వద్ద పూర్తిగా రోడ్డు ధ్వంసమైందని ఆయన తెలిపారు



అలాగే అల్లంపుట్ నుండి క ప్పాడ గాటి వరకు సిమెంట్ రోడ్లు కూడా శిథిలమవుతున్నాయని ఆయన అన్నారు లక్ష్మీపేట తారు రోడ్డు రెండవసారి నిర్మాణం చేపట్టి న అనతి కాలంలోనే రహదారి మరమ్మతులు గురి అవ్వడం గుత్తి దారుచే పట్టిన రోడ్డు నిర్మాణం నాణ్యత లేదని చెప్పడానికి ఇదే నిదర్శనం అని ఆయన పేర్కొన్నారు ప్రజలకు చిరు వాహనాలు తిరగడానికి అనువుగా ఉండాలంటే భారీ వాహనాలు రాకపోకలను అధికారులు తగ్గించాలని ఆయన కోరారు రోడ్ల నిర్మాణం కోసం ఈ భారీ వాహనాలు మెటీరియల్ తరలించడానికి రోజుకు పదుల సంఖ్యలో వాహనాలు తిరుగుతుండడం వలన రహదారి రెండు మూడు నెలల్లోనే పూర్తిగా చంద్రమౌతాయని ఆయన ఆరోపించారు కావున ఈ విషయంపై ఉన్నత అధికారులు స్పందించి భారీ వాహనాలను వేరే రోడ్డు వైపు మళ్లించి రోడ్డు మెటీరియల్ తరలించేలా చర్యలు చేపట్టాలని ఆయన కోరారు.

# 20 అడుగుల మట్టి విగ్రహాన్ని ప్రతిష్ఠించేందుకు ఏర్పాట్లు

## గోడ పత్రికను విడుదల చేసిన కౌన్సిలర్ రాజేష్ బాబు



**నర్సీపట్నం, జూలై 23, మేజర్‌న్యూస్:** నర్సీపట్నం లోని అయ్యరక వీధి, అబీద్ సెంటర్ వద్ద శ్రీ నూకాంబిక యూత్ ఆధ్వర్యంలో శ్రీశ్రీశ్రీ సిద్ధి వినాయక చవితి మహోత్సవములు – 2025ను అత్యంత భక్తిశ్రద్ధలతో, వైభవోపేతంగా నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా బుధవారం మున్సిపాలిటీ కౌన్సిలర్ చింతకాయల రాజేష్ ఉత్సవాల పోస్టర్ మరియు గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ రాజేష్ మాట్లాడుతూ, గత నాలుగేళ్లుగా పర్యావరణ పరిరక్షణలో భాగంగా మట్టి విగ్రహాన్ని ప్రతిష్టించి ఈ ఉత్సవాలను నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఇదే సంకల్పంతో ఈ సంవత్సరం సుమారు 20 అడుగుల ఎత్తైన మట్టి విగ్రహాన్ని ప్రతిష్ఠించేందుకు ఏర్పాట్లు పూర్తయ్యాయని పేర్కొన్నారు. ఈసారి వినాయక నవరాత్రులు అత్యంత అట్టహాసంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. యూత్ ప్రెసిడెంట్ కర్రి చిన్న వివరిస్తూ, ఆగస్టు 27, 2025 – బుధవారం ఉదయం 10:00 గంటలకు శ్రీ సిద్ధి వినాయక స్వామివారి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం ఘనంగా నిర్వహించనున్నారు. 25వేల మందికి అన్నదాన కార్యక్రమం కూడా ఏర్పాటు చేస్తున్నట్లు కమిటీ తెలిపింది. ఈ కార్యక్రమంలో నూకాంబిక యూత్ కమిటీ నెంబర్స్, కర్రీ అప్పారావు, పెదిరెడ్ల జోగారావు, పెదిరెడ్ల కిరణ్ కుమార్, లంక వెంకటేష్.,చిత్తా అప్పారావు తదుపరులు పాల్గొన్నారు.

# క్లోరినేషన్ సమస్యకు శాశ్వత పరిష్కారం

## ఏ. కొత్తపల్లి సర్పంచ్ చింతల సత్య వెంకటరమణ



**దేవరాపల్లి, జూలై 23, మేజర్‌న్యూస్:** గ్రామ పంచాయతీ ప్రజలకు మెరుగైన త్రాగునీటిని అందించేందుకు మండలంలోని ఏ. కొత్తపల్లి గ్రామ సర్పంచ్ బుధవారం చర్యలు చేపట్టారు.పంచాయతీలో గల మూడు( పండూరి పాలెం, సంజీవపురం) శివారు గ్రామాల వాటర్ ట్యాంకులకు ఇన్ లైన్ క్లోరినేషన్ బిగించి, ప్రజలందరికీ ఆరోగ్యకరమైనటువంటి మంచి అందించేందుకు, పైప్ లైన్ ఏర్పాటు చేసి, ఈ వ్యవస్థను ప్రారంభించారు. దీంతో పంచాయితీ వాసులకు ఆరోగ్యకరమైనటువంటి మంచి నీరుఅందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఉదయ భాస్కర్, ఇంజనీరింగ్ అసిస్టెంట్, క్లాప్ మిత్ర, పంచాయతీ సిబ్బంది, గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

# రేపు విద్యుత్తు సరఫరాకు అంతరాయం

**అనకాపల్లి ప్రతినిధి, జూలై 23, మేజర్‌న్యూస్:** మండలంలోని కొత్తూరు పంచాయతీ పరిధిలోని 33 /11 కేవీ కసింకోట సబ్‌స్టేషన్ మరమ్మతులు, హెచ్ టి/ ఎల్ టి లైన్లు కింద ఉన్న చెట్టుకొమ్మలు తొలగింపు కారణంగా కొత్తూరు సెక్షన్ కార్యాలయం పరిధిలో గల కొత్తూరు, సత్యనారాయణ పురం, మూలపేట, వేటజంగాలపాలెం, కూండ్రం, కుంచంగి రొంగలివాని పాలెం, సంపతిపురం, పిసినికాడ గ్రామాలకు శుక్రవారం ఉదయం 8 నుండి మధ్యాహ్నం 1 గంటల వరకు గృహ అవసరాలు, వ్యవసాయ విద్యుత్ సరాఫరాలను నిలిపివేయడం జరుగుతుందని కశింకోట డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎస్ రామకృష్ణ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. కావున వినియోగదారులు అందరూ సహరించాలని ఆయన కోరారు.

# సంతోషిమాత శ్రావణమాస ఉత్సవాల కరపత్రిక ఆవిష్కరణ



**అనకాపల్లి ప్రతినిధి, జూలై 23, మేజర్‌న్యూస్:** శ్రావణమాస శుభ మహోత్సవములు సందర్భంగా సంతోషిమాత శ్రవణ మాస ఉత్సవాల నిర్వహణ కార్యక్రమాలు నిర్వహిస్తున్న సందర్భంగా స్థానిక రింగ్ రోడ్డు లో గల జనసేన పార్టీ కార్యాలయంలో జనసేన పార్టీ అనకాపల్లి ఇంచార్జ్ రాంకీ చేతుల మీదుగా శ్రీశ్రీశ్రీ సంతోషిమాత అమ్మవారి శ్రావణమాస మహోత్సవముల కరపత్రం విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు ద్వారపురెడ్డి పరమేశ్వర రావు , జనరల్ సెక్రెటరీ నాగేశ్వర రావు , వేమగిరి సత్యనారాయణ స్వామి చైర్మన్ అప్పికొండ గణేష్ మంగ ఈశ్వర్ భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు ఇతర డైరెక్టర్లు సంతోషిమాత ఆలయకార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# భవనాలు, ఇల్లు, కోల్పోయిన వారికి నగదు జమ



**మునగపాక, జులై 23, మేజర్‌న్యూస్:** మండల కేంద్రమైన మునగపాక తాసిల్దార్ కార్యాలయంలో బుధవారం తాహ సిల్దార్ పి సత్యనారాయణ అధ్యక్షతన ఇల్లు భవనాలు కోల్పోయిన బాధితులతో సమావేశం నిర్వహించారు, రోడ్డు విస్తరణకు స్వచ్ఛందంగా 41 మంది బాధితులు ముందుకు వచ్చారు, వారికి త్వరలో వారి అకౌంట్లో ప్రభుత్వం నగదు జమ చేస్తుందని అన్నారు, ఈ బాధితులు వీలు చూసుకుని కాళీ చేయవలసిందిగా కోరారు, ఈ సమావేశంలో డిప్యూటీ తాసిల్దార్ మురళీధర్, ఆర్ఐ కృష్ణవేణి, వీఆర్వోలు రమేష్, సురేష్, నూక సూరి, కన్నారావు, మహేష్, బాధితులు సూరిశెట్టి కన్నారావు, ఆడారి శ్రీరామ్ మూర్తి, పలమరశెట్టి వేణుగోపాల్, పెతకం శెట్టి రమణ జి, తదితరులు పాల్గొన్నారు.

# ఆగస్టు 15 నుండి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం

**మునగపాక, జులై 23, మేజర్‌న్యూస్:** మండలం గొల్లల పాలెం గ్రామపంచాయతీ పరిధిలో కూటమి ప్రభుత్వం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం బుధవారం ప్రతి ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమాన్ని నిర్వహించారు రాష్ట్ర తెలుగుదేశం



కార్యనిర్వాహక కార్యదర్శి కర్రి సాయి కృష్ణ, రాష్ట్ర గవర కార్పొరేషన్ డైరెక్టర్ భీమర శెట్టి శ్రీనివాసరావు, అనకాపల్లి జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు ఆడారి మంజు, పాల్గొని మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ఉచిత గ్యాస్, తల్లికి వందనం, మహిళలకు ఉచిత బస్ ప్రయాణం,మన కూటమి ప్రభుత్వం అందిస్తుంది అన్నారు,మండల తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు అధ్యక్షులు పెంటకోట విజయ అధ్యక్షతన జరిగిన సమావేశంలో సబ్బి శ్రీనివాసరావు,పెంటకోట శ్రీరామ్ మూర్తి, మల్ల శేషు,శంకర్రావు, గ్రామ సర్పంచ్ మొల్లి వెంకనాయుడు, మొల్లి అప్పలరాజు,రామకృష్ణ వెంకటలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## బాబు షూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమం



**సంతబొమ్మాళి, జులై 23, మేజర్‌న్యూస్:** మండలంలో పాలతలగం, ఆర్ హెచ్ పురం, జగన్నాథపురం గ్రామపంచాయతీలో, బాబు షూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమం వైస్సార్సీపీ మండల పార్టీ అధ్యక్షులు బుడ్డా మోహన్ రెడ్డి అధ్యక్షతన ఈ కార్యక్రమం నిర్వహించారు. మోహన్ రెడ్డి మాట్లాడుతూ చంద్రబాబు ఇచ్చిన అబద్ధపు హామీల వల్ల మహిళలు, రైతులు, ప్రజలు మోసపోయారని, చంద్రబాబు ఇచ్చిన హామీలు అమలు చేయాలని గ్రామాలకు వచ్చే తెలుగుదేశం నాయకులను నిలదీయాలని పిలుపునిచ్చారు .ఈ కార్యక్రమంలో వైస్సార్సీపీ సీనియర్ నాయకులు కెళ్ళి జగన్నాయకులు (గోవింద్) ,సంతబొమ్మాళి మండలం ఎంపీపీ ప్రతినిధి మేరుగు అప్పారావు, వైస్ ఎంపీపీ ప్రతినిధి నక్క భీమారావు, మార్పు నాగభూషణ్,నక్కట్ల అప్పన్న,ఎన్ని మన్మధరావు, సూరడ రాజారావు, జోగి రాములమ్మ, జొన్న సవర్ రాజు,నాయకులు,కార్యకర్తలు,పాల్గొన్నారు.

## సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం



**నందిగాం, జూలై 23, మేజర్‌న్యూస్:** రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు కింజరాపు అచ్చంనాయుడు ఆదేశాలు మేరకు నందిగాం మండలం పెద్దబానాపురం పంచాయితీ లో గల విజయ వంతంగా చేసారు. ఈ సందర్భంగా గ్రామంలో ఉండే ప్రజలకు కూటమి ప్రభుత్వం ఇచ్చే సంక్షేమ పథకాల కోసం ఇవ్వాల్సిన సంక్షేమ పథకాల కోసం వివరించారు. ఈ కార్యక్రమంలో కొత్తగ్రహారం మాజీ సర్పంచ్ బర్లచంద్రకళ కిష్టమ్మ,సీనియర్ కార్యకర్తలు తొంప మల్లేష్, గుమ్మిడి రాజరావు, గుమ్మిడి కురమయ్య, గొల్లూరు. నారాయణ, గొల్లూరు ఇంద్రతనయ, బాలముకుందరావు, కొండాల. మన్మధరావు, కూర్మారావు మరియు దుంప క్రిష్ణారావు పాల్గొని ఘనంగా నిర్వహించడం జరిగింది.

## పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

### మల్లవరం అంగన్వాడి కార్యకర్త చిలకమ్మ



**చింతపల్లి, జూలై 23, మేజర్‌న్యూస్:** పౌష్టికాహారం తోనే సంపూర్ణ ఆరో గ్యం లభిస్తుందని, లబ్ధిదారులు సద్వి నియోగం చేసుకోవాలని, మల్లవరం అంగన్వాడీ కార్యకర్త కిల్లో చిలకమ్మ అన్నారు. ఆ గ్రామాన్ని సందర్శించిన పాత్రి కేయులతో ఆమె మాట్లాడు తూ ఐసిడిఎస్ ఆధ్వర్యం లో పని చేస్తున్న అంగన్వాడీ కేంద్రాల ద్వారా బాలింతలు, గర్భిణీలు, శిశువులు, చిన్నారులు, పౌష్టికాహారం అందిం చడమే లక్ష్యం అన్నారు. అలాగే శిశువులు, చిన్నారులకు ప్రాథ మిక విద్యను అందిస్తున్నా మన్నారు. గర్భిణీలు, బాలింతలకు పౌష్టికా హారాన్ని ఇళ్లకే ఇవ్వడం జరుగు తుందన్నారు. చిన్నారులకు విద్యతో పాటు పౌష్టికాహారాన్ని అంగన్వాడి కేంద్రంలోనే, వండి పెట్టడం జరుగు తుందని ఆమె తెలిపారు. ఈ కార్య క్రమంలో అంగన్వాడి ఆయా వంతల కొండమ్మ పాల్గొన్నారు.

# మున్సిపల్ కమిషనర్ రామారావు ఏక పక్ష నిర్ణయం సహేతుకం



**పలాస, జూలై 23, మేజర్‌న్యూస్:** పలాస కాశీబుగ్గ పురపాలక సంఘ కార్యాలయ భవనంలో బుధవారం మున్సిపల్ సాధారణ సమావేశం చైర్మన్ బళ్ళ గిరిబాబు అధ్యక్షతన జరిగింది.సమావేశం నుంచి వైసీపీ సభ్యులు వాకౌట్ చేశారు.వైసీపీ సభ్యులు మూకుమ్మడిగా తయారు చేసిన డీసెంట్ పత్రాలను చైర్మన్ బల్ల గిరిబాబు, మున్సిపల్ కమిషనర్ ఎన్ రామారావుకు అందజేశారు.సమావేశం ప్రారంభం కాక ముందే వైసీపీ సభ్యులు దుర్గాశంకర్ పండా,పిచ్చుక అజయ్, పప్పల ప్రసాద్,మీసాల సురేష్ బాబు మాట్లాడుతూ మున్సిపల్ పాలకవర్గం ఏర్పాటు జరిగి నాలుగేళ్లు గడిచినా కౌన్సిలర్లు ప్రతిపాదించిన అభివద్ధి పనులు జరగడం లేదని,గత సమావేశాలలో ఆశీలు పాట వివరాలు, పారిశుధ్య వాహనాలు పరిస్థితి, ఖర్చు వివరాలు, వార్డులలో అభివద్ధి పనులు జాబితాలను అడిగినప్పటికీ అధికారులు నుంచి కౌన్సిలర్లుకు ఎటువంటి సమాచారం ఇవ్వడం లేదన్నారు. వార్డులలో తాము ప్రతిపాదించిన పనులు పక్కన పెట్టి ఎవరో చెప్పిన పనులు అజెండాలో పొందుపరిచి సమావేశాలకు ఆహ్వానిస్తున్నారని మీరు ఇష్టమెచ్చినట్లు తయారు చేస్తే తాము ఆమోదం తెలపాలా అని ప్రశ్నించారు.ప్రజల ఓట్లతో గెలిచిన కౌన్సిలర్లు మీ కంటికి ఎలా కనిపిస్తున్నారని నిలదీశారు.ప్రజలు తమ వార్డులలో గల సమస్యలు తమకు చెప్పుకుంటారని,ఆయా సమస్యల పరిష్కారానికి,అభివద్ధి పనులపై ప్రజలు కోరుకునే విదంగా తాము ప్రతిపాదనలు పంపితే ఆయా అభివద్ధి పనుల చేయకుండా ఎవరో చెప్పిన పనులు అజెండాలో పెడితే ప్రజలకు మేము ఏమి సమాదానం చెప్పుకోవాలని,వార్డులలో తలెత్తుకొని తిరగలేక పోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో ఒక్క అభివృద్ధి పని అయినా టేబుల్ అజెండాగా పెట్టాలని బ్రతిమిలాడినా పెట్టిన దాఖలాలు లేవని,నేడు ఎవరో చెప్పిన పనులు కౌన్సిలర్లుకు తెలియకుండా ఆయా వార్డులలో చేపట్టేందుకు అజెండాలో పెట్టడమేమటని ప్రశ్నించారు.మున్సిపల్ కమీషనర్ రామారావు కౌన్సిలర్ల ప్రతిపాదనలను పక్కన పెట్టి,ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని,వార్డులలో పర్యటించిన సమయంలో కూడా కౌన్సిలర్లుకు సమాచారం ఇవ్వడం లేదని,మున్సిపల్ అధికారులు తీరుకు నిరసనగా తాము వాకౌట్ చేసి డీసింట్ తెలియజేస్తున్నామని అన్నారు.దీనిపై కమీషనర్ నడిపేన.రామారావు సమాధానం చెబుతూ తాము అభివృద్దే ధ్యేయంగా పనిచేస్తున్నామని, కౌన్సిలర్లుకు తెలియకుండా ఏ పని జరగదన్నారు. చైర్మన్ బళ్ళ గిరిబాబు మాట్లాడుతూ కౌన్సిలర్లు ప్రతిపాదనతో పాటు నా యెక్క ప్రతిపాదన,గ్రీవెన్స్ పర్యటనలో వచ్చి ఫిర్యాదులు మేరకు అన్ని ప్రతిపాదనలతో అజెండా తయారు చేయడం జరిగిందని,ఆయా పనులు గతంలో కౌన్సిలర్లు ప్రతిపాదించిన పనులేనని అన్నారు.అనంతరం జరిగిన సమావేశంలో కౌన్సిలర్ గురిటి సూర్యనారాయణ మాట్లాడుతూ సమావేశాలకు వైసీపీ నాయకులు వాకౌట్ చేసి అజెండాను వాయిదా వేయడం బాధాకరమని,దీని వల్ల మున్సిపాలిటీ అభివృద్ధి నిలిచిపోతుందన్నారు. చైర్మన్ గిరిబాబు మాట్లాడుతూ వైసీపీ సభ్యులు వాకౌట్,పనులు వాయిదా వేయమని చెప్పిన మేరకు 15వ ఆర్థిక సంఘం నిధులు నుంచి అజెండాలో పొందుపరిచిన 40 వ అంశంలో ఉన్న 15 పనులను వాయిదా వేస్తున్నామని చెప్పారు.మరో సమావేశంలో సభ్యులు అందరి అభిప్రాయం మేరకు ఆ పనులకు ఆమోదం తీసుకొని చేపట్టడం జరుగుతుందన్నారు.కౌన్సిలర్ జోగ త్రివేణి మాట్లాడుతూ ఎంపి ల్యాండ్స్ పనులు టెండర్లు పిలిచినప్పటికీ ఎందుకు చేపట్టడం లేదని ప్రశ్నించారు.దీనికి డిఇ కనకరాజు సమాధానం చెబుతూ ఎంపి ల్యాండ్స్ నుంచి 72 పనులకు టెండర్లు పిలవగా 12 పనులకు మాత్రమే టెండర్లు వేశారని,మిగిలిన పనులకు టెండర్లు ఎవరైనా వేస్తే ఆయా పనులు చేపట్టడం జరుగుతుందన్నారు.ఈ సమావేశంలో వైస్ చైర్మన్ బోర బుజ్జి,కౌన్సిలర్ల గుజ్జు జోగారావు,బెల్లాల శ్రీను,సవర సోమేశ్వరరావు, శర్వాణ.గీత,బళ్ల రేవతి,బోర చంద్రకళ,బడగల సుజాత,కో ఆప్షన్ సభ్యుడు బమ్మిడి సంతోష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యాశాఖ కార్యాలయాల ఆకస్మిక తనిఖీ



**అరకులోయ, జూలై 23, మేజర్‌న్యూస్:** గిరిజన ప్రాంతంలోని మండల విద్యాశాఖ కార్యాలయాలను ప్రాంతీయ పాఠశాల విద్యా సంయుక్త సంచాలకులు (ఆర్జేడి) కె.విజయభాస్కర రావు బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.ముందస్తు సమాచారం లేకుండా విద్యాశాఖ రీజనల్ జాయింట్ డైరెక్టర్ ఏజెన్సీలో విస్తృతంగా పర్యటించి తనిఖీ కార్యక్రమాలు చేపట్టి అందర్నీ ఆశ్చర్యంలో ముంచెత్తారు. గిరిజన ప్రాంతం ముఖ ద్వారమైన అనంతగిరి మండల విద్యాశాఖ కార్యాలయాన్ని మొట్టమొదటిసారిగా తనిఖీ చేసిన ఆర్ జె డి ఆ తరువాత అరకులోయ,డుంబ్రిగుడ, పెదబయలు మండల విద్యాశాఖ కార్యాలయాల్లో తనిఖీలు నిర్వహించారు. ఆయా మండల విద్యాశాఖ కార్యాలయాల నిర్వహణకు సంబంధించిన రికార్డులను ఆయన క్షుణంగా పరిశీలించి పలు సూచనలు చేశారు.ఈ తనిఖీల్లో భాగంగా పాఠశాలల్లో విద్యార్థుల విద్యాభ్యాసం, ఉపాధ్యాయుల పాఠ్యాంశాల బోధనలపై ఆయన ఆరా తీశారు.ఈ సందర్భంగా విద్యాశాఖ ప్రాంతీయ సంయుక్త సంచాలకులు కె. భాస్కరరావు మాట్లాడుతూ ఉపాధ్యాయులు తప్పనిసరిగా సమయపాలన పాటించాలని ఆదేశించారు.ముఖ్యంగా ముఖ ఆధారిత హాజరు (ఫేషియల్ అటెండెన్స్)నిర్దేశిత సమయంలో వేసుకోవాలని ఆయన సూచించారు.గిరిజన ప్రాంతంలో విద్యా ప్రమాణాల మెరుగు కోసం మండల విద్యాశాఖ అధికారులతో ాపాటు ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ కనబరచాలన్నారు.ఇకపై విద్యాభివృద్ధి కోసం పాఠశాలలను తరచూ తనిఖీ చేస్తామని ప్రాంతీయ పాఠశాల విద్యా సంయుక్త సంచాలకులు కె.భాస్కరరావు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులు వంతల.త్రినాధరావు,పి. భారతిరత్నం,మండల స్కూల్ కాంప్లెక్స్ క్లస్టర్ రిసోర్స్ పర్సన్స్ వాసుదేవ్,శ్యాంసుందర్, రమేష్,బలరాం,మాణిక్యమ్మ, పద్మ, పలువురు ఉపాధ్యాయులు,బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

## ఉచిత ఇసుక విధానంపై ఆరోపణలు తగవు

### -కూటమి ప్రభుత్వానిది పారదర్శక పాలన



**ఆమదాలవలస, జూలై 23, మేజర్‌న్యూస్:** ఉచిత ఇసుక విధానం ద్వారా ఎంతో మంది పేదవారు, నిర్మాణ రంగం భవన నిర్మాణాలు చేస్తుంటే అది చూసి ఓర్వలేని వైసీపీ నాయకులు విమర్శలు చేస్తున్నారని టిడిపి సీనియర్ నాయకులు మొదలవలస రమేష్ అన్నారు. ఆమదాలవలస టీడీపీ కార్యాలయంలో బుధవారం మీడియాతో మాట్లాడుతూ మాజీ ఉపముఖ్యమంత్రి ధర్మాన కృష్ణదాస్ అధికారంలో ఉన్నప్పుడు ఆయన తనయుడు చేసిన దురాగతాలు గుర్తు లేదా అని ప్రశ్నించారు. ఇల్లు కట్టుకునేవాడు పదివేలు ఇస్తే ట్రాక్టర్ ఇసుక గతంలో దొరికేది కాదని, ఇప్పుడు పేదవారు స్వచ్ఛందంగా ఇసుక తీసుకువెళ్లి నిర్మాణాలు చేసుకుంటూ ఉపాధి పొందుతున్నారని అన్నారు. వైసిపి అధినేత నుంచి ఈ కార్యకర్త వరకు అవినీతి అక్రమాలుతో గత ఐదేళ్లు ధనార్జన చేశారని విమర్శించారు. గత ఐదేళ్లు నీ కుమారుడు చేసిన అవినీతి నీకు తెలియదా అన్నారు. ఇప్పుడు జిల్లా అధ్యక్షునిగా అక్కడ ఉండకుండా ఆముదాలవలస లో పర్యటించి ఎమ్మెల్యే కూన రవికుమార్ ను విమర్శించే అర్హత మీకు లేదన్నారు. జనం మీరు చేసిన పనులు చూసి విస్తు పోయారని అది మీరు గ్రహించాలన్నారు. కూటమి ఏడాది పాలనపై ప్రజల ముందుకు వెళ్లి మేము చేసిన అభివృద్ధిని వివరించి ప్రజల మన్నలను పొందుతున్న తెలుగుదేశం పార్టీని విమర్శించే హక్కు లేదని తెలిపారు. వైసీపీలో మూడు వర్గాలుగా చేరి మూడు రకాల మాటలు మాట్లాడి ప్రజలను తప్పుదారి పట్టించ వద్దని హితవు పలికారు. పాతూరులో ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనలతో ఇసుకను భోగాపురం ఎయిర్పోర్ట్ కు తరలిస్తుంటే దానిపై విమర్శలు చేయడం సరికాదన్నారు. ఈ సమావేశంలో టిడిపి పట్టణ పార్టీ అధ్యక్షులు సంపదరావు మురళీధర్ రావు, మండల పార్టీ అధ్యక్షులు నూక రాజు, పిఎసిఎస్ అధ్యక్షులు శిమ్మ మాధవి, ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ అప్పారావు, టీడీపీ నాయకులు గురుగుబెల్లి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

## కేరళ మాజీ ముఖ్యమంత్రి వి. ఎస్. అచ్చుతానందన్‌కు సీపీఎం నివాళి



**అచ్చుతాపురం, జూలై 23, మేజర్‌న్యూస్:** అచ్చుతానందన్ మృతికి సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళి అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం సీనియర్ నాయకులు క|రి. అప్పారావు మాట్లాడుతూ అచ్యుతానందన్ మృతి కమ్యూనిస్టు పార్టీకి తీరనిలోటని తాను నమ్మిన సిద్ధాంతం కోసం కడవరకు ఉన్నారని 2006 నుండి 2011 వరకు లో కేరళ రాష్ట్రంలో మచ్చలేని ముఖ్యమంత్రిగా పనిచేశారని ఎమర్జెన్సీ కాలంలో అనేక నిర్బంధాలను తట్టుకొని ప్రజా పోరాటమే ఊపిరిగా క్రింది స్థాయి నుంచి ముఖ్యమంత్రి స్థాయికి ఎదిగారని సమసమాజ నిర్మాణం కోసం పనిచేశారని ఆయన ఆశయ సాధనకు ప్రజా సమస్యలపై ప్రజలను ఐక్యం చేసి పోరాటాలు నిర్వహించాలని తెలిపారు ఈ కార్యక్రమంలో సిపిఎం అచ్చుతాపురం కన్వీనర్ ఆర్ .రాము, సీనియర్ నాయకులు కే. రామసదాశివరావు ,ఎస్. కన్నంనాయుడు ,కోంద్రపు. సోము నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపిటిసిల గౌరవ వేతనం మంజూరు చేయాలి



**మునగపాక, జూలై 23, మేజర్‌న్యూస్:** మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం సర్వసభ్య సమావేశంలో ఎంపీపీ మళ్ల జయలక్ష్మి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎంపీటీసీలు అందరూ గౌరవ వేతనం వెంటనే మంజూరు చేయాలని ప్రజా ప్రతినిధులు అందరూ తీర్మానించారు, అలాగే సమావేశానికి లేటుగా వచ్చిన మండల అధికారులపై సర్పంచులు ఎంపీటీసీలు ఆగ్రహం వ్యక్తం చేశారు, అలాగే ఎంపిటిసిలు మద్దాల వీరి నాయుడు,సూరిశెట్టి రాము, ఎంఈఓ లను మండల మొత్తం మీద ఎంతమందికి మంజూరయ్యాయో అడగగా సరైన సమాధానం చెప్పలేకపోవడంతో ఎంపీటీసీలు ఆగ్రహ వ్యక్తం చేశారు, వచ్చే సమావేశానికి పూర్తి సమాచారంతో రావాలనే హెచ్చరించారు, మునగపాక సర్పంచ్ దిమ్మల అప్పారావు, మునగపాక బ్రిడ్జి దగ్గర కాలువలో ఉన్న మట్టి ఇరిగేషన్ శాఖ అధికారులకు తెలిసే జెసిబి ద్వారా ట్రాక్టర్ల పై మట్టి తవ్వడంతో ఏమి చర్యలు తీసుకున్నారని ఇరిగేషన్ శాఖ అధికారులను నిలదీశారు, సర్పంచులు ఎంపిటిసిల కు తెలియకుండా ఎన్రర్జీస్ పనులు చేపడుతున్నారని సర్పంచ్ ఎంపీటీసీలు ఆరోపించారు, ఈ సమావేశంలో జడ్పిటిసి పెంటకోట స్వామి సత్యనారాయణ,ఎంపీడీవో ఎం ఉషారాణి, ఈ ఓ ఆర్ డి ఎం సోమరాజు, జేఈఎంఎస్ గులాబ్, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ మానస, పిహెచ్ డాక్టర్ విమలగిరి, ఏ ఈ ఎస్ జగదీష్, సర్పంచులు బొడ్డేడ శ్రీనివాసరావు, బి శెట్టి గంగ అప్పలనాయుడు,ఇందల సింహాచలం నాయుడు, సుందరపు తాతాజీ, కాండ్రేగుల సూకరాజు, ఎంపీటీసీలుమొల్లేటి కృష్ణవేణి,కాండ్రేగుల వెంకటలక్ష్మి,ఇల్లా శిరీష, తదితరులు పాల్గొన్నారు.

## మేడివాడలో విద్యుత్ సమస్యలు ఇక లేనట్లే

**రావికమతం, జూలై 23, మేజర్‌న్యూస్:** మండలంలో మేజర్ పంచాయితీ మేడివాడలో విద్యుత్ సమస్యలు లేవని సర్పంచ్ వజ్రపు లీలావతి శివ తెలిపారు. బుధవారం వీరు నేటి దినపత్రిక సూర్యతో మాట్లాడుతూ గత కొంతకాలంగా మేడివాడ లో 5,6,7 వార్డులతోపాటు , గ్రామంలో పలు ప్రాంతాలలో లో ఓల్టేజ్ సరఫరా, రాత్రి సమయంలో పూర్తిగా విద్యుత్ నిలిచిపోవడం కారణంగా వినియోగదారులు నిత్యం ఆగ్రహం. వ్యక్తం చేసేవారన్నారు. సర్పంచ్ హోదాలో తాము చర్యలు తీసుకోలేదని తీవ్ర స్థాయిలో నిరసన తెలియజేసిన సందర్భాలు ఉన్నాయన్నారు. ఈ మేరకు నర్సీపట్నం ఈపీడీసీఎల్ ఆపరేషన్ ఈ అప్పారావు, మాడుగుల సబ్ డివిజన్ ఏడి సురేష్ బాబు లకు తాము స్వయంగా ఫిర్యాదు చేశామని వివరించారు. ఈ మేరకు ఈ నెల 17న గ్రామంలో పర్యటించిలో వోల్టేజ్ కి కారణాలను అన్వేషించారని తెలిపారు. వీటి నివారణకు అదనపు ట్రాన్స్‌ఫార్మర్, అదనంగా విద్యుత్తు లైను ఏర్పాటు చేయడంతో సోమవారం నుంచి పూర్తిస్థాయి గ్రామం మొత్తం పూర్తిస్థాయి విద్యుత్ సరఫరా అవుతుందని తెలిపారు. విద్యుత్ శాఖ లైన్మెన్ అశోక్ కూడా గ్రామంలో స్థిర ఏర్పాటు చేసుకొని అవాంతరాలను యుద్ధ ప్రాతిపదికన పునరుద్ధిస్తున్నారని వివరించారు.

# జి కోడూరు రాళ్ల క్వారీ రద్దు చేయాలని దళిత రైతులు నిరాహార దీక్ష



**నర్సీపట్నం, జూలై 23, మేజర్‌న్యూస్:** అనకాపల్లి జిల్లా,మాకవరపాలెం మండలం జి.కోడూరు సర్వే నెంబర్ 332లో ఉన్న రాళ్ల క్వారీని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ దళిత రైతులు,దళిత సంఘాలు మరియు ప్రజా సంఘాలు బుధవారం నర్సీపట్నం ఆర్డీఓ కార్యాలయం వద్ద నిరాహార దీక్ష చేపట్టాయి. ఈ దీక్షను అంబేద్కర్ చిత్ర పటానికి అప్పారావు పూలమాల వేసి దీక్షను ప్రారంభించారు . దీక్షకు పెద్ద సంఖ్యలో రైతులు, స్థానిక గ్రామస్తులు మరియు వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

జి.కోడూరు సర్వే నెంబర్ 332లో నిర్వహిస్తున్న రాళ్ల క్వారీ వల్ల స్థానిక రైతులు, ముఖ్యంగా దళిత సామాజిక వర్గాలకు చెందిన రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆందోళనకారులు ఆరోపించారు. క్వారీ కార్యకలాపాల వల్ల పరిసర ప్రాంతాల్లో గాలి కాలుష్యం, శబ్ద కాలుష్యం మరియు నీటి వనరుల కలుషితం పెరిగాయని వారు పేర్కొన్నారు. ఈ కారణంగా వ్యవసాయ భూములు దెబ్బతినడం, పంటల దిగుబడి తగ్గడం వంటి సమస్యలు తలెత్తాయని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాక, క్వారీ పేలుళ్ల వల్ల గ్రామాల్లోని ఇళ్లకు పగుళ్లు ఏర్పడుతున్నాయని, స్థానికుల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం పడుతోందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. వెంటనే రాతివారిని రద్దు చేయాలని ధర్నా నిర్వహించారు.

ఈ ధర్నాకు మద్దతుగా ఏఐబిఎస్పి రాష్ట్ర కమిటీ సభ్యులు బహుజన బొట్టా నాగరాజు,కాంగ్రెస్ జిల్లా ఓబీసీ చైర్మన్ బొంతు రమణ,వైయస్సార్ కాంగ్రెస్ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు మట్ల చంటి, సిపిఎం నాయకులు చిరంజీవి వివిధ ప్రజా సంఘాలు నాయకులు పాల్గొని సంఘీభావం తెలిపారు.ధర్నాలో పాల్గొన్న సంఘాల నాయకులు తమ డిమాండ్లు నెరవేరే వరకు ఆందోళన కొనసాగిస్తామని ప్రకటించారు. అవసరమైతే జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద కూడా ధర్నా చేపడతామని వారు హెచ్చరించారు. స్థానిక రైతుల జీవనోపాధిని కాపాడేందుకు అన్ని విధాలుగా పోరాటం చేస్తామని దళిత సంఘాల నాయకులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అప్పారావు, గణేష్, పెంటయ్య,లక్ష్మి, లొవరాజు తదితరులు పాల్గొన్నారు.

## కష్టపడి పనిచేసే వారికి పదవులు

**- ఐదు మండలాల్లో గుర్తించిన వారికి పి ఎ సి యస్ లు**

**- అభివృద్దే ప్రధాన ఎజెండా పనిచేస్తాం**

**- స్పష్టం చేసిన ఎమ్మెల్యే మామిడి గోవిందరావు**



**కొత్తూరు, జూలై 23, మేజర్‌న్యూస్:** అభివృద్దే ప్రధాన ఎజండగా పనిచేయడం జరుగుతుందని పాతపట్నం ఎమ్మెల్యే మామిడి గోవిందరావు అన్నారు. కొత్తూరు లో ప్రైవేట్ కల్యాణ మండపం లో బుధవారం సాయంత్రం కొత్తూరు పి ఎ సి యస్ నూతన పాలక వర్గం ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా గా ఆయన మాట్లాడుతూ పార్టీలో కష్టపడి పనిచేసేవారికి పదవులు వస్తాయని అన్నారు. నియోజక వర్గంలో ఐదు మండలాల్లో అటువంటి వారినే పి ఎ సి యస్ లకు కమిటీ లను ఎంపిక చేయడం జరిగిందని అన్నారు. నియోజక వర్గం లో అభివృద్ధికి కట్టుబడి ఉన్నానని ఆయన అన్నారు. నియోజకవర్గం లో కొత్తూరు మండలానికి అత్యధికంగా వివిధ అభివృద్ధి పనులకు నిధులు కేటాయించడం జరిగిందని అన్నారు. ఒక్క ఏడాది లో నియోజకవర్గం లో 650 కోట్ల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని అన్నారు. ఈ ఖరీఫ్ సీజన్ కు కొరత లేకుండా సరఫరా చేయడానికి చర్యలు తీసుకొంటానని ఎమ్మెల్యే హామీఇచ్చారు. త్రాగునీరు , సాగునీరు కోసం కృషిచేస్తానని అన్నారు. నియోజకవర్గ సమస్యలు, ఐటిడిఎ ఏర్పాటు పై శాసన సభ లో చర్చడం జరిగిందని అన్నారు. పి ఎ సి యస్ పాలక వర్గం ఉత్తర్వులను నూతన చైర్మన్ మాతల గాంధీ కు ఎమ్మెల్యే అంద జేశారు. సమసవేశానికి జిల్లా కోపరేటివ్ సెంట్రల్ బ్యాంక్ చైర్మన్ శివ్వాల సూర్యం, మండల పార్టీ అధ్యక్షులు ఆగతముడి మాధవరావు , నూతన అధ్యక్షులు మాతల గాంధీ, పాతపట్నం , హిరమండలం పి ఎ సి యస్ అధ్యక్షులు బండి రవి వర్మ, గోళ్ల సింహాచలం, మండల పరిషత్ ఉపాధ్యక్షులు యల్ తులసీ వర ప్రసాదరావు, ఆగతముడి బైరాగి నాయుడు, జడ్పిటిసి సభ్యులు పొగిరి బుచ్చిబాబు, శివ్వాల తేజేశ్వరరావు, యల్ లక్ష్మీనారాయణ నాయుడు, గెద్దవలస కమలాకరరావు,నూతన డైరక్టర్లు అరుబోలు దశరథ రావు చోడవరపు రాము,న్యాయవాది వి సుధాకరరావు,ఐదు మండలాల నాయకులు ,కార్యకర్తలు హాజరయ్యారు.

## డ్రోన్ కెమెరాల నిఘానేత్రంతో బహిరంగంగా మద్యం సేవిస్తున్నవారిని పట్టుకున్న రూరల్ సర్కిల్ పోలీసులు



**నర్సీపట్నం, జూలై 23, మేజర్‌న్యూస్:** అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఐ.పి.ఎస్. మరియు నర్సీపట్నం డి.ఎస్.పి. పి. శ్రీనివాసరావు ఆదేశాల మేరకు, నర్సీపట్నం రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీమతి ఎల్.రేవతమ్మ ఆధ్వర్యంలో, రూరల్ ఎస్.ఐ. పి. రాజారావు సిబ్బంది కలిసి, నర్సీపట్నం రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని నీలంపేట, సాదుపాకల, గబ్బాడ గ్రామాలు, మరియు గొలుగొండ పోలీస్ స్టేషన్ పరిధిలోని పాకలపాడు గ్రామాలలో బుధవారం డ్రోన్ కెమెరాల సహాయంతో ప్రత్యేక నిఘా చర్యలు చేపట్టారు. ఈ సమయంలో మండలంలోని సాధుపాకల వద్ద బహిరంగ ప్రదేశంలో మద్యం సేవిస్తున్న ఆరుగురిని డ్రోన్ కెమెరా ద్వారా గుర్తించి, వారిపై పోలీసులు చర్యలు తీసుకున్నారు. ఈ సందర్భంగా రూరల్ సీఐ రేవతమ్మ మాట్లాడుతూ, డ్రోన్ కెమెరా ఆపరేషన్ ముఖ్య ఉద్దేశం గంజాయి తరలింపుకు ఉపయోగించే ప్రత్యామ్నాయ మార్గాలను గుర్తించడం, అలాగే ఇతర సాంఘిక కార్యకలాపాలను వెలికి తీయడమేనన్నారు. ప్రజల భద్రత, శాంతి భద్రతల పరిరక్షణ కోసం రూరల్ సర్కిల్ పరిధిలో డ్రోన్ పర్యవేక్షణ కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతాయని, గంజాయి లేదా ఇతర చట్టవిరుద్ధ కార్యకలాపాలలో పాల్గొన్నా, బహిరంగ మద్యపానం చేసినా, చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ హెచ్చరించారు.

## శుక్రవారం విద్యుత్ సరఫరా నిలిపివేత

**రావికమతం, జులై 23, మేజర్‌న్యూస్:** కొత్తకోట సబ్ స్టేషన్ పరిధిలో శుక్రవారం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నామని ఈపీడీసీఎల్ నర్సీపట్నం ఈ ఈ అప్పారావు బుధవారం తెలిపారు. రోలుగుంట నుంచి కొత్తకోట, కొత్తకోట నుంచి జె. నాయుడుపాలెం వరకు విద్యుత్ లైన్లను తాకుతున్న చెట్ల కొమ్మలను తొలగించేందుకు శుక్రవారం ఉదయం తొమ్మిది నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నామని ఆయన తెలిపారు. ఈ కారణంగా కొత్తకోట తో పాటు, కళ్యాణపులోవ, జెడ్. కొత్తపట్నం,, జే నాయుడుపాలెం తదితర గ్రామాల్లో విద్యుత్ సరఫరా ఉండదని ఆయన చెప్పారు. ఈ అసౌకర్యానికి వినియోగదారులు సహకరించాలని కోరారు.

## సహకార శాఖలో ఆర్‌టీఐ అవగాహన సదస్సు



**శ్రీకాకుళం, జూలై 23, మేజర్‌న్యూస్:** ప్రజలకు పారదర్శకంగా సమాచారాన్ని అందించడంలో ఆర్‌టీఐ చట్టం-2005 కీలక భూమిక పోషిస్తుందని జిల్లా సహకార అధికారి బి. మురళీ కృష్ణ (ఇన్‌ఛార్జ్) అన్నారు. సహకార సంఘాల కమిషనర్, రిజిస్ట్రార్ గుంటూరు ఆదేశాల మేరకు జిల్లా సహకార అధికారి కార్యాలయంలో ఆర్‌టీఐపై అవగాహన సదస్సు నిర్వహించారు. ప్రజలకు సమయానుకూలంగా, సక్రమమైన సమాచారం అందించడమే సహకార విభాగం లక్ష్యమని మురళీ కృష్ణ అన్నారు. ఈ సందర్భంగా అధికారులు ఆర్‌టీఐ చట్టంలోని నిబంధనలు, సమాచార హక్కు వినియోగ విధానం, పీఐఓల బాధ్యతలు, సమాచారాన్ని నిర్దిష్ట గడువులో అందించాల్సిన అవసరాన్ని వివరిస్తూ పాల్గొన్నవారికి అవగాహన కల్పించారు. సదస్సులో డివిజనల్ సహకార అధికారులు (శ్రీకాకుళం, టెక్కలి), జిల్లా సహకార ఆడిట్ అధికారి, జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ లిమిటెడ్, జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీ లిమిటెడ్ పీఐఓలు, ఏపీఐఓలు పాల్గొన్నారు.

## నవ్యాంధ్రప్రదేశ్ నిర్మాణమే సీఎం



**మెలియాపుట్టి, జూలై 23, మేజర్‌న్యూస్:** కూటమి ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల ను ప్రజలకు వివరిస్తూ వారి సమస్యలను తెలుసుకోవడం కోసమే సుపరిపాలనలో తొలి అడుగు లక్ష్యమని శ్రీకాకుళం పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు, పాతపట్నం మాజీ ఎమ్మెల్యే కలమట వెంకటరమణ అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ ఆదేశాల మేరకు చేపట్టిన తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా బుధ వారం మెలియాపుట్టి మండలం లో మారడికోట గ్రామములో టిడిపి నాయకులతో కలిసి ఆయన పర్యటించారు. ఆయన గ్రామాలలో ఇంటింటికి వెళ్లి ప్రజలతో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అదేవిదంగా ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను, తొలి ఏడాది సాధించిన అభివృద్ధినీ వివరించి కర్ర పత్రాలు అందజేశారు. అయన మాట్లాడుతూ, అధికారం చేపట్టిన ఏడాదిలోనే ఎన్నికల ముందు ఇచ్చిన హామీలలో అధిక శాతం అమలు చేసిన ఘనత కూటమి ప్రభుత్వానిదేనన్నారు. నవ్యంధ్రప్రదేశ్ నిర్మాణమే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు కృషి చేస్తున్నారు. తాము ఇచ్చిన హామీలను అమలు చేసాం కాబట్టే దైర్యంగా తొలి అడుగుతో ప్రజల మధ్య వచ్చామని చెప్పారు. ఈ కార్యక్రమంలోరాష్ట్ర గౌడ్ కార్పొరేషన్ డైరెక్టర్ భాస్కర్ గౌడ్ ,మజ్జి వీరన్న ,తిరుపతిరావు, కోదండరావ్ తదితరులు పాల్గొన్నారు.

## మృతిచెందిన మత్స్యకారుడు కుటుంబానికి అండగా ప్రభుత్వం : మంత్రి అచ్చెన్నాయుడు

**శ్రీకాకుళం, జూలై 23, మేజర్‌న్యూస్:** గార మండలం బందరువానిపేటకు చెందిన మత్స్యకారుడు బడి గజేంద్ర సముద్రంలో వేటకు వెళ్లి మృతిచెందిన ఘటనపై రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు సంతాపం వ్యక్తం చేశారు. ఘటన వివరాలు మత్స్యశాఖ అధికారుల ద్వారా తెలుసుకున్న ఆయన, మృతుడి కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు నివారించేందుకు మత్స్యకారులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు.

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి



**శ్రీకాకుళం, జూలై 23, మేజర్‌న్యూస్:** వాతావరణంలో మార్పులు, వర్షాకాలం కావడంతో సీజనల్ వ్యాధులు సోకే అవకాశం ఉన్నందు వలన ముందస్తు జాగ్రత్తలు పాటించి అప్రమత్తంగా ఉండాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె. అనిత అన్నారు. బుధవారం స్థానిక జిల్లా వైద్య , ఆరోగ్య అధికారి కార్యాలయంలో విలేకరులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వాతావరణ పరిస్థితుల దృష్ట్యా సీజనల్ వ్యాధులు, ఇన్ఫెక్షన్లు సోకే ప్రమాదం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండి ముందస్తు జాగ్రత్తలను తప్పకుండా తీసుకోవాలన్నారు. నీటి ద్వారా, కలుషిత ఆహారం ద్వారా అధికంగా వ్యాధులు ప్రబలతాయని తెలిపారు. సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా నిర్మూలనకు జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ వైద్య ఆరోగ్యశాఖ, జిల్లా గ్రామీణ నీటి సరఫరా శాఖ, మున్సిపల్, పంచాయతీ శాఖ అధికారులను కార్యాచరణ ప్రకారం చర్యలు చేపట్టాలని స్పష్టంగా ఆదేశించినట్లు వివరించారు. తాగునీటి ట్యాంకులు, నీరు నిల్వ ఉన్న ప్రదేశాలలో తాగునీటి పరీక్షలు చేపట్టాలని ఆర్డబ్ల్యూఎస్ అధికారులను కలెక్టర్ ఆదేశించినట్లు తెలిపారు. జనవరి మాసం నుండి మలేరియా, డెంగ్యూ , చికెన్ గున్యా వంటి కేసులలో కొద్దిపాటి లక్షణాలతో డెంగ్యూ కేసులు నమోదైనప్పటికీ తొందరగా రోగులకు కోలుకున్నట్లు తెలిపారు. పక్క రాష్ట్రమైన ఒడిస్సా నుండి వచ్చిన రోగుల వలన కంచిలి ప్రాంతాల్లో మలేరియా కేసులు వ్యాప్తిచేంది 24 కేసులు నమోదు అయినట్లు వివరించారు. ప్రతి శుక్రవారం నాడు ఫ్రైడే ఫ్రైడే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ఇందులో భాగంగా మున్సిపాలిటీ, పంచాయితీ ఆధ్వర్యంలో నీటి నిల్వలు, కొబ్బరి బొండాలు, ఖాళీ సీసాలో చేరిన నీరు వంటి ప్రాంతాల్లో లార్వా వృద్ధి చెందకుండా దోమల నివారణకు పారిశుద్ధ్య, పిచికారి పనులు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. దోమల నిర్మూలనకు ఇండోర్ రీసెడ్యూయల్ స్ప్రేయింగ్, స్పేస్ స్ప్రేయింగ్, రీసెడ్యూయల్ స్ప్రే వంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం పైలట్ ప్రోగ్రామ్ గా గిరిజన ప్రాంతాల్లో దట్టమైన పొదలు, వెళ్లేందుకు అవకాశం లేని ప్రాంతాల్లో దోమల నివారణకు డ్రోన్ సహాయంతో పిచికారీ పనులు చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. వర్షాకాలంలో ఎక్కువగా అతిసార వ్యాధి, టైఫాయిడ్, పచ్చకామెర్లు వంటి వ్యాధులు సంక్రమిస్తాయని ప్రజలు ఈ వ్యాధుల పట్ల అవగాహన కలిగి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం, తరచూ చేతులు శుభ్రం చేసుకోవడం అలవాటు చేసుకోవాలని, నిల్వ ఉంచిన వంట పాత్ర ఆహార పదార్థాలపై మూతలు పెట్టడం వంటి జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి రామ దాసు, స్టాటిస్టికల్ అధికారి రామ నాగేశ్వరరావు, పరిపాలనాధికారి బాబూరావు, డిప్యూటీ డెమో అధికారి ఎం.వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పరిషత్ పాఠశాలను తనిఖీ చేసిన ఆర్ జె డి కే విజయ్ భాస్కరరావు



**పెదబయలు, జులై 23, మేజర్‌న్యూస్:** మండల కేంద్రంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో విద్యాశాఖ రివిజినల్ జాయింట్ డైరెక్టర్ ( ఆర్ జె డి) కే విజయభాస్కర్ రావు ఆకస్మికంగా తనిఖీ చేశారు బుధవారం మధ్యాహ్నం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో సందర్శించి విద్యార్థుల తరగతి గదుల్లో వెళ్లి విద్యార్థుల సామర్థ్యాన్ని గుర్తించేందుకు చదివించారు నోట్ పుస్తకాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు, ప్రతి ఉపాధ్యాయుడు దగ్గర టైం టేబుల్ అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు సమయ పాలన పాటిస్తూ సబ్జెక్టులు వారిగా పాఠాలు బోధించాలని సూచించారు తరగతి గదులలో టైం టేబుల్ అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. పాఠశాల ఉపాధ్యాయ సిబ్బందితో సమావేశమై విద్యార్థుల బోధనపై తగ్గు సలహా సూచనలు అందించారు ఎంఈఓ కార్యాలయాన్ని సందర్శించి రికార్డులను పరిశీలించారు ఆర్ జె డి తో పాటు పెదబయలు ఎంఈఓ పుష్ప జోసఫ్, అరకు వేలు ఎంఈఓ త్రినాద్ ,, ఎం ఐ స్ కో-ఆర్డినేటర్ బాలరాజు, సిఆర్పిలు మోద లక్ష్మి , మత్యరాజు, ఉపేంద్ర, మహేశ్వర రావు గారు ఆయనతో పాటు పాల్గొన్నారు.

## కేదారిపురంలో సుపరిపాలనలో తొలి అడుగు



**పలాస, జూలై 23, మేజర్‌న్యూస్:** కూటమి ప్రభుత్వం అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ వారి సమస్యలను తెలుసుకోవడం కోసమే సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యం అని పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష పేర్కొన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్,మంత్రి నారా లోకేష్ ఆదేశాల మేరకు చేపట్టిన తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా పలాస మండలం కేదారిపురంలో పార్టీ శ్రేణులతో కలసి ఆమె పర్యటించారు.గ్రామంలో గల ఇంటింటికి వెళ్లి ప్రజలతో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు.అదేవిధంగా ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను,తొలి ఏడాది సాధించిన అభివృద్ధిని వివరించారు.అధికారం చేపట్టిన ఏడాదిలోనే ఎన్నికల ముందు ఇచ్చిన హామీలలో అధిక శాతం అమలు చేసిన ఘనత కూటమి ప్రభుత్వానిదేనన్నారు.నవ్యాంధ్ర ప్రదేశ్ నిర్మాణమే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు కృషి చేస్తున్నారని అన్నారు.తాము ఇచ్చిన హామీలను అమలు చేసాం కాబట్టే దైర్యంగా తొలి అడుగుతో ప్రజల మధ్యకు వచ్చామని చెప్పారు.ఈ కార్యక్రమంలో చౌదరి బాబ్జీ,పీరికట్ల.విఠల్ రావు, మల్లా శ్రీను,పాడి దుర్యోధన,నారాయణ,కుమార్ స్వామి,సిసింద్రీ,పొలాకి ధనుంజయ, కేశవరావు,వాసు,లక్ష్మణరావు, తులసీదాసు, క్రిష్ణా రావు,చలపతి,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పెద్దబమ్మిడిలో ఎరువులు పంపిణీ



**కోటబొమ్మాళి, జూలై 23, మేజర్‌న్యూస్:** బుధవారం మండలం పెద్ద బమ్మిడి రైతు సేవా కేంద్రం వద్ద మాజీ పీఏసీఎస్ అద్యక్షుడు కింజరాపు హరివరప్రసాద్, మండల వ్యవసాయాధికారి ఎస్. గోవిందరావుతో కలిసి రైతులుకు ఎరువులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం రైతులకు అందిస్తున్న ఎరువులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. అంతేకాకుండా రైతులకు కావాల్సిన అన్ని రకాల ఎరువులు అన్ని రైతు సేవా కేంద్రాల్లో ఉందుబాటులో ఉన్నాయని రైతులకు తెలిపారు. ఈ సందర్భంగా కోటబొమ్మాళి పిఏసిఎస్ ద్వారా 120 టన్నుల యూరియా 60 టన్నుల డిఏపి ని రైతులకు అందజేయడం జరిగిందని తెలిపారు. రెండో దఫా కూడా ఎరువులు అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్దబమ్మిడి, చిన్న బమ్మిడి పంచాయతీల మాజీ సర్పంచ్‌లు, వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

## పి ఫోర్ సర్వే పై అవగాహన సమావేశం



**నరసన్నపేట, జూలై 23, మేజర్‌న్యూస్:** నరసన్నపేట మేజర్ పంచాయతీ పరిధిలో పి ఫోర్ సర్వే నిర్వహణపై సర్పంచ్ బూరల్లి శంకర్ అధ్యక్షతన గాంధీ కళా మండపంపై సమావేశాన్ని నిర్వహించారు. పంచాయతీ పరిధిలోని అన్ని వార్డులలో సచివాలయ ఉద్యోగులు ఈ సర్వే నిర్వహిస్తారని, కుటుంబ సర్వే ప్రభుత్వ నియమాలకు లోబడి, లబ్ధిదారులను గుర్తించేందుకు ఉపయోగపడుతుందని అధికారులు వివరించారు. కుటుంబ సభ్యుల వివరాలు సర్వే నిర్వహిస్తున్న ఉద్యోగులకు అందజేసి సహకరించాలని ఉప సర్పంచ్ కృష్ణ బాబు అన్నారు. పి ఫోర్ సర్వే వల్ల సంక్షేమ పథకాల లబ్ధిదారుల వివరాలు, అర్హులను గుర్తించేందుకు అవకాశం కలుగుతుందని అధికారులు సూచించారు. ఈ సమావేశంలో ఈవో పల్లి ద్రాక్షాయణి, వార్డు సభ్యులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు, గ్రామపంచాయతీ సిబ్బంది,సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు..

# అనకాపల్లిలో హరిహర వీరమల్లు జాతర మహోత్సవం



**అనకాపల్లి ప్రతినిధి, జూలై 23, మేజర్‌న్యూస్:** నియోజకవర్గంలో జనసేన పార్టీ ఇంచార్జ్ రామ్కీ ఆధ్వర్యంలో హరి హర వీరమల్లు జాతర మహోత్సవం ను స్థానిక పార్టీ కార్యాలయం నుండి నాలుగు రోడ్ల జంక్షన్ వరకు నిర్వహించారు ఈ వేడుకలలో పెద్ద ఎత్తున జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు హాజరై తమ పార్టీ నాయకుడు ఒక ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సినిమా ప్రతి ఒక్కరూ చూడాలని అంటూ నినాదాలు చేస్తూ బానా సంఛా కాలుస్తూ పవన్ కళ్యాణ్ ఫోటోతో సంబరాలు నిర్వహించారు.

# చిన్నారుల సామర్థ్యాలతోనే విద్యాభివృద్ధి



**దుంబ్రిగుడ, జూలై 23, మేజర్‌న్యూస్:** చిన్నారుల విద్యా ప్రమాణిక సామర్థ్యాలతోనే విద్యాభివృద్ధి సాధ్యపడుతుందని ఆర్ జేడీ విజయభాస్కర్ అన్నారు. మండలంలోని తూటంగి. ప్రాథమికొన్నత, కస్తుర్బా గాంధీ గురుకుల బాలికల విద్యాలయంలో ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. జిల్లా విద్యాశాఖ అధికారి బ్రహ్మాజీరావుతో కలిసి పర్యవేక్షించారు.. ఆయా పాఠశాలల్లో చిన్నారులకు అందుతున్న విద్య ప్రగతితోపాటు మండల విద్యాశాఖ కార్యాలయం, పాఠశాలల్లో విద్యుత్తు సౌకర్యం, హాజరు శాతంపై క్షుణంగా పరిశీలించారు. సమయపాలనతోనే విద్యాభివృద్ధి సాధ్యపడుతుందన్నారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యం చేస్తే చర్యలు తీసకుంటామని ఆయన హెచ్చరించారు. డిప్యూటీ విద్యాశాఖ అధికారి చెల్లయ్య, మండల విద్యాశాఖ అధికారి సుందర్రావు, సీఆర్టీలు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# లఖిదాసుపురంలో
# బాబు ష్యూరిటీ - మోసం గ్యారంటీ

### బాబూ మోసాలపై ర్యాలీ



**నందిగాం, జూలై 23, మేజర్‌న్యూస్:** నందిగాం మండలం లఖిదాసుపురం గ్రామంలో సర్పంచ్ బొంగి మోహనరావు ఆధ్వర్యంలో బాబుష్యూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా గ్రామంలో చంద్రబాబు నాయుడు ప్రజలకు చేసిన మోసాలు పైన, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలకు చేస్తున్న అన్యాయాలపై వివరించారు.కార్యక్రమంలో నందిగాం ఎంపీపీ నడుపూరు శ్రీరామమూర్తి, వైఎస్ఆర్సిపి రాష్ట్ర యువజన విభాగం కార్యదర్శి యర్ర చక్రవర్తి, మండల పార్టీ అధ్యక్షులు తమిరి ఫాల్గుణ రావు,వైఎస్సార్ సీపీ నాయకులు సర్లాన బైరాగి,కణితి నారాయణమూర్తి, పోలాకి మోహనరావు, తమిరి రాజు,అంబోడి విష్ణు, బొంగి హనుమంతరావు పొందల లచ్చయ్య, దీర్ఘాసి కృష్ణారావు, బొంగి రామ్మూర్తి, ఈగల సిమ్మయ్య, లిమ్మ అశోక్, టి.రామారావు, బాలక ప్రభాకర్, అట్టాడ అప్పన్న, నడుపూరు రాంబాబు, పులట జోగారావు,సనపల శ్రీనివాసరావు,ప్రసాద్, కృష్ణమూర్తి,నందిగాం మండలంలోని సర్పంచులు ఎంపీటీసీ సభ్యులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# నేరాలు జరిగే తీరుపై
# ప్రజలకు అవగాహన సదస్సులు




**పరవాడ, జూలై 23, మేజర్‌న్యూస్:** మండలంలోగల గ్రామస్తుల్లో డ్రగ్స్, సైబర్ నేరాలు, మహిళల భద్రత, రోడ్డు భద్రత తదితర అంశాలపై అవగాహన కల్పించేందుకు ప్రత్యేక సదస్సులు నిర్వహిస్తున్నామని సిఐ మల్లికార్జునరావు తెలిపారు వీటిలో భాగంగా బుధవారం రాత్రి సాలపువానిపాలెం గ్రామంలో అవగాహన సదస్సు ను నిర్వహించారు. సీఐ ఆధ్వర్యంలో జరిగిన ఈ అవగాహన సదస్సుకు పరవాడ డీఎస్పీ విష్ణు స్వరూప్ గారు ముఖ్య అతిథిగా హాజరై గ్రామస్తులను ఉద్దేశించి మాట్లాడుతూ నేరాలు జరిగే తీరును వివరిస్తూ ప్రజల అప్రమత్తంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో సుమారు 100 మంది గ్రామస్తులు పాల్గొన్నారు. గ్రామం సివారు ప్రాంతమైనందున, ఇతరులకు ఇళ్లు అద్దెకు ఇచ్చే సమయంలో ఆధార్ కార్డు వంటి గుర్తింపు పత్రాలు తప్పనిసరిగా తీసుకోవాలని, ఎటువంటి అనుమానం వచ్చినా వెంటనే పోలీసుల సహకారం తీసుకోవాలని ప్రజలకు సూచించారు. దొంగతనాలు, గంజాయి లాంటి అక్రమ కార్యకలాపాలు గ్రామ పరిధిలో చోటుచేసుకోకుండా నివారించేందుకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు. మహిళల భద్రత అంశంలో శక్తి యాప్ ప్రాధాన్యతను ప్రత్యేకంగా వివరించారు. ప్రతి మహిళ ఆ యాప్‌ను డౌన్లోడ్ చేసుకొని అత్యవసర పరిస్థితుల్లో వినియోగించాలి అని సూచించారు. డ్రగ్స్‌కు సంబంధించి సమాచారం ఉంటే 1972 నంబర్‌కు, సైబర్ మోసాలకు సంబంధించి 1930 నంబర్‌కు ఫిర్యాదు చేయవచ్చని అవగాహన కల్పించారు. ఒక మహిళ మాట్లాడుతూ, "ఇల్లు అద్దెకు ఇస్తే గుర్తింపు పత్రాలు తప్పనిసరి. అలాగే పిల్లల ప్రవర్తనను నిత్యం గమనిస్తూ, వారు దుష్ప్రభావాలకు లోనవకుండా చూసుకోవాలి" అని చెప్పిన సందేశం కార్యక్రమానికి ఆకర్షణగా నిలిచింది. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ నీల బాబు, ఇతర పెద్దలు, మహిళలు, యువకులు సహా అనేక మంది గ్రామస్తులు పాల్గొన్నారు.

# విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు పునాది వేసుకోవాలి



**చింతపల్లి, జూలై 23, మేజర్‌న్యూస్:** విద్యార్థులు భవిష్యత్ ప్రణాళికతో విద్యను కొనసాగించి బంగారు భవిష్యత్తుకు పునాది వేసు కోవాలని చింతపల్లి ఎస్ ఐ., ఎం వెంకట రమణ సూచించారు. అల్లూరి జిల్లా ఎస్ పి, అమిత్ బర్దర్, చింతపల్లి ఏ ఎస్ పి., నవజ్యోతి మిశ్రా ఆదేశాల మేరకు స్థానిక సర్కిల్ ఇన్స్ పెక్టర్ ఎం వినోద్ బాబు సూచనలతో బుధవారం అల్లూరి సీతారామరాజు జిల్లా చింతపల్లి మండల కేంద్రంలో ఉన్న ఏ పీ గురుకుల జూనియర్ కళాశాల లో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, ప్రిన్సిపల్ రామేశ్వరం తో కలిసి ప్రత్యేక అవగాహనా కార్యక్రమం నిర్వ హించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు మంచి ప్రణాళికతో విద్యాభ్యాసం చేసి బంగారు భవిష్యత్తు ను నిర్మించుకోవలసిన అవసరం ఎంతైె నా ఉందన్నారు. కళాశాల విద్య అంటే భవిష్యత్ ప్రణాళికకు ప్రారంభ దశ అని, చెడు వ్యసనాల వైపు దృష్టి సారించి భవిష్యత్ నాశనం చేసుకోవద్దన్నారు. విద్యార్థు లకు గంజా యి వినియోగం, ర్యాగింగ్, అక్రమ సంబంధాలపై అవగాహన కల్పించడానికి ప్రత్యేకం గా కౌన్సి లింగ్ నిర్వహించారు. ఈ కార్య క్రమంలో విద్యార్థులు, తల్లిదండ్రులు కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అనకాపల్లి జిల్లాజర్నలిస్టులకు తీపి కబురు

### హెల్త్ స్కీం ప్రీమియం చెల్లింపు కు జిల్లా కలెక్టర్ సుముఖత



**అనకాపల్లి ప్రతినిధి, జూలై 23, మేజర్‌న్యూస్:** జర్నలిస్టుల హెల్త్ కార్డుల ప్రీమియం సీఎస్ఆర్ నిధుల నుంచి చెల్లించేందుకు జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ సుముఖత వ్యక్తం చేశారు. బుధవారం ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ (ఏపీడబ్ల్యూజెఎఫ్) జిల్లా ప్రతినిధులు జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బి. ఈశ్వరరావు మాట్లాడుతూ జర్నలిస్టుల హెల్త్ కార్డుల రెన్యువల్, ప్రీమియం చెల్లింపు గూర్చి గతంలో మీ దృష్టికి తీసుకువచ్చామన్నారు. తాజాగా రెండు రోజుల క్రితం విశాఖ జిల్లా కలెక్టర్ హరీంధర్ ప్రసాద్ సీఎస్ఆర్ ఫండ్స్ నుంచి రిపోర్టర్స్ చెల్లించాల్సిన 1250 రూపాయలు చెల్లిస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. జిల్లాలో గల పాత్రికేయులకు మీరు కూడా సీఎస్ఆర్ నిధుల నుంచి అర్హత కలిగిన పాత్రికేయులకు ఆ విధంగా చెల్లింపులు జరిపి ఆదుకోవాలని కోరారు. గత కలెక్టర్ రవి పటాన్ శెట్టి కూడా మాకు సీఎస్ఆర్ ఫండ్స్ నుంచి చెల్లింపులు జరిపి తన వంతు సహాయం అందించారని తెలిపారు. జిల్లాలో గల రిపోర్టర్స్ లో 95 శాతం బిలో పావర్టీ కేటగిరీలో ఉన్నారని, మాకు కనీసం ఏ విధమైన వేతన చట్టాలు లేవని, సామాజిక సేవతో ముడిపడి ఉన్న మా పాత్రికేయుల పరిస్థితి గమనించి రాష్ట్రంలో పలు జిల్లాల్లో సీఎస్ఆర్ ఫండ్స్ ను మా సంక్షేమానికి వెచ్చిస్తున్న నేపథ్యంలో మా వినతిని కూడా పరిగణలోకి తీసుకోవాలని కోరారు. దీనికి జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బి. వెంకటేష్, ఏపీబీజేఏ జిల్లా అధ్యక్షులు చాంద్ బాషా, యూనియన్ నాయకులు బి. కొండలరావు, పి.నాగ, శేఖర్, గణేష్, గంటా శ్రీను, షన్ముఖ్, అమీద్ తదితరులు పాల్గొన్నారు.

# 'కోటక్ సిగ్నేచర్ టర్మ్ ప్లాన్'ను ప్రారంభించిన కోటక్ లైఫ్

**విశాఖపట్నం, జులై 23, మేజర్‌న్యూస్:** కోటక్ యాక్సిడెంటల్ డెత్ బెనిఫిట్, కోటక్ పర్మనెంట్ డిసేబిలిటీ బెనిఫిట్, కోటక్ క్రిటికల్ ఇల్నెస్ ప్లస్ బెనిఫిట్స్ ముంబై, జూలై 18, 2024: కోటక్ మహీంద్రా లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్ ("కోటక్ లైఫ్") ఈ రోజు 'కోటక్ సిగ్నేచర్ టర్మ్ ప్లాన్'ను ప్రారంభించినట్లు ప్రకటించింది. ఇది ఎమర్జింగ్ అఫ్లూయెంట్ జీతం పొందే నిపుణులు మరియు ఉద్యమకర్తల కోసం ప్రత్యేకంగా రూపొందించిన శుద్ధ రక్షణ టర్మ్ ఇన్సూరెన్స్ పథకం. ఈ ప్రణాళిక పోటీదారుల ప్రీమియాలతో గణనీయమైన కవరేజీని అందిస్తూ, కుటుంబాలు తమ జీవనశైలిని కొనసాగిస్తూ, వారసత్వాన్ని కొనసాగించడానికి అవసరమైన బలమైన ఆర్థిక భద్రతను కల్పిస్తుంది. కోటక్ లైఫ్ డైరెక్టర్ మహేష్ బాలసుబ్రమణియన్ ఈ సందర్భంగా మాట్లాడుతూ "కోటక్ లైఫ్‌లో, ప్రాసంగికతతో పాటు భవిష్యత్ దృష్టితో కూడిన విలువైన పరిష్కారాలను అందించడమే మా ప్రధాన లక్ష్యం. 'కోటక్ సిగ్నేచర్ టర్మ్ ప్లాన్' భారతదేశంలో వేగంగా పెరుగుతున్న సంపన్న నిపుణులు మరియు వ్యాపారవేత్తల కోసం ఆలోచనాపూర్వకంగా రూపొందించిన పరిష్కారం అన్నారు. ఇది వారి ఆకాంక్షలకు అనుగుణంగా ప్రత్యేక ప్రయోజనాలను అందిస్తుంది. అలాగే అభివృద్ధి చెందుతున్న వినియోగదారుల అవసరాలను లోతుగా అర్థం చేసుకోవడాన్ని, ఆవిష్కరణను ప్రోత్సహించడాన్ని, అలాగే వారు తమ భవిష్యత్తును ఆత్మవిశ్వాసంతో సురక్షితంగా ఏర్పరుచుకునేలా చేయడాన్ని సూచించే మా నిబద్ధతకు ఇది నిదర్శనం. అని చెప్పారు.భారతదేశం ఇప్పుడు ఒక కొత్త తరం ఆకాంక్షలతో కూడిన, స్వయంకృషితో ముందుకు సాగుతున్న వ్యక్తులను చూస్తోంది. వారు కేవలం సంపాదించడమే కాదు, తమ కుటుంబాల భవిష్యత్తును రక్షించేందుకు చురుకుగా పెట్టుబడి పెట్టడం, పొదుపు చేయడం మరియు 'విరాసత్' (వారసత్వం) నిర్మించడం చేస్తున్నారు. ఈ వ్యక్తులు విభిన్న ఆర్థిక సాధనాల ద్వారా తమ భవిష్యత్తును తీర్చిదిద్దుతున్నారు. అయితే, ఆర్థిక పురోగతికి తగిన రక్షణ ప్రణాళిక లేకపోతే, అది పూర్తి కావడం లేదు.

ఈ అంతరాన్ని తగ్గించడానికి, కోటక్ లైఫ్ వివిధ జీవిత దశలు మరియు ఆర్థిక ప్రాధాన్యతలను తీర్చగల సమగ్ర టర్మ్ ఇన్సూరెన్స్ పరిష్కారాలను అందిస్తోందని తెలిపారు.

## సినీ హీరో భానుచందర్ చేతుల మీదుగా అవార్డు అందుకున్న దుర్గారావు



**కోటబొమ్మాళి, జూలై 23, మేజర్‌న్యూస్:** ఇటీవల విజయవాడలో జాతీయస్థాయి వేదికగా నిర్వహించిన అవార్డు ఫంక్షన్లో కోటబొమ్మాలికి చెందిన మాస్టర్ కేశవ్ కరాటే అకాడమీ ఇంటర్నేషనల్, కరాటే కోచ్ దుర్గారావు నేషనల్ స్టార్ ఎక్సలెన్స్ అవార్డును సినీ హీరో భానుచందర్ చేతుల మీదుగా అందుకున్నారు. దుర్గారావు కొన్ని సంవత్సరాలుగా జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణిస్తున్నందుకు గాను నేషనల్ స్టార్ ఎక్సలెన్సీ అవార్డును అందజేశారు. నేషనల్ అవార్డు అందుకున్నందుకు కరాటే అకాడమీ ఫౌండర్ మాస్టర్ కేశవ్ గౌడ్, అవార్డు ఫంక్షన్ నిర్వాహకులు గల్లా ప్రకాష్ రావు, రూపస్ పాల్ మాస్టర్ దుర్గారావును అభినందించారు.

## ఎరువుల దుకాణం ఆకస్మిక తనిఖీ



**నరసన్నపేట, జూలై 23, మేజర్‌న్యూస్:** నరసన్నపేట పట్టణంలోని శ్రీ నాగరాజు రైతు డిపోను బుధవారం సాయంత్రం రెవెన్యూ డివిజనల్ అధికారిని సాయి ప్రత్యూష ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. రికార్డులను పరిశీలించారు. ఎరువుల, పురుగు మందులు అమ్మకాలలో ఎటువంటి అక్రమాలకు పాల్పడకూడదని హెచ్చరించారు. ఎరువులను కృత్రిమ కొరత సృష్టించవద్దని ఆదేశించారు. రైతులు కొనుగోలు చేసే ఎరువులకు తప్పనిసరిగా రసీదులు అందించాలని సూచించారు. ఈ తనిఖీల్లో తహసిల్దార్ సత్యనారాయణ, వ్యవసాయ శాఖ జెడి త్రినాథ స్వామి, ఏవో సూరి కుమారి రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

## నగరంలో ఏసర్ ఎలక్ట్రిక్ వెహికల్స్ 'ఈబైక్ గో' అవుట్‌లెట్ ప్రారంభం

**విశాఖపట్నం, జులై 23, మేజర్‌న్యూస్:** ఏసర్ అధికారిక లైసెన్స్ పొందిన, భారతదేశంలో అత్యంత ఫార్వర్డ్ - థింకింగ్ ఎలక్ట్రిక్ మొబిలిటీ స్టార్టప్‌లలో ఒకటైన ఈబైక్ గో శీ ప్రైవేట్ లిమిటెడ్ విశాఖపట్నంలో కొత్త ఏసర్ ఎలక్ట్రిక్ వెహికల్స్ రిటైల్ అవుట్‌లెట్‌ను ప్రారంభించింది. దేశవ్యాప్తంగా ప్రారంభించబడుతున్న 15 ఫ్లాగ్‌షిప్ ప్రదేశాలలో ఒకటైన ఈ స్టోర్ ఏసర్‌తో బ్రాండ్ లైసెన్సింగ్ భాగస్వామ్యం ద్వారా అభివృద్ధి చేయబడిన అత్యాధునిక ఏసర్-బ్రాండెడ్ ఎలక్ట్రిక్ వాహనాలను ప్రదర్శిస్తుంది. పర్యావరణ అనుకూల రవాణా, స్మార్ట్ మొబిలిటీపై నగరం పెరుగుతున్న దృష్టికి అనుగుణంగా, విశాఖపట్నం అవుట్‌లెట్ ఈబైక్ గో రిటైల్ నెట్‌వర్క్‌కు ఒక వ్యూహాత్మక జోడింపుగా ఉంది. ఈ-స్కూటర్లు, ఈ-బైక్‌లు మరియు ఈ-సైకిళ్లతో సహా ఏసర్-బ్రాండెడ్ ఎలక్ట్రిక్ వాహనాల పరిచయంతో, విశాఖపట్నం ప్రజలకు స్టైలిష్, సుస్థిరమైన, అధిక-పనితీరు గల రవాణా పరిష్కారాలను అందించడమే ఈబైక్ గో లక్ష్యం. భారతీయ రహదారులకు అనుగుణంగా నిర్మించబడిన ఈ వినూత్న వాహనాలు నగరం యొక్క ఆధునిక పట్టణ మొబిలిటీ ఆకాంక్షలకు దోహదపడతాయి.

## విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి : ఎమ్మెల్యే



**అరకులోయ, జూలై 23, మేజర్‌న్యూస్:** గిరిజన విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని అరకులోయ నియోజకవర్గ శాసనసభ్యుడు రేగం.మత్స్యలింగం అన్నారు. అరకులోయ ముఖ ద్వారంలో ఉన్న రవ్వలగుడ ప్రభుత్వ గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమోన్నత పాఠశాలను ఎమ్మెల్యే ఆకస్మికంగా బుధవారం తనిఖీ చేశారు. మధ్యాహ్న భోజనాలకు సంబంధించిన వంటకాలు, వంటగది పరిసరాల పరిశుభ్రతను ఆయన పరిశీలించి పలు సూచనలు చేశారు.అదేవిధంగా ఆశ్రమో న్నత పాఠశాల నిర్వహణ రికార్డులను తనిఖీ చేశారు.ఈ సందర్భంగా శాసనసభ్యుడు రేగం.మత్స్యలింగం మాట్లాడుతూ గిరిజన విద్యార్థులు చెడు వ్యసనాల బారిన పడకుండా ఆశ్రమో న్నత పాఠశాల నిర్వహకులు తగు చర్యలు తీసుకోవాలన్నారు.మెనూ ప్రకారం గిరిజన విద్యార్థులకు రుచికరమైన ఆహారాన్ని అందించడమే కాకుండా విద్యార్థులకు కడుపునిండా భోజనం పెట్టాలని హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ కు ఆయన ఆదేశించారు.వంటగది పరిసర ప్రాంతంలో పరిశుభ్రత పాటించాలని ఆయన సూచించారు.విద్యార్థుల ఆరోగ్యం,చదువుపై శ్రద్ధ చూపకుండా అలసత్వం వహిస్తే సహించేది లేదని ఆయన హెచ్చరించారు. విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత పాటించేలా ప్రధానోపాధ్యాయుడు,హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ చర్యలు చేపట్టాలని ఆయన సూచించారు.అనంతరం జగనన్న పాలనలో ప్రభుత్వ విద్యాసంస్థల్లో నాడు నేడు పథకం ద్వారా చక్కబెట్టిన తీరుకి సాక్ష్యంగా డిజిటల్ క్లాస్ రూమ్, కన్సల్టెంట్స్ ఎల్సిడి సీన్స్, ఇంటర్నెట్ సదుపాయాలతో విద్యార్థులకు విద్యాభ్యాసం చేయిస్తున్న దృశ్యాన్ని చూసి శాసనసభ్యుడు ఆనందం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో రవ్వలగుడ ప్రభుత్వ గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమోన్నత పాఠశాల బోధన,బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

## 87వ వార్డులో త్రాగునీటి సరఫరా విభాగం అధికారులతో వార్డు పర్యటన

### ముఖ్య అతిథులుగా బొండా జగన్నాథం (జగన్ )



**గాజువాక, జులై 23, మేజర్‌న్యూస్:** జీవీఎంసీ 87 వ వార్డు లో టిడిపి రాష్ట్ర కార్యదర్శి, స్థానిక వార్డు కార్పొరేటర్ బొండా జగన్నాథం (జగన్) బుధవారం త్రాగునీటి సరఫరా విభాగం డి ఈ బి శ్రీనివాసరావు తో కలిసి వార్డులో పర్యటించారు. నిర్వాసిత కాలనీల నందు పలు ఏరియాలలో ఇంటింటికి తిరిగి త్రాగునీటి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఇందులో భాగంగా నీటి సరఫరా, నాణ్యత, క్లోరినేషన్ పరీక్షలు మరియు నీటి సరఫరా ఏ విధంగా జరుగుతున్నది పరిశీలించారు. పలుచోట్ల నీటిని వృధాగా కాలువలో వదిలేయడం జరుగుతుంది. దీనిపై ప్రజలకు అవగాహన కలిగించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఈ పీ .కేదార్నాథ్, విశ్వేశ్వరరావు, పరమానందం, బొడ్డ ప్రకాష్, శ్రీరామ్ మూర్తి, బంటు వీర్రాజు, తిరుమల నగర్ అసోసియేషన్ సభ్యులు, సచివాలయం సిబ్బంది, వాటర్ డిపార్ట్మెంట్ సిబ్బంది పాల్గొన్నారు.

## తండ్రి స్ఫూర్తితోనే సేవా కార్యక్రమాలు...

### టీవీ 5 పాత్రికేయుడు దివంగత నాగేశ్వరరావు తృతీయ వర్ధంతి

### కుమారులు గౌతమ్, జస్వంత్, కుటుంబ సభ్యులు



**చింతపల్లి, జూలై 23, మేజర్‌న్యూస్:** చింతపల్లి టీవీ 5 పాత్రికేయుడు దివంగత పెదిరెడ్ల నాగేశ్వరావు తృతీయ వర్ధంతిని ఆయన తనయులు గౌతమ్ సరేంద్ర మహర్షి, జస్వంత్ నరేంద్ర మహర్షిలు కుటుంబ సభ్యులతో కలిసి ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు బుధవారం పలు సేవా కార్యక్రమాలు నిర్వహించి, తమ తండ్రి లేని లోటును ఆత్మీయులతో కలసి పంచు కోవాలనే సదుద్దేశంతో తమ తండ్రి జ్ఞాపకార్థం మండల కేంద్రంలో గల ఏరియా అసుపత్రి లో రోగులకు పండ్లు, రొట్టెలు అందజేశారు.అలాగే చింతపల్లి పారిశుధ్య కార్మికు లకు నిత్యా వసర వస్తువులు అందజేశూరు. అదే క్రమంలో తన తండ్రి జ్ఞాపకార్థం మొక్క లు నాటే కార్యక్రమం చేపట్టా రు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాత్రికేయుని గానే గాక, తమ తండ్రి నాగేశ్వరరావు నిత్యంప్రజలతో మమేకమై ఉండేవారని,ఎవరికి ఏ ఇబ్బంది కలిగినా అక్కడ ప్రత్యక్షమయ్యే వ్యక్తి అన్నారు. ప్రతి ఒక్కరికి తలలో నాలుకల మెలిగే తమ తండ్రి చిన్న వయసులోనే కాలం చేశార న్నారు తమ నుండి దూరమై నేటికి మూడేళ్లు పూర్తి అయినప్పటికీ ఆయన జ్ఞాపకాలు తమను వెన్ను తట్టి ప్రోత్సహిస్తున్నాయన్నారు. ఆయన స్ఫూర్తి తోనే ప్రజలతో మమేకం అయ్యేందుకు, ప్రజలకు చేరువయ్యే సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నా మన్నారు. తమ తండ్రి పేరు తెలిసిన ప్రతి ఒక్కరూ తమను ప్రోత్సహించి సహకరిస్తున్నం దుకు ఈ సందర్భంగా వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమాలలో నాగేశ్వరరావు కుటుంబ సభ్యులు, గౌతమ్, జస్వంత్ ల స్నేహితులు, శ్రేయోభిలాషులు, తదితరులు పాల్గొన్నారు.

## యాప్‌లతో సమస్యలు..



**చింతపల్లి, జూలై 23, మేజర్‌న్యూస్:** ప్రభుత్వాలు తీసుకు వచ్చిన యాప్ లతో అంగన్వా డీలు అవస్థలు పడుతున్నారు. చిత్తశుద్ధితో విధులు నిర్వర్తిస్తు న్నప్పటికీ చరవాణి, అంతర్జాల సేవలు పూర్తిస్థాయిలో అందు బాటులో లేక మండలంలోని అంగన్వాడీలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సీఐటీయూ ఆధ్వర్యంలో స్థానిక ఐ సి డీ ఎస్ కార్యాలయం ఎదు ట ప్రాజెక్టు కార్యదర్శి రాములమ్మ నేతృత్వంలో ఈ యాప్ లను తొలగించి పాత (ఒరిజినల్ సంతకాల) పద్ధతిని కొన సాగించాలని నినదిస్తూ నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా అంగన్వాడీ లు మాట్లాడుతూ, పేద గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు పోషకాహారం,ఆరోగ్యం, విద్య అందించడమే ఐసిడీఎస్ లక్ష్యం కాగా తాజా (యాప్ లతో) విధానాలతో లబ్ధిదారులే గాక తాము కూడా తీవ్ర ఇబ్బందులకు గురవు తున్నా మని ఆరోపించారు. పోషణ ట్రాకర్ యాప్, బాల సంజీవని యాప్ ద్వారా ఓటీపీ విధానం పెట్టడం వల్ల సరుకుల పంపిణీ లో జాప్యం జరుగుతుంద న్నారు. లబ్ధిదారుల ఫోన్ నెట్ వర్క్ లేకపోవడం, స్మార్ట్ ఫోన్లు లేని పరిస్థితులు, సర్వర్ సమస్యలతో వ్యవస్థ పూర్తిగా నిలిచిపోతుందని అంగన్వాడీలు ఆవేదన వ్యక్తం చేస్తు న్నారు. ఫోటోతో ఈ కె వై సి చేసి, ఆ తర్వాతే లబ్ధిదారు లకు సరుకులు ఇవ్వాలన్న విధానం వల్ల మైనర్ లబ్దిదా రులు గంటల తరబడి వేచి చూడాల్సి వస్తోందని, ఒక వైపు సంకేతాలు అందక అంగన్వాడీలు తల్లడిల్లు తుంటే, మరోవైపు అధి కారులు ఒత్తిడి చేస్తూ బలవంతంగా ఫోటోలు తీయాలని పీడిస్తు న్నారని, ఇది మానసిక వేదనకు దారితీ స్తోందని అంగన్వాడీలు వాపోతు న్నారు. ఈ ప్రాంతంలో మెరుగైన నెట్వర్క్ లేకపో యినా, అన్ని ప్రక్రియలు ఆన్లైన్ ద్వారానే జరగాలని ప్రభుత్వం పట్టుబడు తుండటంతో. ప్రీ-స్కూల్ కార్యక లాపాలు తీవ్రంగా దెబ్బతింటు న్నాయని, పోషణ సదుపాయాల కోసం వచ్చిన లబ్దిదారులు నిరు త్సాహం చెందు తున్నా రని, దీనివల్ల కార్యక్రమాలు జాప్యం అవుతున్నా యన్నారు. ఆన్లైన్లో రిజిస్ట్రేషన్ చేయనప్పుడు సరుకులు ఇవ్వబోమని బెదిరింపులు కొనసాగుతున్నాయని ఇది ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. అందుకే గతంలో వలె లబ్దిదారుల సంతకంతో సరుకులు పంపిణీ చేసే పాత విధానాన్నే కొనసాగించాలని ప్రభుత్వాన్ని కోరుతూ సిఐటియు ఆధ్వర్యంలో స్థానిక ఐసిడిఎస్ సిడిపిఓ సిహెచ్ శ్రీదేవి కి సమస్యల పరిష్కా రానికై వినతి పత్రం సమర్పించారు.

# అంతర్జాతీయ వాలీబాల్ క్రీడాకారునికి అభినందనల వెల్లువ

## ఏషియన్ వాలీబాల్ టోర్నీలో కాంస్య పతకం సాధించిన అట్టాడ చరణ్
## థాయ్‌లాండ్‌లో జరిగిన పోటీల్లో తృతీయ స్థానంలో నిలిచిన భారత్



**గాజువాక, జులై 23, మేజర్‌న్యూస్:** గాజువాక మండలం వడ్లపూడి కణితి గ్రామానికి చెందిన వాలీబాల్ కుర్రాడు అట్టాడ చరణ్ ఇటీవల థాయిలాండ్ లో జరిగిన అంతర్జాతీయ వాలీబాల్ పోటీల్లో ప్రాతినిధ్యం వహించిన మొదటి టోర్నీలోనే జట్టు విజయంలో కీలకపాత్ర పోషించి కాంస్య పతకం సాధించి శభాష్ అనిపించాడు. ఈ నెల 12 నుంచి 19వ తేదీ వరకు థాయిలాండ్ వేదికగా ప్రతిష్టాత్మక 2వ ఏషియన్ అండర్ %-%16(మెన్) వాలీబాల్ చాంపియన్‌షిప్ -2025 పోటీలు జరిగాయి. ఇందులో త్రుటిలో ఫైనల్ బెర్త్‌ను కోల్పోయిన భారత జట్టు తృతీయ స్థానంలో నిలిచింది. భారత జట్టుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తరఫున ప్రాతినిధ్యం వహించిన వైజాగ్ క్రీడాతేజం చరణ్ కాంస్య పతకం సాధించాడు. జట్టు విజయంలో కీలకభూమిక వహించిన చరణ్ ప్రతిభను జట్టు యాజమాన్యం, ఇండియన్ వాలీబాల్ ఫెడరేషన్ ప్రసంశించింది. అంతకుముందు ఈ నెల 10వ తేదీ వరకు బెంగళూరు వేదికగా ఎన్.ఎస్.ఎస్.సి. అకాడమీలో జరిగిన శిక్షణా శిబిరాల్లో మంచి క్రమశిక్షణతోపాటు అత్యుత్తమ ఆటతీరుతో సెలక్టర్లను ఆకట్టుకున్నాడు. చరణ్ చిన్నప్పటినుంచి అమ్మమ్మ ఇంట్లో పెరిగి విద్యాభ్యాసం ఉక్కు నగరం డి ఏవి స్కూల్ (1 తో 10) చదివి స్కూల్ తరఫున వాలీబాల్ ఆటలో పాల్గొని పతకాలు సాధించారు. స్కూల్ యాజమాన్యం, పిటి సార్ మల్లేశ్వరరావు ప్రోత్సాహంతో సాయ్ అకాడమీ(స్పోర్ట్స్ అథారిటీ అఫ్ ఇండియా ) లో సెలెక్ట్ అయి సీట్ సంపాదించి కోచ్ సత్యనారాయణ ఆధ్వర్యంలో ఆటలో మెలుకువలు నేర్చుకొని వాలీబాల్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా బెంగళూరులో జరిగిన సెలక్షన్లో పాల్గొని ఇండియా టీం లో స్థానం సంపాదించారు. అనంతరం ఈనెల 12వ తేదీ నుంచి 19వ తేదీ వరకు జరిగిన ఏషియా వాలీబాల్ మెన్స్ అండర్ 16 లో పాల్గొని భారత్ కు తృతీయ స్థానం సాధించి కాంస్య పతకం సాధించారు.

చరణ్ తల్లిదండ్రులు అట్టాడ కమల్‌నాభమ్, దేవి. వీరిది వ్యవసాయ కుటుంబం. చరణ్ అన్నయ్య భార్గవ్ ఇంజనీరింగ్ ఫస్టియర్ చదువుతున్నాడు. మావయ్య లు దుగ్గపు దానప్పలు,దుగ్గపు రవి ప్రేరణ.. కోచ్ సత్యనారాయణ ప్రోత్సాహంతో రాణించగలుగుతున్నానని చెబుతున్నాడు. 2025లో ఢిల్లీలో జరిగిన సీబీఎస్సీ నేషనల్స్ వాలీబాల్ స్కూల్‌గేమ్స్‌లో కాంస్య పతకం సాధించగా, గత ఏడాది 2024లో జార?ండ్‌లో జరిగిన సీబీఎస్సీ నేషనల్స్‌లో ప్రాతినిధ్యం వహించి సత్తాచాటాడు.

**అభినందనల వెల్లువ..**

కణితి నుంచి ఏషియన్ వాలీబాల్ పోటీలకు ప్రాతినిధ్యం వహించడమే కాకుండా కాంస్య పతకం సాధించడం పట్ల రాష్ట్ర రవాణా శాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డి , గాజువాక టిడిపి ఎమ్మెల్యే, టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్, విశాఖ పశ్చిమ ఎమ్మెల్యే, వాలీబాల్ రాష్ట్ర అధ్యక్షుడు గణబాబు, మరియు సాయ్ అకాడమీ ఇన్చార్జ్ కోచ్ సత్యనారాయణ, 87 వార్డ్ కార్పొరేటర్ బొండా జగన్, ఎస్ఎస్ విజయరామరాజు, రాష్ట్ర, జిల్లా వాలీబాల్ సంఘం ప్రతినిధులు అభినందించారు.

**సంతోషంగా ఉంది..**

అంతర్జాతీయ ఏషియన్ వాలీబాల్ మీట్‌లో భారత్‌కు ప్రాతినిధ్యం వహించడం గర్వకారణంగా ఉంది. అందులోను మెడల్ సాధించడం సంతోషంగా ఉంది. సీనియర్ నేషనల్స్ ఆడి దేశానికి రిప్రజెంట్ చేయాలనేది నా కళ. ఇందుకు అహర్నిశలు కృషి చేస్తా.

# బిజెపి విశాఖ జిల్లా కార్యదర్శిగా లెంక శ్రీరామ్



**ఆరిలోవ, జూలై 23, మేజర్‌న్యూస్:** భారతీయ జనతా పార్టీ విశాఖ జిల్లా అధ్యక్షులు ఎమ్. ఎమ్. ఎన్ పరశురామ్ రాజు నేతృత్వంలో పెదగదిలి ప్రాంతానికి చెందిన లెంక శ్రీరామ్ లు విశాఖ జిల్లా కార్యదర్శిగా నియమితులయ్యారు. ఈ సందర్భంగా బీజేపీ పార్టీ ప్రధాన కార్యాలయం లో శ్రీరామ్ ను సన్మానించారు. అనంతరం లెంక శ్రీరామ్ మాట్లాడుతూ నేను పార్టీ కి చేసిన సేవలను అధిష్టానం గుర్తించి ఈ పదవి ఇవ్వడం ఆనందదాయకమని అన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు, కలుపుకొని పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు. భారతీయ జనతా పార్టీలో పనిచేసే ప్రతీ సామాన్య కార్యకర్త పని విధానాన్ని గుర్తించి తగిన ప్రాధాన్యత ఇస్తుంది అనడానికి ఇది ఒక ఉదాహరణగా చెప్పుకోవచ్చు నని కొనియాడారు. ఈ పదవి రావడానికి కృషిచేసిన అధ్యక్షులు పరశురాం రాజు కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# గాజువాక సౌత్ సబ్ డివిజన్ ఏసీపిగా పి. శ్రీనివాసరావు బాధ్యతల స్వీకరణ



**గాజువాక జూలై 23, మేజర్‌న్యూస్:** గాజువాక సౌత్ సబ్ డివిజన్ కు కొత్తగా నియమితులైన అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ (ఏసీపీ) పి. శ్రీనివాసరావు బుధవారం అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయనకు గాజువాక పోలీస్ శాఖ తరఫున హృదయపూర్వక స్వాగతం పలికారు. గాజువాక సర్కిల్ ఇన్‌స్పెక్టర్ పార్థసారథి, దువ్వాడ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ మల్లేశ్వరరావు, స్టీల్ ప్లాంట్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కేశవరావు ఏసీబీ ని కలిసి పుష్పగుచ్ఛాలు అందించి అభినందనలు తెలిపారు. అనంతరం పోలీస్ సిబ్బంది కూడా ఏసీపీ శ్రీనివాసరావుకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఏసీపీ పి. శ్రీనివాసరావు మాట్లాడుతూ, "శాంతిభద్రతలు పటిష్టంగా నిర్వహించడమే తన ప్రధాన బాధ్యత అన్నారు. ప్రజలకు మరింత చేరువగా సమర్థవంతమైన పోలీస్ సేవలు అందించేందుకు కృషి చేస్తానని స్పష్టం చేశారు.

# నరవ ఐటిఐలో అడ్మిషన్లు ప్రారంభం

**విశాఖపట్నం, జూలై 23, మేజర్‌న్యూస్:** నరవ ఐటిఐలో జులై 24, 25 తేదీలలో అడ్మిషన్లు జరుగుతున్నాయని గవర్నమెంట్ ఐటిఐ నరవ ( ఓల్డ్ క్యాంపస్) ప్రిన్సిపాల్ ఒక ప్రకటనలో తెలిపారు. అర్హత గల విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. అడ్మిషన్లకు సంబంధించిన అర్హత ధ్రువపత్రాలతో ఈనెల 24, 25 తేదీల్లో హాజరుకావాలని ప్రిన్సిపాల్ ప్రకటనలో పేర్కొన్నారు.

# రూ.100 కోట్లతో జీవీఎంసీ వార్డుల్లో అభివృద్ధి

## భీమిలి ఎమ్మెల్యే గంటా



**భీమునిపట్నం, జులై 23, మేజర్‌న్యూస్:** నియోజకవర్గంలోని జీవీఎంసీ వార్డుల్లో రూ.100 కోట్ల విలువైన అభివృద్ధి పనులు చేపట్టనున్నట్టు భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు చెప్పారు. జీవీఎంసీ 2వ వార్డు విడదాసరి పేటలో రూ.47.15 లక్షలతో నిర్మించనున్న బీటీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2014- 19 మధ్యలో రికార్డు స్థాయిలో రూ.4,700 కోట్లతో భీమిలి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశామన్నారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో అభివృద్ధి పూర్తిగా కుంటుపడిందని పేర్కొన్నారు. అట్టడుగు స్థానానికి దిగజారిన ఆంధ్రప్రదేశ్ ను నెంబర్ వన్ గా నిలబెట్టాలనే లక్ష్యంతో చంద్రబాబు అహర్నిశలు కృషి చేస్తున్నారని, రాష్ట్రానికి రూ.9 లక్షల కోట్ల పెట్టుబడులను తెచ్చారని వివరించారు. అనంతరం విడదాసరిపేటలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఏడాది కాలంలో ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను, అభివృద్ధి కార్యక్రమాలను ఇంటింటికి వెళ్లి ప్రజలకు తెలియజేశారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేశామని చెబుతూ కరపత్రాలను పంపిణీ చేశారు. పెన్షన్ తల్లికి వందనం, ఉచిత గ్యాస్ సిలిండర్, తదితర పథకాలు అందుతున్నాయా లేదా అనేది ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ఆరా తీశారు. అర్హులైన వారందరికీ పథకాలు అందేట్టు చూస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో జోనల్ కమిషనర్ అయ్యప్ప నాయుడు, కార్పొరేటర్ గాడు చిన్ని కుమారి లక్ష్మి, జెడ్.పి.టి.సి. గాడు వెంకటప్పడు, భీమిలి మండల పార్టీ అధ్యక్షుడు డి.ఎన్.రాజు, గాడు అప్పలనాయుడు, తమ్మిన సూరిబాబు, దండి వెంకటేష్, కొప్పల రమేష్, గొలగాని నరేంద్ర కుమార్, గరే గుర్నాథ్ తదితరులు పాల్గొన్నారు.

# ఉక్కు యాజమాన్యం తన వైఖరి మార్చుకోవాలి




**ఉక్కునగరం, గాజువాక జూలై 23, మేజర్‌న్యూస్:** స్టీల్ యాజమాన్యం ఏకపక్షంగా కార్మికులను విభాగాలు మార్చడం, కాంట్రాక్ట్ కార్మికులను తొలగించడం, కార్మికుల ఆర్థిక ప్రయోజనాలను ఉపసంహరించు కోవడం తదితర అంశాలపై యాజమాన్యం తన వైఖరిని తక్షణం మార్చుకోవాలని స్టీల్ సిఐటియు గౌరవాధ్యక్షులు జె అయోధ్యరామ్ డిమాండ్ చేశారు. బుధవారం స్టీల్ సిఐటియు ఆధ్వర్యంలో ప్రధాన పరిపాలన భవనం ఎదుట పై అంశాలపై ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా జె అయోధ్య రామ్ మాట్లాడుతూ ప్రస్తుత యాజమాన్యం ఒప్పందాలను, కార్మిక హక్కులను కాలరాస్తోందని ఆయన తీవ్రంగా విమర్శించారు. కార్మికులను విభాగాలు మార్చాలంటే వారితో చర్చించాలి అనే కనీస అవగాహన లేకుండా రాత్రికి రాత్రే వారి విభాగాలను మార్చడం యాజమాన్య ఏకపక్ష నిర్ణయానికి నిదర్శనమని ఆయన వివరించారు. గడచిన మూడు మాసాలుగా సుమారు 200 కోట్ల రూపాయలు లాభాలు వచ్చినా కార్మికులకు చెల్లించాల్సిన జీతాలు చెల్లించకుండా మీనమేషాలు లెక్కబెడుతున్నారని ఆయన విమర్శించారు. హెచ్ఆర్ఏ చెల్లింపు, కరెంటు చార్జీలు తగ్గించడం వంటి చర్యలపై నేటికీ దృష్టి సారించని యాజమాన్యం వైఖరిని తక్షణం మార్చుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. స్టీల్ సిఐటియు ప్రధాన కార్యదర్శి యు రామస్వామి మాట్లాడుతూ నేటికీ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం విశాఖ ఉక్కు పై వ్యూహాత్మక అమ్మకాన్ని ఆపే ప్రకటన చేయలేదని అన్నారు. ప్లాంట్ లో ఒక్కొక్క విభాగాన్ని ప్రైవేట్ వారికి అప్పగించేందుకు యాజమాన్యం చర్యలు తీసుకుంటుందని ఆయన తీవ్రంగా విమర్శించారు. దీనికి గుర్తింపు యూనియన్ సహకరిస్తోందని దీనితో కార్మిక ప్రయోజనాలు, కర్మాగార రక్షణ ప్రశ్నార్థకముగా అవుతాయని ఆయన వివరించారు. కనుక ఈ చర్యలను తక్షణం ఆపాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో స్టీల్ సిఐటియు నాయకులు టి వి కె రాజు, బి తౌడన్న, కె గంగాధర్, పుల్లారావు, వి ప్రసాద్ తదితరులతోపాటు అధిక సంఖ్యలో వివిధ విభాగాల అధ్యక్ష కార్యదర్శులు కార్మికులు పాల్గొన్నారు.

# కిడ్నీ వ్యాధితో వణికిపోతున్న భద్రయ్యపేట గ్రామ ప్రజలు

- పారిశుద్ధ్యం అంచున భద్రయ్యపేట గ్రామం
- 360 మంది జనాభా ఉన్న గ్రామంలో 50 మందికి కిడ్నీ వ్యాధి నిర్ధారణ
- ఇప్పటికే వ్యాధి బారిన పడి 10 మంది మృతి



**పద్మనాభం, జూలై 23, మేజర్‌న్యూస్:** పద్మనాభం మండలంలోని రెడ్డిపల్లి పంచాయతీ పరిధిలో గల భద్రయ్యపేట గ్రామాన్ని కిడ్నీ వ్యాధి పీడిస్తుంది. కేవలం 360 మంది నివసించే ఈ గ్రామంలో 50 మందికి కిడ్నీ సమస్య ఉన్నట్లు వైద్య ఆరోగ్యశాఖ అధికారులు నిర్ధారించారు. ఇప్పటికే గ్రామంలో సుమారు 10 మంది కిడ్నీ వ్యాధితోనే మృత్యువాత పడినట్లు గ్రామస్తులు వాపోతున్నారు. ఈ కిడ్నీ వ్యాధి బారిన పడుతున్న వారు మంచానికే పరిమితమై, కుటుంబాలను పోషించుకోలేక, ఉపాధి లేక ఆర్థికంగా కుదేలవుతున్నారు. అయితే గ్రామస్తులును వివరణ కోరగా గ్రామంలో ఉన్న కలుషిత నీటిని తాగడం వలనే గ్రామ ప్రజలకు ఈ పరిస్థితి వస్తుందని, గ్రామ భూగర్భ జలాలలో ఏదో తెలియని కెమికల్స్ తో కూడిన నీటి వనరులు ఉన్నాయని, వాటి వలన గ్రామ ప్రజలకు కిడ్నీ వ్యాధులకు గురవుతున్నారని గ్రామస్తులు వాపోతున్నారు. స్థానిక రేవిడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సుమారు 70 మందికి పరీక్షలు చేయగా 50 మంది కిడ్నీ వ్యాధి లక్షణాలతో అనారోగ్యం బారిన పడినట్లు వైద్యులు



తెలిపినట్లు గ్రామస్తులు చెప్పారు. గ్రామంలో ఉన్న మంచినీళ్లను వేడి చేసి తాగుదామని ప్రయత్నించినప్పటికీ ఆ నీళ్లు వేడి చేసే సమయంలో ఒక జిగురు లాంటి ద్రవం లా మంచినీళ్లు మారుతున్నాయని గ్రామస్తులు తెలిపారు. ముఖ్యంగా ఈ గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో పంచాయతీ అధికారులు విఫలమైనట్లు గ్రామస్తులు వాపోతున్నారు. దీనికి సూచనగా మంచినీళ్లు వచ్చే బోరు చుట్టూ వ్యర్థమైన పదార్థాలతో కూడిన కాలువ ప్రవహిస్తున్నట్లు భద్రయ్యపేట గ్రామ ప్రజలు తెలిపారు. ముఖ్యంగా ఇదే వ్యర్థాలతో కూడిన ప్రాంతం పక్కన, ఒక పాతబడిన భవనంలో అంగన్వాడి కేంద్రాన్ని నిర్వహిస్తున్నట్లు గ్రామస్తులు వాపోతున్నారు. స్థానిక ప్రజా ప్రతినిధులు కూడా ఎలక్షన్ సమయంలో ఓట్ల కోసం రావడమే తప్ప, మమ్మల్ని పట్టించుకునే నాధులే లేరని బోరుణ విలపిస్తున్నారు. ఇకనైనా అధికారులు తమ గ్రామం పై ప్రత్యేకమైన దృష్టి పెట్టి, భద్రయ్యపేట గ్రామంలో ఈ కిడ్నీ వ్యాధిగల మూల కారణం కనిపెట్టి, భవిష్యత్తులో గ్రామంలో ఉన్న యువకులకు, చిన్న పిల్లలకు ఈ వ్యాధి బారిన పడకుండా గ్రామ ప్రజలను కాపాడాలని, గ్రామ ప్రజలు అధికారులను కోరుకుంటున్నారు. ఇదిలా ఉండగా గురువారం భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు భద్రయ్యపేట గ్రామ పర్యటనకు వస్తున్నట్లు సమాచారం. అయితే గంటా శ్రీనివాసరావు పర్యటన నేపథ్యంలో తమ గ్రామానికి పట్టిన ఈ కిడ్నీ వ్యాధి మహమ్మారి నుండి తమ గ్రామ ప్రజలకు విముక్తి కలిగించేలా, ఎమ్మెల్యే శాశ్వత పరిష్కారం చూపిస్తారని భద్రయ్యపేట గ్రామ ప్రజలు ఆశతో ఎదురుచూస్తున్నారు.

# విద్యార్థులకు నైతిక విలువలు నేర్పించాల్సిన గురువులే గాడి తప్పితే ఎలా?

## పాఠశాల తరగతి గదిలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి లోక్ సత్తా పార్టీ జిల్లా కన్వీనర్ దామోదర్



**బొబ్బిలి, జూలై 23, మేజర్ న్యూస్:** మాతృ దేవో భవ, పితృ దేవో భవ, ఆచార్య దేవో భవ అని మన పెద్దలు చెప్పారు. అంటే తల్లిదండ్రుల తర్వాత స్థానం గురువుది. విద్యార్థులకు విద్యతో పాటుగా నైతిక విలువలను బోధించాల్సిన ఉపాధ్యాయులే ఆ నైతిక విలువలను పాటించక పాఠాలు చెప్పాల్సిన విద్యార్థినులపై అసభ్యకరంగా ప్రవర్తించడం క్షమించరాని నేరం అని పేరెంట్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ విజయనగరం జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల దామోదర రావు అన్నారు. ఆయన ఒక ప్రకటన లో మాట్లాడుతూ విజయనగరం జిల్లా బొబ్బిలి మండలంలోని ఓ గ్రామంలో ఉన్నత పాఠశాలలోని ఓ ఉపాధ్యాయ పుంగవుడు విద్యార్థినుల పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తున్నాడని తల్లిదండ్రులు విద్యాశాఖ అధికారులకు విన్నవించగా విచారణ అనంతరం తప్పు చేసిన ఆ ఉపాధ్యాయుడిని విధుల నుండి తప్పించారు. అయితే ఈ సమస్యకు పరిష్కారం ఇదేనా? మనం ఒక సారి ఆలోచించాలి. ప్రస్తుత కాలంలో ఆడ పిల్లలకు రక్షణ కరవు అయింది. రాష్ట్రంలో ఎక్కడ చూసినా అత్యాచారాలు, మానభంగాలు, ఇలా అసభ్యంగా ప్రవర్తించిన సంఘటనలు చాలా ఉన్నాయి. బయటకి వచ్చేవి కొన్ని అయితే రానివి ఎన్ని ఉన్నాయో? కొంతమంది ఉపాధ్యాయులు అసలు తాము చేస్తున్న వృత్తికి తాము చేస్తున్న పనులకు అసలు సంబంధం ఉండడం లేదు. అయినా అధికారులు గాని, ప్రజా ప్రతినిధులు గాని ఎందుకు వారిపై చర్యలు తీసుకోవడం లేదో అర్థం కాని పరిస్థితి. కొంత మంది ఉపాధ్యాయులు స్వచ్ఛంద సంస్థలు పెట్టుకుని బడిలో పాఠాలు చెప్ప వలసిన సమయంలో కూడా బయట వారి స్వచ్ఛంద సంస్థల కార్యక్రమాలలో పాల్గొంటున్నారు. అలాగే వారు చేస్తున్న కార్యక్రమాలలో ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులను కూడా పాల్గొనేటట్టు చేస్తున్నారు. ఇది ఎంత వరకు సమంజసం? అడిగేవారు లేరా? మరి కొంత మంది ఉపాధ్యాయులు పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులతో అసభ్యకరమైన పాటలకు అశ్లీల నృత్యాలు, వెకిలి చేష్టలు చేయిస్తున్నారు. దానికి వారు పెట్టిన పేరు కళాపోషణ. అసలు మనం మన పిల్లలను ఎక్కడికి తీసుకుపోతున్నాం? పిల్లలకు పాఠాలు చెప్పాల్సిన ఉపాధ్యాయులు ప్రవర్తించే తీరు ఇదేనా? ఇలాంటి కొంత మంది ఉపాధ్యాయుల వలన బాగా పాఠాలు చెప్పేవారు కూడా వారికి తగినంత ప్రోత్సాహం, ప్రచారం లేక వారు కూడా పిల్లలకు పాఠాలు చెప్పడం మానేస్తున్నారు. ఇలా స్వచ్ఛంద సంస్థలు పెట్టుకుని ప్రచారం కోసం పాకులాడే వారు తమ ఉపాధ్యాయ వృత్తికి రాజీనామా చేసేసి ఆ స్వచ్ఛంద సంస్థలు నడుపుకుంటే కనీసం నిరుద్యోగులైన కొంత మంది యువతకు అయినా ఉపాధి దొరుకుతుంది కదా. ఎందుకు ఇలా రెండు పడవలపైన కాలు వేసి విద్యార్థులను, ప్రభుత్వాన్ని మోసం చెయ్యడం. విద్యాశాఖ అధికారులు ఇలాంటి వారిపై దృష్టి పెట్టాలి. అలాగే ప్రభుత్వ పాఠశాల లపై పర్యవేక్షణ లేకపోవడం కూడా ఒక కారణమే. నాకు తెలిసి ప్రతీ ప్రభుత్వ పాఠశాలలలో కూడా తప్పని సరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చెయ్యాలి. వీటి వలన విద్యార్థులు, ఉపాధ్యాయులు పాఠశాలలో ఏమి చేస్తూన్నారో తెలూస్తుంది. ఉపాధ్యాయులు గాని విద్యార్థులు గాని ఎవరూ కూడా తరగతి గదులలో సెల్ ఫోన్ వాడకుండా కఠిన చర్యలు తీసుకోవాలి. అలా వాడే వారిపై కూడా కఠిన చర్యలు తీసుకోవాలి. ప్రభుత్వ పాఠశాలలను తల్లిదండ్రులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు నిరంతరం పర్యవేక్షణ చెయ్యాలి. ఏ ఉపాధ్యాయుడు అయినా సక్రమంగా విధులు నిర్వహించకున్నా విద్యార్థులపై అసభ్యంగా ప్రవర్తించినా వారిపై విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకున్నప్పుడు మాత్రమే ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చెయ్య వచ్చు. ఇది మన అందరి బాధ్యత. దయచేసి విజ్ఞతతో ఆలోచించండి.

## గ్రీన్ ఇండియా మిషన్ కార్యక్రమంలో పాల్గొన్న బొబ్బిలి మున్సిపల్ చైర్మన్ శరత్



**బొబ్బిలి, జూలై 23: మేజర్ న్యూస్:** స్థానిక శ్రీ చైతన్య ఇంగ్లీష్ మీడియం స్కూల్లో ఏర్పాటు చేసిన గ్రీన్ ఇండియా మిషన్ కార్యక్రమంలో బొబ్బిలి మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీ రాంబార్కి శరత్ బాబు ముఖ్య అతిథిగా హాజరవడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లలు అంతమంది ప్రకృతి పట్ల అవగాహన కలిగి ఉండాలని, ప్రకృతి వినాశనాన్ని ఆపడానికి ప్రతి ఒక్కరూ కూడా మొక్కలు నాటే కార్యక్రమాన్ని విధిగా నిర్వహించాలని, ప్రతి ఒక్క స్టూడెంట్ కూడా తన పుట్టినరోజు నాడు ఒక మొక్క నాటి ఇతరులకు ఆదర్శంగా నిలవాలని, తద్వారా ప్రకృతిని సంరక్షించాలని సూచించారు. ప్రకృతిని సంరక్షించుకో లేకపోతే మానవ మనుగడ కష్టమవుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ మురళీధర్ గారు మాట్లాడుతూ శ్రీ చైతన్య మేనేజ్మెంట్ ఆదేశాల మేరకు పిల్లలు అంతమందికి కూడా గ్రీన్ ఇండియా మిషన్ గురించి అవగాహన కల్పిస్తూ ప్రకృతి పట్ల ప్రతి ఒక్కరు బాధ్యతగా ఉండి ప్రతి ఒక్కరు కూడా మొక్కలు నాటే కార్యక్రమాన్ని విధిగా నిర్వహిస్తూ మన పాఠశాల పిల్లలు అంతమంది ఇతరులకు స్ఫూర్తిగా నిలవాలని ఆకాంక్షించారు. అలాగే శ్రీ చైతన్య స్కూల్ పిల్లలు అంతమంది చదువుతోపాటు ఇలాంటి సామాజిక స్పృహ కలిగినటువంటి అన్ని కార్యక్రమాలలో పాల్గొని ఆదర్శంగా నిలవాలని పిల్లలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బొబ్బిలి మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీ రాంబార్కి శరత్ బాబు గారితో పాటు పాఠశాల ప్రిన్సిపల్ కె. మురళీధర్, వైస్ ప్రిన్సిపల్ శ్రీ గోన చంద్రశేఖర్, డీన్ శ్రీ దుర్గా ప్రసాద్, సి- ఇన్చార్జ్ ప్రసాద్ రావు, మరియు అసిస్టెంట్ డీన్ పాదాలు నాయుడు పాల్గొనడం జరిగింది.

# జాతీయ గ్రామీణ వైద్యుల ఆత్మీయ సమావేశం



**ఆరిలోవ, జూలై 21, మేజర్‌న్యూస్:** గ్రామీణ వైద్యుల సంక్షేమం కోసం ఆత్మీయ సమావేశానికి ఆర్.ఎం.పి, పి ఎం పి వైద్యులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో గ్రామీణ వైద్యులు ఆర్ ఎస్ నాయుడు మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాల ను ప్రభుత్వం అమలపరుచుతానని మాట ఇచ్చిన జీవో నెంబర్ 426, 465 లను మరోసారి గుర్తు చేశారు. జాతీయ అధ్యక్షులు కొండశెట్టి సురేష్ బాబు ఆధ్వర్యంలో అన్ని జిల్లాల నుంచి ప్రముఖులు హాజరయ్యారు. జిల్లా కమిటీ నాయకులు గౌరీ శంకర్, సాయి కుమార్, లింగ రాజు, ఎస్ పి రావు స్వామినాథ కృష్ణ కె వీ కృష్ణ వివిధ ప్రాంతాల నుండి ముఖ్య నాయకులు పాల్గొన్నారు. కృష్ణా జిల్లా మచిలీపట్నం నుండి గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం ఆంధ్రప్రదేశ్ అధ్యక్షులు ప్రసంగించారు. మచిలీపట్నం నాయకులు బి ఆర్ ఆంజనేయులు. నందగోపాల్, డేవిడ్ రాజు, కోటేశ్వరరావు, రాజా రత్న సందీప్ కుమార్, దుర్గా రావు, హరి ప్రసాద్, రాజేష్, సురేష్ మల్లికార్జునుడు, ఆకాంక్ష, సునీత లు పాల్గొన్నారు.